ఆరోగ్యమస్తు

ఆంధ్రతాత్పర్యసహిత

ఆయుర్వేదౌషధిరత్నాకరమ్.

శ్రీవైద్యోత్తమ పండితగోపాలాచార్య మద్రపురాయుర్వేదకళాశాలాధ్యయన గోపాలా
చార్యప్రశిష్యా గురువర్యచరణారవిందసంసేవాసమాసాదితాయుర్వేదవిద్యాపారంగత
మై [illegible] నాపకస్వాగ్రపుష్టసంస్కృతపాఠశాలాధ్యయనసమాలబ్ధ నాటకాంత
సంస్కృతసాహిత్యజ్ఞాన [illegible] గుణగ్రామ [illegible] మహారాష్ట్ర సంస్కృతపాఠశాలాధ్య
యన [illegible] శాస్త్ర [illegible] మహోపాధ్యాయ [illegible] శాస్త్రి పాదపద్మసేవా
సమాలబ్ధ వ్యాఖ్యానాదిసాహిత్యక శాస్త్రనిరత [illegible] రాజమువారికి శ్రీరామ
మోహన ఆయుర్వేదకళాశాలా ప్రధానోపాధ్యాయ శ్రీ రామమోహన
ఆయుర్వేద [illegible] శ్రీవైద్యశాలా పత్రికాధిపతి శాఖా శ్రీవైద్యశాలా ప్రధాన
చికిత్సక శ్రీరాజా [illegible] మ్మనేని నాగన్ననాయుడుబహద్దర్ జమీం
దార్ పల్లావసంస్థానాస్థాన సంస్థానాయుర్వేద విద్వద్వైద్య
శ్రీరాజా వాసిరెడ్డిదుర్గాసదాశివేశ్వరప్రసాద్ బహద్దర్ మన్నె
సుల్తాన్ జమీందార్ జయంతిపురసంస్థానాస్థాన సంస్థా
నాయుర్వేదవిద్వద్వైద్య ఆయుర్వేదభూషణ [illegible]
గ్వరాది బిరుదావళీ విరాజమాన

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి విరచితమ్.

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలాయాం ముద్రాపితమ్.

1924.

విజ్ఞాపన.

ఈ పుస్తకమునందలి చాలాయోగములు అనేక ప్రాచీనశిధిల గ్రంథములనుండియు అనేకమందియొద్ద వ్రాతపుస్తకములనుండియు గ్రహించబడి వ్రాయబడియున్నవి ఆయోగములలో కొన్ని అసంపూర్ణముగను సందిగ్ధముగను తప్పులుగను భేదములుగను యున్నవి. మరియు ఆశ్చర్యజనకమగు వ్యాఖ్యకూడ కలిగియున్నవి అటువంటి ఆయోగములయొక్క స్వరూపమును ఇంతవరకు సవరించి వ్రాయుటకు నేను పొందిన శ్రమ వ్రాయనలవికాదు అందుచే ఇంతకన్నను పరిశుద్ధముగను వ్యాఖ్యానము ఇంకను విపులముగను వ్రాయుటకు ఈముద్రణయందు ఇంతకంటె అవకాశము కలుగలేదు. భగవంతుని దయవలన కొద్దిగ సంస్కృతమును, కొద్దిగ ఆయుర్వేదమును తెలుయుటచేతను, 10 సంవత్సరముల నుంచియు అనేకవిధములగు యోగములను సంపాదించియుండుటచేతనున్ను ఇంతవరకైనను వ్రాయగలిగితిని

మరియు గవర్నరుపేటయందలి రామమోహన ధర్మవైద్యశాలయందును, బెజవాడయందలి ధర్మవైద్యశాలయందును ప్రధానవైద్యుడగనుండి ఆపనినంతయు నెరవేర్చుకునవలసి వుండుటచేతనున్ను, రామమోహన ఆయుర్వేదకళాశాలయందు ప్రధానోపాధ్యాయునిగా నుండి పాఠ్యక్రమమును అభ్యసింపచేయవలసివుండుటచేతనున్ను, మూలికావనమునందలి కార్యక్రమమును పరిశీలించవలసివుండుటచేతనున్ను, వైద్యశాలయందు వసంతకుసుమాకరము సిద్ధమకరధ్వజము, అభ్రకము మొదలగు ఘనఔషధములనన్నిటినికూడ తయారుచేయించవలసివుండుటచేతనున్ను గ్రామాంతరములయందలి జమీందారుల గృహములయందు వైద్యముచేయవలసివుండుటచేతనున్ను ఈమొదలగు ఇంకను అనేక

కార్యభారముల చేతనున్న ఎంతమాత్రమును అవకాశము లేక ఈగ్రంథాం కరమును ఇట్లు ముగించవలసివచ్చినందులకు క్షమింతురుగాక

తెలిసియుకూడ సవరించుటకు వీలులేక అచ్చటచ్చట స్త్రీ న పుంసకాదిలింగములు వ్యాకరణశాస్త్రవిరుద్ధముగను శ్లోకపాదముల యందు అక్షరవ్యత్యాసముగను వ్రాయవలసివచ్చెను. ధ ధ మొదలగు వర్ణ వ్యత్యాసములును అక్షరపొరపాటులును గ్రామ్యపదములును చాల నుండును. సీసపద్యములయందు పాదవిభాగములయందు వ్యత్యాసము కలదు పదవిభాగావకాశములు సరిగా వేయబడలేదు ఇటువంటి సూక్ష్మ పొరపాటులు చాలవరకు వుండవచ్చును అవన్నియు ముందు ముద్రణ యందు మిగుల పరిశోధించి ముద్రింపగలను కావున విషయ్రపధాను లగు తాము విషయమును గ్రహించి పొరపాటులను సవరించుకుని మాకు కలుగచేసిన శ్రమకు నన్ను మన్నించ ప్రార్థించుకునుచున్నాడను

ఇట్లు,

గ్రంథకర్త.

ఔషధానుక్రమణిక.

హ

క్ష



ఓమ్

శ్రీ ర స్తు ఆ రో గ్య మ స్తు

ఆంధ్ర తాత్పర్య సహిత

ఆయుర్వేదౌషధరత్నాకరమ్

ప్రథమ గుచ్ఛము.

శ్లో॥ నమామి ధన్వంతరిమాదిదేవం సురాసురైర్వందితపాద పద్మమ్। లోకేజరారుగ్భయమృత్యునాశందాతారమీశంవివిధౌషధీనాం॥

వ్యా॥ ఆదిదేవుడైనటువంటిని, దేవతలచేతను రాక్షసులచేతను నమస్కరించ బడిన పాదపద్మములు కలిగినటువంటిని, లోకమందు ముసలితనము యొక్కయు వ్యాధులయొక్కయు భయమును మృత్యువును నశింపజేసినట్టియు, సమస్తమైన ఓషధులయొక్కయు, జ్ఞానమును యిచ్చినట్టియు, ప్రభువైనట్టియు, ధన్వంతరిని నమస్కరించుచున్నాడను

శ్లో॥ యోగేనచిత్తస్య పదేనవాచాంమలంశరీరస్యచవైద్యకేన। యోపాకరోత్తం ప్రవరం మునీనాం పతంజలిం ప్రాంజలిరానతోస్మి॥

వ్యా॥ యోగశాస్త్రముచే మనస్సుయొక్కయు, వ్యాకరణ శాస్త్రముచె వాక్యములయొక్కయు, వైద్యశాస్త్రముచే శరీరముయొక్కయు, మాలిన్యమును పోగొట్టినట్టియు, మునిశ్రేష్ఠుడైనటువంటియు, పతంజలిని దోసెలివగ్గి నమస్కరించుచున్నాడను

శ్లో॥ ఆయుర్వేదం మహాశాస్త్రం ధర్మార్థసుఖసాధనం। అధ్యాపకాన్ గురువర్యాన్ గోపాలాచార్యాదీంస్తథా। ప్రణమ్యశిరసాసమ్యక్ నిధింప్రథితౌషధానాం। సర్వలోకహితార్థాయ గ్రంధంపరమదుర్లభం। కరోమి సూక్ష్మయాబుద్ధ్యాలోకరంజకముత్తమం॥

వ్యా॥ మహాశాస్త్రమైనట్టియు, ధర్మార్థసుఖసాధనమైనట్టియు,ఆయుర్వేదమును అభ్యసింపచేసినటువంటి, గురుశ్రేష్ఠులైన గోపాలాచార్యులు మొదలగువారిని శిరస్సుచే బాగుగనమస్కరించి ప్రసిద్ధౌషధములకు నిధి అయినటువంటియు, మిక్కిలి దుర్లభమైనటువంటియు, లోకమును సంతోషింపజేయునట్టియు, శ్రేష్ఠమైనటువంటియు గ్రంధమును లోకముయొక్క హితవునిమిత్తము సూక్ష్మబుద్ధిచే చేయుచున్నాడను.

శ్లో॥ పరమపూజ్యం పితరం సోమయాజ్యాఖ్యానం గురుం। దైవ స్వరూపిణీం శివాం శాంతాది గుణయుతాం గుర్వీం। అనేక సుగుణోపే తాం వంద్యాంచ మాతృదేవతాం॥ ప్రణమామి తథానిత్యం సర్వశ్రేయో భిః వృద్ధయే॥ సుబ్బమాంబాభిధానాం హినిత్యాస్మరణ గుణినీం॥

వ్యా॥ మిక్కిలి పూజించదగినట్టియు గౌరవనీయులైనట్టియు సోమయాజి యనెడి తండ్రిని, దైవస్వరూపురాలైనట్టియు, మంగళప్రదురాలైనట్టియు, శాంతాది గుణములతో కూడుకొన్నటువంటియు, గౌరవ నీయురాలైనట్టియు, అనేక సుగుణ ములతో కూడుకున్నటువంటియు, నమస్కరించదగినట్టియు, మాతృదేవతయైనట్టియు, ఎల్లప్పుడు స్మరింపదగిన గుణములు కలిగినట్టియు, సుబ్బమాంబయనెడి తల్లిని సర్వ శ్రేయోభివృద్ధికొరకు ఎల్లప్పుడు నమస్కరించుచున్నాడను

శ్లో॥ సుబ్బమాంబాఖ్య మాతృకః సోమయాజ్యాఖ్య పితృకః। వెంకటేశ్వర నామాచ సుబ్రహ్మణ్య మితినామకః । రామమూర్తిసత్య నారాయణః శేషయాఖ్యశ్చయః । నరసింహేతి నామాచ షట్సోదర సమాహితః । సుబ్బమాంబా రామమాంబా వేంకటరత్నమిత్యపి సోదరీ త్రయ సహితో శ్రీపాదేత్యుపనామకః । కృష్ణమూర్తి శాస్త్రీనామా కౌశికసగోత్రోద్భవః । గోదావరీ మండలస్థే అమలాపుర సమీపకే । కోనసీమేతి ప్రథితే మోడేకుర్రు సమాభిధే। గ్రామకేజన్మభూమిశ్చ అహం రచయామి గ్రంథం । ఆయుర్వేదౌషధరత్నాకరం నామాతిదుర్లభం॥

వ్యా॥ సుబ్బమాంబయనెడి తల్లియు, సోమయాజియనెడి తండ్రియు, వెంక టేశ్వరులు, సుబ్రహ్మణ్యము, రామమూర్తి, సత్యనారాయణ, శేషరావు, నరసింహ ము, అనెడి ఆరుగురు సోదరులును సుబ్బమాంబ, రామమాంబ, వేంకట రత్నము, అనెడి ముగ్గురు తోబుట్టువులును కలిగినట్టియు, కౌశికసగోత్రమందు పుట్టినట్టియు, శ్రీపాద అనెడి ఇంటిపేరు కలిగినట్టియు, కృష్ణమూర్తిశాస్త్రియనెడి పేరు కలిగినట్టియు, గోదావరిజిల్లాయందును అమలాపురమునకు సమీపమందును ఉన్నటువంటి కోనసీమయని ప్రసిద్ధమైన మోడేకుర్రు యనెడి గ్రామము జన్మ భూమిగా కలిగినట్టియు నేను మిక్కిలి దుర్లభమైన, ఆయుర్వేదౌషధరత్నాకరము, అనెడి ఈగ్రంథమును రచియించుచున్నాడను

కృష్ణ పండితీయమ్.

గ్రంథ ప్రారంభము.

కాంతవల్లభ రసమ్.

శ్లో॥ కాంతంషోడశభాగంచ చతుర్దశమయోరజః । కిట్టంద్వాదశకంచైవ దశభాగంతుటంకణం । మనశ్శిలాష్టభాగంచ షడ్భాగంచశిలాజతు । సర్వేణచసమంసూతం గంధకంచాపితత్సమం । ఆర్ద్రిమూషోదరేన్యస్య వాలుకాయంత్రకేక్షిపేత్ । పాచయేత్సప్తరాత్రంతు సంగ్రాహ్యంసూక్ష్మచూర్ణితం । సేవితంమధునాయుక్తం నిష్కార్ధేనసమన్వితం పాండురోగంక్షయంగుల్మం గ్రహణీరోగనాశనం । కాసంశ్వాసంజ్వరం ఛర్దింప్లీహోదరమరోచకం । మందాగ్నింకుష్ఠరోగంచ మూలరోగం భగందరం । వాతశూలహరంవృష్య మత్యంతమతిదీపనం । తుష్టిపుష్టికరంకాంతి వర్ధనంబలవర్ధనం । కాంతవల్లభనామాయం విష్ణునానిర్మితం పురా । సర్వపాండుక్షయంచైవ లోకస్యారోగ్యకారణం ॥

వ్యా॥ కాంతభస్మ, 16 భా ఖడ్గభస్మ, 14. భా మాండూరభస్మ 12 భా శు వెలిగారం 10 భా, శు, మణిశిల 8 భా శిలాజితు. 6 భా వీటికిసమము, శు పాదరసము. పాదరసముతో సమానము, శు గంధకము వీటినన్నిటిని ఆర్ద్రి మూసయందుంచి వాలుకాయంత్రమందు ఏడురోడులుఉండి తీసి మెత్తగాచూర్ణించి అర్ధనిష్క ప్రమాణము తేనెతో సేవించిన పాండురోగము, క్షయ, గుల్మము, గ్రహణిరోగము, కాస, శ్వాస, జ్వరము, వాంతి, ప్లీహోదరము, అరోచకము, అగ్ని మాంద్యము, కుష్ఠరోగము మూలరోగము భగందరము, వాతశూల వీటిని హరించును వీర్యవృద్ధి, అగ్నిదీపనము, మనస్సంతోషము, శరీరపుష్టి, శరీరకాంతి, బలము, వీటిని కలిగించును, ఇదివిష్ణువుచే నిర్మింపబడిన కాంతవల్లభరసంబనబడును సర్వపాండువులను సర్వక్షయలను హరింపచేయును లోకమునకు ఆరోగ్యమును కలిగించును

సువర్ణ కాంతవల్లభ రసమ్

శ్లో॥ కాంతంషోడశభాగంచ చతుర్దశమయోరజః । కిట్టంద్వాదశకం చైవదశభాగంతుటంకణమ్ । మనశ్శిలాష్టభాగంచషడ్భాగంచశిలాజతు। సువర్ణంఏకభాగంచరౌప్యకంచద్విభాగకం । సర్వైస్సమంశుద్ధసూతంగం

ధకంసూతతుల్యకం । జంబీరఫలసారేణదృఢంమర్ద్యంచయత్నతః । ఆర్ద్రి మూషాదరేన్యస్యవాలుకాయంత్రకేపచేత్ । పాచయేత్సప్తరాత్రంతుసం గ్రాహ్యంసూక్ష్మచూర్ణితం । జలేనచవిమర్ద్యంచవటకాన్ చైవకారయేత్ సేవితంమధునాయుక్తం చతుర్గుంజాప్రమాణతః । పాండురోగంక్షయం గుల్మం గ్రహణీరోగనాశనం । కాసంశ్వాసంజ్వరంఛర్దింప్లీహోదరమరో చకం । మందాగ్నింకుష్ఠరోగంచమూలరోగంభగందరం । వాతశూల హరంవృష్యమత్యంతమతిదీపనం । తుష్టిపుష్టికరంకాంతివర్ధనంబలవర్ధనం । వీర్యవృద్ధికరంచైవఅగ్ని దీప్తికరంనృణాం । కాంతవల్లభనామాయం సువ ర్ణపదపూర్వకం ॥

వ్యా॥ కాంతభస్మ 16 భా ఖడ్గలోహభస్మ 14 భా మాండూరభస్మ 12 భా. వెలిగారం 10 భా శు మనశ్శిల 8 భా శిలాజతు 6 భా సువర్ణభస్మ 1 భా. వెండి భస్మ 2 భా వీటిఅన్నిటికి సమానం శు. రసం రసముతో సమానం శు గంధకం ఇవిఅన్నియు ఖల్వములోవేసి నిమ్మకాయల రసముచె దృఢముగ మర్దించి ఆర్ద్రి మూసయందుంచి వాలుకాయంత్రమందు ఏడురోజులు వండి తీసుకొని మెత్తగనూరి ఉదకముచే మర్దించి కుప్పెలు కట్టుకుని నాలుగు గురివిందగింజల ప్రమాణము తేనెతో సేవించిన పాండురోగము, క్షయ, గుల్మము, గ్రహణిరోగము, కాస, శ్వాస, జ్వరము, వాంతి, ప్లీహోదరము అరోచకము, అగ్నిమాంద్యము, కుష్ఠు రోగము, మూలరోగము భగందరము, వాతశూల, వీటిని నశింపజేయును మిక్కిలి వృష్యంబు మరియు తుష్టి పుష్టి కాంతి బలము వీర్యవృద్ధి అగ్నిదీప్తి వీటిని కలుగ జేయును ఇది సువర్ణకాంతవల్లభ రసంబనెడి పేరంబరగు.

మహాసువర్ణ కాంతవల్లభ రసం

శ్లో॥ కాంతంషోడశభాగంచ లోహభస్మ చతుర్దశ । కిట్టంద్వాద శకంచైవ చతుర్భాగంచ అభ్రకం । తామ్రభస్మఅష్టభాగం షడ్భాగంచ మనశ్శిలా । టంకణంచచతుర్భాగం ద్విరౌప్యంచైకస్వర్ణకం । సర్వైస్స మంశుద్ధసూతం గంధకంసూతతుల్యకం । హంసపాదిరసైర్మర్ద్యం వాలు కాయంత్రయోగతః । పాచయేత్సప్తదివసం సంగ్రాహ్యంసూక్ష్మచూ ర్ణకం । నీరేణచవిమర్ద్యంచ వటకాంశ్చైవకారయేత్ । సేవితంమధునా యుక్తం గుంజాత్రయప్రమాణతః । పాండురోగంక్షయంగుల్మం గ్రహణీ రోగనాశనం । అజీర్ణంవివిధంహంతి జీర్ణజ్వరవినాశనం । కాసంశ్వాసంజ్వ

రం ఛర్దిం ప్లీహోదరమరోచకం । శోఫంచవివిధంహన్యా త్కామలాంచ హలీమకం । కుష్ఠరోగమతీసారం మూలరోగంభగందరం । వాత వ్యాధిహరం శ్రేష్ఠం శూలఘ్నం శ్లేష్మరోగహృత్ । అనుపానవిశేషేణ సర్వరోగహరంపరం । తుష్టిపుష్టికరంకాంతి వర్ధనంబలవర్ధనం । వీర్య వృద్ధికరంచైవ శ్రేష్ఠంచైవరసాయనం । కాంతవల్లభనామాయం సువర్ణ పదపూర్వకం లోకానాంరక్షణార్థంచ లక్ష్మీనాథప్రకల్పితం॥

వ్యా॥ కాంతభస్మ 16 భా ఖడ్గలోహభస్మ 14 భా మాండూరభస్మ 12 భా. అభ్రకభస్మ 4 భా తామ్రభస్మ 8 భా మనశ్శిల 6 భా. వెలిగారం 4 భా. వెండిభస్మ 2 భా సువర్ణభస్మ 1 భా వీటిఅన్నిటికి సమానము శు. రసము రస ముతోసమానము శు గంధకం వీటిఅన్నిటిని మాంసపాదిరసముచే మర్దించి వాలుకా యంత్రమందు ఏడుదినములువండి అందలి సూక్ష్మచూర్ణమును గ్రహించి ఉదకముచే మర్దించి కప్పెలుచేసుకుని మూడుగుంజల ప్రమాణము తేనెతోసేవించినపాండురోగము క్షయ, గుల్మము, గ్రహణీరోగము, అన్నివిధములైన అజీర్ణము, జీర్ణజ్వరము, కాస, శ్వాస, జ్వరము, వాంతి, ప్లీహోదరం, అరోచకం, అన్నివిధములైన వంజులు, కామిర్లు, హలీమకము, కుష్ఠురోగము, అతిసారం, మూలరోగం, భగందరం, వాత వ్యాధులు, శూల, శ్లేష్మరోగము, వీటినినశింపచేయును అనుపానవిశేషముచే సర్వ రోగములను హరించును తుష్టి, పుష్టి, కాంతి, బలము వీర్యవృద్ధిని చేయును మిక్కిలి రసాయనంబు, ఈ మహాసువర్ణకాంతవల్లభ రసములోకరక్షణార్థము లక్ష్మీనాథునిచే కల్పింపబడెను

రజతలోహ రసాయనమ్

శ్లో॥ భాగైకం సూతరౌప్యంచ ద్విభాగం జీవలోహకం । గం ధకం త్రీణి భాగాని సర్వం ఖల్వే వినిక్షిపేత్ । కుమారీ రస సాంబ్రాణి భృంగరాజ పునర్నవాః । శృంగవేరం వజ్రవల్లీ ప్రత్యేకం మర్దయే ద్దినం । కూపికా వాలుకా యంత్రే పచేద్యామ చతుష్టయం । భాషితం పూజ్య పాదేన రజత లోహ రసాయనం । గుంజాద్వయం ప్రదాతవ్యం అనుపాన విశేషతః । రాజ యక్ష్మాదికాన్ రోగాన్ శ్లేష్మపిత్తాధికాన్ జయేత్ । అజీర్ణం తిమిరం శ్వాసం కాసం చైవాతిదు స్తరం । పాండుం శోఫంచ హృద్రోగం కామలాం కుంభకామలాం । పక్షా ఘాతార్దితం హంతి వాతవ్యాధి వినాశనం॥

వ్యా॥ రసం 1 భా వెండి 1 భా లోహ రజను 2 భా. గంధకం 3 భా ఇవ న్నియు ఖల్వమందుంచి కలబంద సాంబ్రాణి గుంటగలగర గలిజేరు అల్లం నల్లేరు

వీట్లరసములచే ప్రత్యేకముగా పక్వాకగినముమర్దించి ఉప్పియుంగుంచి వాలుకా యంత్రమందు 4 ఝాములు వండేది ఈ రజతలోహరసాయనము పూజ్యపాదునిచె చెప్పబడియే ఇది రెండు గురివింజగింజల ప్రమాణం అనుపానవిశేషముచే యిచ్చిన రాజయక్ష్మ మొదలగు వ్యాధులను శ్లేష్మము పిత్తము ప్రధానమైన వ్యాధులను అజీర్ణము తిమిరము శ్వాస కాస పాండువు వంజు హృద్రోగము కామిష్ట ఉంభకామిల పక్ష వాతము అర్ధితము వాతవ్యాధులు వీటిని నశింపజేయును

రజతలోహ రసాయనం

వ॥ రసమేకభాగంబు రజతజీవపులోహ । బలియుగ్మభాగముల్ బాగు గాను । ఖల్వాంబులోనుంచి కలుబంద సాంబరేణి భృంగపునర్నవ శృంగవేర । వహ్నివజ్రవల్లి రసములచేనూరె వజ్రమూసనుంచి । వాలుకాయంత్రాన వండి చల్లార్చిమునుపటి రసముల మరలమర్దనజేసి మాషమాత్రము తగినయనుపానమిడిన । సర్వరోగంబులనుమాపు సంజీవనీరసంబు । రజతలోహరసాయనంబు॥

టీ॥ రసం 1 భా వెండి 2 భా లోహరజను 2 భా గంధకము 2 భా ఇవి ఖల్వమందుంచి కలుబంద సాంబరేణి గుంటగలగర గలిజేరు అల్లము చిత్రమూలము నల్లేరు వీట్లరసములచె నూరి వజ్రమూసయందుంచి వాలుకాయంత్రమందు వండి చల్లారనిచ్చితీసి పైరసములచే మరలమర్దించిమాషప్రమాణము తగినయనుపానముతో యిచ్చిన ఈ రజతలోహ రసాయనము సంజీవనివలె సర్వరోగములను నశింపజేయును మరియు పాండు వంజు క్షయ వాతవ్యాధులు ప్రమేహములు దగ్గు వగర్పు శ్లేష్మవ్యాధులు వీటిని నశింపజేయును

రజతలోహ రసాయనం

(పుటయోగ)

శ్లో॥ రజతా ద్విగుణం తీక్ష్ణం ద్వయోస్తుల్యంతు పారదం । పారదాద్విగుణం గంధం కుమారీ రసమర్దితం । మూషమధ్యే వినిక్షిప్య బంధయే ద్వస్త్రమృత్తికాం । తతస్సూక్ష్మపుటే పాచ్యం స్వాంగశీతలముద్ధరేత్ । పునర్నవా కుమారీ చ బ్రాహ్మీ జంబీర జద్రవైః । వజ్రవల్లీరసేనాపి పేషయే ద్దినత్రయం । ఔషధం గులికాన్ కృత్వా ఛాయాయాం శోషయే త్తతః । మాషద్వయం ప్రదాతవ్యం అనుపాన విశేషతః । కాస శ్వాస క్షయ హారం మేహవ్యాధి వినాశనం । పాండురోగం నిహంత్యాశు వాతఘ్నం కఫ నాశనం । రక్తపైత్యాతిసారంచ ఛర్ది హిక్కా వినాశనం । సర్వశూలవినాశంచ సర్వజ్వరహారం పరం । త్త

ద్రోగానుపానేన సర్వరోగ నికృంతనః । సంజీవనీసమం జ్ఞేయం రజత లోహ రసాయనం॥

వ్యా॥ వెండి 1 భా ఖడ్గలోహం 2 భా మండిటిక సమానము (8 భా) పాదరసము పాదరసమునకు రెట్టింపు (6 భా.) గంధకము వీటిని కలుబందరసముచె మర్దించి మూషమధ్యయందుంచి వట్టపూసిన గుడ్డలుచుట్టి చిన్న పుటముపెట్టి సాంగశీత లమున తీసి గలిజేరు కలుబంద సరస్వతీఆకు నిమ్మకాయలు నల్లేరు వీట్లరసములచె మూడురోజులు మర్దించి పప్పెలు చేయునినిడను ఎండించి అనుపాన విశేషముచె రెండు మినపగింజల ప్రమాణముయిచ్చిన దగ్గు, వగర్పు, క్షయ, మేహవ్యాధులు, పాండురోగము, వాతము, కఫము, రక్తపైత్యము, అతిసారము, వాంతి ఎక్కిళ్ళు, శూలలు, జ్వరములు, వీటిని హరించును ఆయారోగములకు తగిన అనుపానములతో యిచ్చిన సర్వరోగములను హరించును రజతలోహ రసాయనం సంజీవనితో సమానం మైనదిగ ఎరుగవలెను

తారలోహరసాయనం

(రజతలోహ రసాయనం)

శ్లో॥ అయోరజస్త్రిభాగం చ త్రిభాగం సూతసంయుతం । షడ్భాగం గంధమాదాయ తారమ ప్రేక సంజ్ఞకం। కుమారీ రస సం మర్ద్యం సాంబ రేణి రసం తథా । నిర్గుండి భృంగరాజం చ ఆర్ద్రికంచ పునర్నవా । వహ్నిమూలం వజ్రవల్లీ ఏవం అష్ట రసైస్తథా । మర్దయే దష్టరాత్రం తు వాలుకా యంత్రపాచితం । తారలోహ రసోనామ విష్ణునా నిర్మితం పురా । పాండుక్షయ శ్వాస కాస మజీర్ణారోచకం హరేత్ । శోఫం జీర్ణ జ్వరం హంతి శూలఘ్నం కఫనాశనం। అనుపాన విశేషేణ సర్వరోగహరం పరం॥

వ్యా॥ లోహరజను 3 భా రసం 3 భా, గంధకం 6 భా వెండి 1 భా ఇవి కలుబంద సాంబరేణి వావిలి గుంటగలగర అల్లము గలిజేరు చిత్రమూలము నల్లేరు ఈ ఎనిమిదిరసములచే ఎనిమిది దినములు మర్దించి వాలుకాయంత్రమందు వండ వలెను ఇయ్యది విష్ణువుచే నిర్మించుబడిన తారలోహరసాయనంబనబడు ఇది పాండు, క్షయ, శ్వాస, దగ్గు, అజీర్ణము, అరోచకము, వంజు, జీర్ణించినజ్వరము, శూల, కఫము వీటిని నశింపజేయును మరియు అనుపానవిశేషములచే సర్వరోగములను హరించును

రజతలోహ రసాయనం

(పుటయోగము)

సీ॥ ఖడ్గరాపొశీతులము గంధకంబును తులము ౹ రజతమాత్ర

ముత్తులము రసము తులము । ఖల్వంబులో నుంచి కలగరిరసమును । సాంబ్రాణిరసమును సరసముగనువజ్రవల్లిరసము వహ్ని పునర్నవకలుబంద యల్లముకాకరాకు । యిన్ని రసంబుల విడువఖండగాల। రెండురోజులు నూరి రేయిబగలు । యదిబిళ్ళవలెజేసి యార్చిప్రమిదలోబెట్టి । ప్రమిద గప్పియుమన్ను ప్రబలరాసి। గజముపాడవున పుటముఘనమువేగాసియు। శీతలంబునదీసి శీఘ్రముగను ॥ ముందు రసము లమరనూరి ముదముమీర అనుదినంబున నౌషధ మడ్డిగెత్తు । యనుభవించిన జనుల కమృతము గును । సర్వవ్యాధుల మాన్పునుముదముమీర । లోకమందుదీని రజతలోహ రసాయనంబనిరి మదనవైరీ ॥

టీక॥ ఖడ్గరాపొడి 1 తు గంధకము 1 తు వెండిరాపొడి 1 తు రసము 1 తు ఇవి ఖల్వమం దుంచి, గుంటగలగర, సాంబ్రాణి నల్లేరు, చిత్రమూలము గలిజేరు, కలుబంద అల్లము కాకరాకు, ఈ రసములచె రెండు రోజులు రాత్రింబగళ్ళు విడవకుండనూరి బిళ్ళవలెచేసి ఆరనిచ్చి ప్రమిదలో పెట్టి పయిన ప్రమిదమూసి బాగుగా మన్నుబూసి గజముపాడువున బాగుగ పుటము పెట్టి చల్లారిన పిదప తీసి పూర్వపు రసములచె మరలనూరి ప్రతిదినము అడ్డిగఎత్తు ఔషధము పుచ్చుకొనిన అమృతతుల్యం బయి సర్వవ్యాధులను పోగొట్టును పూర్వపు యోగములయందు చెప్పిన, పాండు, క్షయ, సంజు అజీర్ణము జీర్ణజ్వరము, మొదలగు వాటిని నశింప జేయును

జ్వర గజాంకుశం

శ్లో॥ రసామ్ల సారగంధంచ నేపాలం బీజటంకణం । కజ్జలీనాంచ సంమర్ద్యం ముద్గమాత్ర ప్రమాణకం । చణమాత్రంచ వానీతం నాగవల్లీ దలాన్వితం । దేయం సర్వజ్వరం హంతి సంతతం తరుణంజ్వరం । పథ్యం చైవ ప్రదాంతవ్యం దధి క్షీరంచ శర్కరాం । పూజ్యపాదేనచ ప్రోక్తరి సర్వ జ్వర గజాంకుశం॥

వ్యా॥ తు రసము, తు అమ్లసారగంధకము, తు నేపాళములు, వెలిగారము, వీటిని సమభాగములుగ ఖల్వమందుంచి కజ్జలివలె నూరి పెసరగింజలంత లేక సెనగగింజలంత మాత్రలుచేసి తమలపాకులతో యిచ్చిన సమస్తజ్వరములు, సంతతజ్వరము తరుణజ్వరము, వీటిని నశింపజేయును పెరుగు, పాలు, పంచదార, యివి పథ్యములుగా యివ్వవలయును. ఈ సర్వజ్వరగజాంకుశము పూజ్యపాదునిచే చెప్పబడెను

బృహద్వాత విధ్వంసి.

శ్లో॥ సూతాభ్ర తీక్ష్ణ కాంతాని తామ్రతాలక గంధకం। స్వర్ణం శుంఠీ బలాధాన్యం కట్ఫలం చాభయావిషం। పథ్యా శృంగీపిప్పలీ చ మరిచం టంకణం తథా। తుల్యం ఖల్వే దినం మర్ద్యం ముండీ నిర్గుండిజ ద్రవైః। ద్విగుంజాం వటికాం ఖాదేత్ సర్వవాత ప్రశాంతయే। సాధ్యాసాధ్యం నిహంత్యాశు బృహద్వాత విధ్వంసకః॥

వ్యా॥ రసము, అభ్రకము, తీక్ష్ణలోహము, కాంతము, తామ్రము, తాలకము, గంధకము, బంగారము, శుంఠి, ముత్తవపులగము, ధనియాలు, పెద్దముష్టి, కరక్కాయ, నాభి, ఉసిరికపప్పు, కర్కాటకశృంగి, పిప్పళ్లు, మిరియాలు, వెలిగారం, ఇవన్నియు సమభాగములు ఖల్వములోవేసి బోడసరం వావిలి వీట్లరసములచే దినం మర్దించి రెండు గురివింద గింజల ప్రమాణం మాత్రను సేవించిన సాధ్య అసాధ్యము లైన సర్వవాతములను శాంతింప జేయును

మహావాత విధ్వంసి

శ్లో॥ సూత తారకా భ్రగంధ తామ్రకాంత నాగవంగ తాలకం శిలా। కృష్ణ లోహ మాక్షి తీక్ష్ణ శుక్తి వరాటశంఖకం తథా। పీరవృక్ష వజ్రి వహ్ని మూలఅర్కజరసేన మర్దితం సహా। మాష మాత్రకా చ కూపి వాలుకా యంత్ర పాచితం తథా। దినత్రయం సాంగశీతల మౌషధం సతుల్య వత్సనాభకం। మర్దయేద్ద్వై జయంతి వక్త్రిసింధువా రార్క భృంగ నింబనీరేణ పృథక్। త్రివాసరం చ వేషితం ముద్గమాత్ర మౌషధం విభుక్తయేత్। త్రయోదశ సన్నిపాతసూతికా దివాతకంర రోగ శాంతిదం।మహా వాత విధ్వంసి నామకం సమస్తరోగ ఖండనం ఆశ్వినేయ భాషితం॥

వ్యా॥ శు రసము, రజతము, అభ్రకము, శు గంధకము, తామ్రము,కాంతము సీసము, వంగము, శు తాలకము, శు మణిశిల, మాండూరము, మాక్షికము, ఖడ్గలోహము, ముత్యపుచిప్పలు, పగడము, గవ్వలు,శంఖము, వీటి భస్మములు సమభాగములు గ్రహించి వెలుతురివేళ్లు, వజ్రీరు, చిత్రమూలము, జిల్లేడు వీట్లరసములచే మర్దించి మాష ప్రమాణము మాత్రలుచేసి కాచకుప్పియందుపోసి వాలుకా యంత్రమందు మూడురోజులువండి సాంగశీతలమైన పిదప తీసి దీనికి సమము, నాభిలిపి, తెక్కలి, సేలమ్రి పావిలి, జిల్లేడు, గుంటగలగర, వేప, వీటి రసము చే

ప్రత్యేకముగ మూడుగోజులుహూర పెసరగింజ ప్రమాణము ఔషధమును భుజించిన త్రయోదశ సన్నిపాతములు, సూతికావాతము మొదలగు వాతములు కంఠరోగములు సమస్తరోగములు, శాంతించును మహావాతవిధ్వంసియనెడి ఔషధము ఆశ్వినీ దేవతలచే చెప్పబడెను.

మహావాత విధ్వంసి (గ్రంధాంతరే)

శ్లో॥ వజ్రం హేమాభ్రకం తామ్రం కాంతం రజత లోహకం। మృతంక్రమోత్తరం సర్వం మాక్షికం గంధకం శిలా । తాలకం తత్ప్రవాలం చ సర్వం తుల్యం సమాంశకం । సర్వం ఖల్వోదరే స్థాప్యపాదాంశంరసభస్మకం। కాచకుప్యాంవినిక్షిప్యవాలుకాయంత్రమధ్యతః।స్వాంగశీతలముద్ధృత్య వత్సనాభ్యష్టభాగకం । స్నుహ్యర్కక్షీర సర్పాక్షి భృంగరాజ కురంటకైః।ప్రత్యేకం భావయేత్త్వే భావయేద్దివసద్వయం విష ముష్టి కషాయేణ భావయే ద్దివసద్వయం । మాతులుంగరసేనైవ భావయేద్దివసద్వయం । సర్వం జంబీరజద్రావైః ఆర్ద్రకస్య ద్రవేణచ।ఇయం సిద్ధరసం సేవ్యం మహావాతవిధ్వంసకం। త్రయోదశసన్నిపాతాన్ సర్వావాతగదానపి । సూతికా రోగ జాలం చ నాశయే న్నాత్ర సంశయః॥

వ్యా॥ వజ్రభస్మ, 1 భా సువర్ణభస్మ, 2 భా అభ్రకభస్మ, 3 భా తామ్రభస్మ 4 భా కాంతభస్మ 5 భా రజతభస్మ, 6 భా ఖడ్గలోహభస్మ, 7 భా మాక్షికం 1 భా గంధకం, 1 భా మణిశిల, 1 భా తాలకం 1 భా ప్రవాళం 1 భా రస భస్మ, ¼ భా ఇవన్నియు ఖల్వమందుంచి మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకా యంత్రమందువండి స్వాంగశీతలమున తీసి వత్సనాభి 8 భాగములుకలపి జెముడుపాలు, జిల్లేడుపాల చేతను సర్పాక్షి గుంటగలగర గోరింటరసములచేతను విషముష్టిగింజలకషాయము చేతను మాదీఫలరసము నిమ్మపండ్లరసము చేతను అల్లపురసముచేతను ప్రత్యేకముగా రెండేసిరోజులు భావనచేయవలెను. సిద్ధమైన ఈమహావాతవిధ్వంసకరసమును సేవించిన త్రయోదశ సన్నిపాతములు సమస్తవాతవ్యాధులు సూతికారోగములున్నప్పుడు నశించును.

సువర్ణవాత విధ్వంసినీరసం

సీ॥ కాంచనభస్మమొక్కటి తామరభస్మ మిరుపాళ్ళు విసము గంధకము పాదరసముమూడు పాళ్ళు । వైక్రాంతభస్మంబు నొకపాలు రెండువంగంబును రెండునాగ భస్మంబు । నభ్రకభస్మంబు మూడును పరిశుద్ధటంకణ భస్మనాలుగు । పగడభస్మంబును బలుతీక్ష్ణలోహంబు

వ్యా॥ శు తాలకము, 1 భా శు. గంధకము, 1 భా శు. రసము 1 భా శు. నాభి, 3 భా శు మణిశిల, 3 భా శు వెలిగారం, 8 భా శు ఇంగిలీకం, 12 భా ఇవన్నియు, చిత్రమూలము, నిమ్మకాయలు, అల్లము వీటిరసములచే మర్దించి అనుపాన విశేషములచే యిచ్చిన, త్రిదోషములు, అతిసారము, కఫము, పాండువు, అరోచకము, ఉదరశూల, ఉదావర్తము, సన్నిపాతజ్వరము, వీటిని ఖండించును

నోటు—శు. మణిశిల, 1 భా శు వెలిగారము, 1 భా. శు. ఇంగిలీకము, 8 భా ఇట్లు వేయుటకూడ కలదు

వైష్ణవీ రసమ్.

శ్లో॥ హింగులం వత్సనాభం చ చక్రాంగీ కటుకత్రయం। చిత్రమూల కషాయేణ సమభాగం విమర్దయేత్ । డోలాయంత్రే యామమాత్రం పచే న్నిష్పాదితో భవేత్ । ఆర్ద్రకస్యానుపానేన మాష మాత్రం జ్వరాపహః । ద్వంద్వజ్వరం సన్నిపాతం పురాణం విషమజ్వరం। నాశయేదఖిలాన్ రోగా న్నామ్నాయం వైష్ణవీ రస.॥

వ్యా॥ శు, ఇంగిలీకం, శు, నాభి, కటుకరోహిణి, త్రికటుకములు, ఇవి సమభాగములు, చిత్రమూల కషాయముచే మర్దించి డోలా యంత్రమందు ఏకజాము వండి, మాష ప్రమాణము అల్లపు రసముతో యిచ్చిన జ్వరములు, ద్వంద్వజ్వరము సన్నిపాతజ్వరము, పురాణజ్వరము, విషమజ్వరము, వీటిని సమస్తమైన రోగములను హరించును

సూచికాభరణరసం

శ్లో॥ విషం పలమితం సూతః శాణక శ్చూర్ణయే ద్ద్వయం। తచ్చూర్ణం సంపుటే క్షిప్త్వా కాచలిప్త శరావయోః ముద్రాం దత్వాచ సంశోష్య తతశ్చుల్ల్యాం నివేశయేత్ । వహ్నిం శనై శ్శనైః కుర్యా త్ప్రహరద్వయ సంఖ్యయా । తత ఉద్ఘాట్య తన్ముద్రాం ఉపరిస్థ శరావకే । సంలగ్నో యో భవేత్సూతః తం గృహ్ణీయాచ్ఛనైః శనైః । వాయు స్పర్శో యథా నస్యా త్తథా కూప్యాం నివేశయేత్ । యావత్సూచ్యా ముఖే లగ్నం కూప్యా నిర్యాతి భేషజం । తావన్మాత్రో రసో దేయో మూర్ఛితే సన్నిపాతిని ।క్షురేణ ప్రచ్ఛితే మూర్ధ్ని తత్రాంగుల్యాచ ఘర్షయేత్। రక్త భేషజ సంపర్కాన్మూర్ఛితోపిహి జీవతి ।

తథైవ సర్పదష్ట స్తు మృతావస్థోపి జీవతి। యదా తాపో భవేత్తత్ర మధురం తత్ర దీయతే॥

వ్యా॥ శువాభి 1 పలము, శురసము 1 శాణము, వీటిని చూర్ణముచేసి గాజు పూసిన మూకుళ్ళయందుంచి సంధిబంధనము చేసి ఎండించి పొయ్యిమీద పెట్టి రెండుఝాములు మెల్లిగా మంటవేసుకొని పిదప సంధి బంధనము విప్పుకొని మూకుటిని అంటియున్న పాదరసమును మెల్లగ తీసుకొని గాలి తగలకుండ సీసాయందుంచుకొని మాదిరొనకు వచ్చినంతమందును మూర్ఛపొందిన సన్నిపాత రోగికి శిరస్సుయందు కత్తితో గీరి ఈఔషధమును ఆగాయమందుంచి వేలుతో రుద్దవలయును ఔషధము రక్తముతో కలిసినంత మాత్రముననే మూర్ఛపొందిన రోగికూడ జీవించును. ఈప్రకారము చేసిన పాముకరచి మృతావస్థయందున్న వాడుకూడ జీవించును శిరమునందు మంటగలిగిన తోడనే మధురౌషధము ప్రయోగించవలయును

వాతవిధ్వంసి.

శ్లో॥ రసం గంధకం నాగవంగం చ లోహం తథా తామ్రజం వ్యోమని శ్చంద్రకం చ। కణాటంకణం చోషణం నాగరం వై పృథగ్భాగమేకం క్షిపేత్ఖల్వ మధ్యే। తతో వత్సనాభం చతుస్సార్ధభాగం దృఢం మర్దయేద్వ్యోషజై స్త్రివారం। వరాచిత్రకై ర్మార్కవైః కుష్ఠజాద్భిః పృథగ్భావయే త్సింధువారా ర్ద్రివాసైః। తథా మోహినీ జంబనీరైః పృథగ్భావయే ద్వాత విధ్వంసనోయం। సమీరేచ శూలే తథాశ్లేష్మ రోగే గ్రహణ్యాం తథా సన్నిపాతే చ సర్వే। అపస్మారాగ్ని మాంద్యే శీత పిత్తే తథా ప్లీహోదరే కుష్ఠరోగేచ దద్యాత్। స్త్రియ స్సూతికా వాతరోగే తథైవ ద్విగుంజం ప్రదద్యా దిమం సూతరాజం॥

వ్యా॥ రసం, గంధకం, సీసభస్మ, వంగభస్మ, లోహభస్మ, తామ్రభస్మ, తళుకులేని అభ్రకభస్మ, పిప్పళ్లు, వెలిగారం, మిరియాలు, శుంఠి, ఇవి ప్రత్యేకముగ వకొక్క భాగము నాభి 4½ భా వీటినన్నిటిని ఖల్వమందుంచి శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, నేలతాడి, చిత్రమూలము, గుంటగలగర, చంగల్వకోష్టు, వావిలి, అల్లము అడ్డసరము, గంజాయిఆకు, నిమ్మకాయలు, వీటిరసములచే ప్రత్యేకముగ మూడు రోజులు దృఢముగ మర్దించి వాతరోగము, శూల, శ్లేష్మరోగము, గ్రహణి, సమస్త సన్నిపాతములు, అపస్మారము, అగ్నిమాంద్యము, శీతపిత్తము, ప్లీహోదరము, కుష్ఠరోగము, స్త్రీలకు సంభవించు సూతికావాతరోగములు వీటియందు వాత విధ్వంసనమనెడిఈ రసశ్రేష్ఠమును రెండు గురివింద గింజల ప్రమాణము ఇవ్వవలెను.

జవుటే పాచ్యం సాంగశీతల ముద్ధరేత్ ॥ ద్విగుంజం భక్షయేన్నిత్యం సర్వరోగ వినాశనం । వీర్యనష్టంతథాకాసం ప్రమేహానపి దుస్తరాణ్ । క్షయంపాండు మజీర్ణంచ శ్వేతరక్త ప్రదరం తథా । దార్బల్యంచ తథావృష్యం శ్రేష్ఠంచైవ రసాయనం । హేమతారరసోనామ సీతానాథ ప్రకల్పితః ।

వ్యా॥ సువర్ణం 1 భా రజతము భా లోహం 1 భా రసం । భా. శు గంధకము 4 భా వీటినెల్లను ఖల్వమందుంచి నల్లేరురసము చిత్రమూల రసములచే వకరోజు మర్దించి మూసయం దుంచి మూసముఖము కప్పి పైన మట్టిచే పూసి గజపుటముపెట్టి సాంగశీతలమున తీసి రెండు గురివిందగింజల ప్రమాణము పుచ్చుకొనిన వీర్యనష్టము, దగ్గు, ప్రమేహములు, క్షయ, పాండు, అజీర్ణము శ్వేతప్రదరము, రక్తప్రదరము, దౌర్బల్యము వీటిని సర్వరోగములను హరించును మరియు వీర్యవృద్ధి జేయును ముసలితనమును పోగొట్టును ఈ హేమతార (రజత) రసాయనము సీతానాధునిచే చెప్ప బడినది.

వాతకుఠారం

శ్లో॥ దరదంచ శిలాగంధం సమభాగాని కారయేత్ । రసేంద్రం చతథాకుర్యా న్నింబ నీరేణ మర్దితం । ఛాయాశుష్కంతు తంకృత్వా లోహపాత్రేతు ద్రావితం । గుంజాభాన్ వటకాణ్ కృత్వా వాతరోగేషు యోజయేత్ । అనుపాన విశేషేణసర్వశ్లేష్మ గదేషుచ । కాసే శ్వాసే తథాకుష్ఠే నామ్నా వాతకుఠారకమ్॥

వ్యా॥ శు, ఇంగిలీకం శు, మణిశిల శు, గంధకం, శు, రసము ఇవి సమభాగములు నిమ్మకాయ రసముచేనూరి నీడను ఎండించి లోహపాత్రయందు కరగించి గురిగింజ ప్రమాణము మాత్రలు చేసుకొని అనుపాన విశేషములచే సమస్తవాత వ్యాధుల యందును సమస్త శ్లేష్మవ్యాధుల యందున దగ్గు, ఉబ్బసము, కుష్టు, వీటి యందును యివ్వవలెను

వాతగజాంకుశం

శ్లో॥ అష్టభాగా రసస్యాపి విషతిందో స్తథైవచ । గంధకస్యత్రిభాగంచ కటుత్రయ ఫలత్రయం ॥ గుంజామాత్రాం వటీం ఖాదే దశీతి వాతనాశనమ్ । వాతగజాంకుశో నామ్నా హన్యాదురుస్తంభం నిహంతిచ ॥

వ్యా॥ శు. రసము, 8 భా. శు విషముష్టిచూర్ణము, 8 భా శు గంధకము, 3 భా త్రికటుకములు, 3 భా త్రిఫలములు 3 భా. వీటిని ఉదకముచే నూరి గురివింద గింజంత మాత్రను సేవించిన ఎనుబదివాతములు ఊరుస్తంభము నశించును

నోటు—గంధకము 8 భాగములని కొందరును గంధకము, 3 భా శుంఠి, 8 భా పిప్పళ్లు, 3 భా మిరియాలు, 3 భా కరక్కాయ, 3 భా తాడికాయ, 3 భా ఉసిరికాయ, 3 భా అని కొందరును అర్థమును కల్పించుచున్నారు

సింహప్రతీపాలనం

శ్లో॥ సూతంగంధక వత్సనాభగరళం చైకైకభాగాన్వితం। సర్వంచుర్ద్రత హంసపాది స్వరసైగుంజేన మాత్రామితం। తైలాభ్యంగ జలోపచారకథితం పథ్యంచదధ్యోదనం।సర్వాశాంతిమనేక దోషశమనం సింహప్రతీపాలనం॥

వ్యా॥ శు రసము, శు గంధకము, శు, నాభి, గరళము వీటిని సమభాగములు హంసపాదిరసముచే మర్దించి గురిగింజ ప్రమాణము ఇచ్చిన అనేకదోషములచేజనించిన జ్వరములు శాంతించును దీనియందు తైలాభ్యంగము, శీతలజలోపచారము పెరుగు అన్నము పెట్టుట చేయించవలెను

రజతచర్మద్రోథయుమ్.

శ్లో॥ ద్విభాగం రజతంచైవ అష్టభాగం తుపారదం। షోడశం గంధకంచైవ కన్యారసవిముర్ద్రితం। త్రిదినం వాలుకాయంత్రే పాచితం సాంగశీతలం। అనుపాన విశేషేణ ప్రమేహాణ్ హంతిదుస్తరాణ్। శుక్లనష్టం తథాతాసందౌర్బల్యం శ్వాసమేవచ। పాండుం జీర్ణజ్వరం హంతి మందాగ్నిం క్షయనాశనం। తత్తద్రోగాను పానేన సర్వరోగ వినాశనం॥

వ్యా॥ వెండి 2 భా పాదరసము, 8 భా గంధకం 16 భా ఇవి కలుబంద రసముచే మర్దించి వాలుకాయంత్రమందు మూడురోజులుమండి స్వాంగ శీతలమునతీసి అనుపానవిశేషములచే యిచ్చిన కఠినసాధ్యప్రమేహములను హరించును మరియు శుక్లనష్టము, సర్వాంగదౌర్బల్యము, శ్వాసము, పాండువు, జీర్ణజ్వరము, అగ్నిమాంద్యము, క్షయ వీటిని నశింపజేయును. అనుపానభేదములచే సర్వరోగములను నివారించును.

తారచంద్రోదయం (రజతచంద్రోదయం)

శ్లో॥ రజతంచ చతుర్భాగం అష్టభాగం తుపారదం। గంధకాచ్చ షోడశాంస్యాత్కన్యారసవిమర్దితం । రక్తకార్పాసకుసుమైర్భావయేకంవి మర్దితం । క్రమాగ్ని వాలుకాయంత్రే పాచితంతుదినత్రయం । సాంగ శీతలము ద్ధృత్యత్వగేలాపత్రకేసరైః । అనుపానవిశేషేణ మిశ్రితం సర్వ రోగనుత్ । క్షయాంపాండుం ప్రమేహాంశ్చ దార్బల్యం కాసమేవచ । అజీర్ణంచ తథా హిక్కాంగ్రహణీం మూలరోగనుత్ ।వీర్యవృద్ధిం కరో త్యేషః శుక్ర స్తంభంచ కారయేత్ । హర్షేణ మనసానిత్యం నరోగచ్ఛే త్ప్రమదాశతం । తారచంద్రోదయ మితిఖ్యాతం నిర్మితం నిజతేజసా॥

వ్యా॥ వెండి 4భా పాదరసము 8భా గంధకం, 16భా. వీటిని కలుబందరసము చేతను, ఎర్రప్రత్తి పువ్వుల రసముచేతను వేరు దినములు మర్దించి వాలుకాయంత్రమందు క్రమాగ్నులచేమూడురోజులు వండి సాంగశీతలమువతీసి దాల్చినచెక్క, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు వీటితోగాని ఇతర అనుపానములతోగాని మిశ్రమము చేసి యిచ్చిన క్షయ, పాండు, ప్రమేహములు బలహీనత, కాస, అజీర్ణము, ఎక్కిళ్లు, గ్రహిణీరోగము మూలరోగము వీటిని సర్వరోగములను నివారించును వీర్యవృద్ధినిచేసి వీర్యస్తంభనముచేయును. మనస్సంతోషముతో నిత్యము నూరుగురు స్త్రీలను రమిం చును ఇయ్యది తారచంద్రోదయమని ప్రసిద్ధమైనది

వాతరాక్షసం (పుటయోగం)

సీ॥ రౌప్యభస్మంబును రససిందురము వంగ్రభకము లోహకాంత ముల్ క్రమముతోడ । కాంచనభస్మంబు ఘనతామ్రమును గంధకము వత్సనాభియు సమ్ముచితంబుగను ॥ సమంబులుగూర్చి ఖల్వంబునందుంచి యొప్పమీర్మంగను తిప్పతీగె । తెల్లగలిజేరు వేళ్లు వల్లము తులిశాకు వహ్నిద్రవంబుల వరుసగాను । మర్దనల్ జేసియు మహిత కుక్కుటపుటం బొనరించి చల్లార్చి దసరసదియు । ఆర్ద్రసంబులచేత తగ రెండు దినములు మర్దనమొనరించి మానితముగ । గుటికలు గావించుకొని పూటకడ్డిగె త్తనుపానములతోడ సలరగానిన । పక్షఘాతము పార్శ్వరుజ కంపవాత ముల్ పదమూడుసంధుల బలములణచి। సూతికావాతముల్ శూలరోగం బులు సొంపులణచియుచాల నింపుగాను। సర్వరోగంబులను దంతిసముద

యంబు । కోదమసింగంబు రీతిని మదమణంచి । వాతరాక్షసమను పేరు వన్నెమీర । దాల్చివిహరించునని పల్కెనీశ్వరుండు॥

టీక॥ వెండిభస్మ, రససింధూరము, అభ్రకభస్మ, లోహభస్మ, కాంతభస్మ, బంగారుభస్మ, తామ్రభస్మ, శు గంధకము, శు, నాభి, సమభాగములు ఖల్వమందుంచి, తిప్పతీగె, తెల్లగలిజేరు వేళ్ళు, అల్లము, తులసిఆకు, చిత్రమూలము, వీటిరసములచే వరుసగా మర్దనచేసి కుక్కుటపుటంవేసి చల్లారినపిదప తీసి మరల పైరసములచే రెండురోజులు మర్దించి కుప్పెలుకట్టుకుని పూటకు అడ్డిగ ఎత్తు అనుపానవిశేషములచే నిచ్చిన పక్షవాతము పార్శ్వశూల, కంపవాతము, 18 సన్నిపాతములు, సూతికావాతములు, శూలరోగములు సమస్తరోగములను ఏనుగుల మదమును సింహము అణంచు రీతి అణంచి వాతరాక్షసమను పేరుతో ప్రసిద్ధికెక్కెనని ఈశ్వరుడు పలికెను.

వాతరాక్షసం (వంటయోగం)

శ్లో॥ శుద్ధ సూతం తథాతామ్రం కాంతం చాభ్రకమేవచ । తార హేమంచ తాలం చ మౌక్తికం విద్రుమంతథా । మనశ్శిలా మాక్షికంచ సర్వత్ర సమగంధకం । పునర్నవారసేనైవ హంసపాదిరసైస్తథా । మర్దితం ఛాయయాశుష్కం వాలుకాయంత్ర కేక్షిపేత్ । పాచయేద్దశయామంచ స్వాంగశీతం సముద్ధరేత్ । గుంజామాత్రం నిహంత్యాశు అనుపానవిశేషతః । ఊరుస్తంభం వాతరక్తంగాత్ర భంగంతథైవచ । ఆమవాతంధనుర్వాతం కుబ్జవాతం తథైవచ । సంధివాతం పక్షవాతం సూతికావాతమేవచ । వాతరాక్షస నామాయం వాతరోగాన్వినాశయేత్॥

వ్యా॥ శు రసం తామ్రభస్మ, కాంతభస్మ, అభ్రకభస్మ, రజతభస్మ, సువర్ణభస్మ, శు తాళకము, ముత్యభస్మ, పగడభస్మ, శు, మణిశిల, మాక్షికభస్మ, ఇవన్నియుసమభాగములు వీటి అన్నిటితో సమానము శు గంధకము, ఇవిగలిజేరు హంసపాది రసములచే మర్దించినీడను ఎండించి వాలుకాయంత్రమందు పది ఝాములువండి స్వాంగశీతలమున తీసి అనుపానవిశేషముచే గురివిందగింజ ప్రమాణము సేవించిన ఊరుస్తంభము, వాతరక్తము, గాత్రభంగము, ఆమవాతము, ధనుర్వాతము, కుబ్జవాతము, సంధివాతము, పక్షవాతము, సూతికావాతము, సమస్త వాతరోగములు నశించును

వాతరాక్షసమ్ (పుటయోగం)

శ్లో॥ పారదంగంధ కంనాభీ అభ్రకంకాంత తామ్రకం । స్వర్ణం తారం సమంచైవ పునర్నవరసేనచ । అమృతా వహ్నితులసీ పిప్పలీ

క్వాథ కేనచ । ఏకైకం మర్దితం సమ్యగ్గిదైకం చప్పృథక్ పృథక్ । గుళి కాన్ ఛాయయా శుష్కాన్ శరావ సంపుటేక్షిపేత్ । పక్వాంలఘుపుటే నైవ స్వాంగశీతల ముద్ధరేత్ । ద్విగుంజం భక్షితం చైవ తాప జ్వరవి నాశనం।ఆమవాతం ధనుర్వాతం పక్షాఘాతంతథైవచ। ఆక్షేపకం హను స్తంభం మన్యాస్తంభం తథైవచ । సన్నిపాతం మహాఘోరం వివిధాన్విష మానపి। వాతరాక్షస కోనామ గౌరీనాథ ప్రకల్పితః॥

వ్యా॥ శు పాదరసం శు గంధకము శు నాభి అభ్రకభస్మ కాంతభస్మ తామ్రభస్మ సువర్ణభస్మ, రజతభస్మ, ఇవిసమభాగములు గ్రహించి, గలిజేరు, తిప్పతీగ, చిత్రమూలము, తులసి, పిప్పళ్ళు, వీటి కషాయముచే ప్రత్యేకముగ ఒక్కొక్కదానిచే వక్కొక రోజున బాగుగమర్దించి మాత్రలుచేసి నీడనుఎండించి మూకుళ్ళయందుంచి లఘుపుటముచె పక్వము చేసుకుని స్వాంగశీతలమున తీసుకుని రెండు గురిగింజల ప్రమాణము భక్షించిన తాపజ్వరము, ఆమవాతము ధనుర్వాతము పక్షవాతము, ఆక్షేపకవాతము, హను స్తంభము, మన్యా సంభముఘోరమైన సన్నిపాతము, సమస్తమైన విషమజ్వరములు వీటిని నశింపజేయును

వాతరాక్షసము: (వంటయోగము)

సీ॥ తామ్రవంగములోహ తారభస్మ సువర్ణనాల్గు రసంబులు నభ్రకమును । కాంతము గంధకము కఫరినేపాలంబు సమభాగంబులు గూర్చి చక్కగాను । ఖల్వంబు లోనుంచి త్రికటుక రసముల మర్దించి కుప్పెలోనమరబెట్టి । సరసంబుగానది చట్టిలోపలబెట్టి యిసుక చుట్టునుబోసి యుష్టముగను । పదహారు గడియలు పక్వంబుగా వండి దేహమను పానమును దెలసికొనుచు। అడ్డిగెత్తు ఫూటకు అమరగ నిడిన వాతరోగంబు లన్నియు వదలిపోను । శోఫలును కాసలు శూలలను సొంపునణచు వాతరాక్షస మిదియును వాడిగలదు॥

టీక॥ తామ్ర, వంగ, లోహ, రజత, సువర్ణ, వీటిభస్మలు. శు, రసము, శు. రసకర్పూరము శు,ఇంగిలీకము శు రససింధూరము అభ్రకభస్మ,కాంతభస్మ శు,గంధకము కఫరి, శు నేపాళములు, ఇవన్నియు సమభాగములు చేర్చి ఖల్వమందుంచి త్రికటుక రసముచే మర్దించి కుప్పెయందుంచి వండలోబెట్టి కుప్పెచుట్టును ఇసుకపోసి పదహారు ఘడియలు వండి తీసి తత్వమును అనుపానములను గుర్తెరిగి ఫూటకు అడ్డిగెత్తు యిచ్చిన వాతరోగంబు లన్నియు వదలి పోవును సంజాలను కాసలను శూలలను చిత్రముగా అణచును ఈవాతరాక్షసము మహావాడి గలది.

లఘువాతరాక్షసం

శ్లో॥ మృతంసూతం తథాగంధం కాంతం చాభ్రకమేవచ। తామ్ర భస్మ కృతం సమ్యఙ్మర్దయి త్వాసమాంశకం। పునర్నవాగు డూచ్యగ్ని సురసాత్ర్యూషణం తథా। ఏతేషాం స్వరసేనైవ భావయేత్త్రి దినం పృథక్। దత్వాలఘు పుటం సమ్యక్ స్వాంగశీతం సముద్ధరేత్। వాతరాక్షస నామాయం వాతరోగే ప్రయోజయేత్। తత్తద్రోగాను పానేన ద్విగుంజా మాత్రసేవనాత్। ఊరుస్తంభం వాతరక్తం గాత్ర భంగం తథైవచ। ఆమవాతం ధనుర్వాతం వేదనావాతమేవచ। పక్షాఘాతం కంపవాతం సర్వసంధిగతం తథా। సుప్తివాతం చశూలంచ ఉన్మాదంచ వినాశయేత్। తత్తద్రోగాను పానేన వాతాశీతి వినాశనః॥

వ్యా॥ రసభస్మము, గంధకం, కాంతభస్మ అభ్రకభస్మ తామ్రభస్మ ఇవన్ని యుసమభాగములు గలిజేరుతిప్పతీగ, చిత్రమూలము, తులసి, త్రికటుకములు వీటి రసములచే ప్రత్యేకముగ మూడుదినములు భావనచేసి లఘుపుటంబిడి సాంగశీతల మున తీసి అనుపాన భేదములచే యిచ్చిన ఊరుస్తంభం, వాతరక్తం, గాత్రభంగం, ఆమవాతం, ధనుర్వాతం, వాతబాధ, పక్షవాతము, కంపవాతము, సంధివాతము, సుప్తివాతము, శూల, ఉన్మాదము, వీటిని నశింపజేయును రోగానుసారములైన అను పానములచే ఎనుబదివాతములను నశింప జేయును

మహావాతరాక్షసం

శ్లో॥ హేమం రౌప్యాభ్రకం లోహం రసేంద్రం శుద్ధగంధకం। వైక్రాంతం మౌక్తికం చైవవిద్రుమం తామ్రతాలకం। శంఖచూర్ణం మృతంవంగం మాండూరం కాంతమేవచ। వత్సత్రిఫల సంయుక్తం సూతార్ధం విషసంయుతం। వాశానింబరసైః పంచభావయే చ్చపృథక్పృ థక్। చతుర్యామంచ తన్మర్ద్యం ఛాయాశుష్కంచ కారయేత్। కుక్కు టాఖ్యపుటే పక్వం సాంగశీతం విమూర్ఛయేత్। గుంజామాత్ర ప్రయో గేణ కణామధ్వాజ్య సంయుతం। ఊరుస్తంభం వాతరక్తం గాత్ర స్తంభం తథైవచ। ఆమవాతం ధనుర్వాతం సూతికావాతమేవచ। ఆధ్మానం చాగ్నిమాంద్యంచ తూనీం ప్రతితూనీమపి। వాతరాక్షస నామాయం వాతాశీతి వినాశనం॥

వ్యా॥ సువర్ణ, రజత, అభ్రక, లోహ, వీటిభస్మలు. శు, రసం, శు, గంధకం, వైక్రాంతము, ముత్యము, పగడము, తామ్రము, వీటిభస్మలు శు, తాలకము, శంఖము వంగము, మాండూరము, కాంతము, వీటిభస్మములు త్రిఫలములు, ఇవన్నియు సమభాగములు శు, నాభి ½ భా। వీటినన్నిటిని, అడ్డసరము, వేపచెక్క, వీట్లరసములచే ప్రత్యేకముగ అయిదు సారులు భావనచేసి నాలుగు ఝాములు మర్దించి నీడను ఎండించి కుక్కుట పుటంబిడి సాంగశీతలమున తీసి చూర్ణించి గుంజాప్రమాణము పిప్పళ్లు, తేనె, నెయ్యి, అనుపానము తోయిచ్చిన ఊరుస్తంభము, వాతరక్తము, గాత్రస్తంభము, కంపవాతము, ధనుర్వాతము, సూతికావాతము, కడుపుఉబ్బరం, అగ్నిమాంద్యము, తూని, ప్రతితూని ఎనబది వాతములను నశింపజేయును ।

మహావాతరాక్షసం

(ప్రకారాంతరం)

శ్లో॥ తామ్రం విద్రుమ మభ్రకాంతరజతం వైక్రాంత హేమాక్షికం । వైడూర్యాయసభస్మ నీమృతరసం హేమంచ వహ్నిం సమం । సర్వాంహంస పదీద్రవై స్త్రిదివసంపిష్ట్వా శరావైరిదం । కుర్యాత్పూసత్కుత్ర పుటం నిహంతి మరుతో వాతాసురోయంరసః॥

వ్యా॥ తామ్రము, పగడ, అభ్రక, కాంత, రజత, వైక్రాంత, హేమమాక్షిక, వైడూర్య, లోహ, రస, సువర్ణ, వీటి భస్మములు చిత్రమూలము వీటిని సమభాగములుగా ఖల్వమందుంచి హంసపాదిరసముచే మూడురోజులు మర్దించి మూకుళ్ళయందుంచి సూక్ష్మ పుటమువేసి ఉపయోగించిన సమస్త వాతవ్యాధులను హరించును. ఇది వాతాసురం (వాతరాక్షసము) అనబడును

సువర్ణవాతరాక్షసం

శ్లో॥ స్వర్ణం నాగం వంగలోహం తామ్రం కాంతంచ తారకం । రసభస్మం గంధకంచనాభీసేపాల మాక్షికం । కఫరీ మైలతుత్థంచవరాటం శంఖభస్మకం । టంకణం దరదం చైవ తాలకంచ మనశ్శిలా । కృష్ణాభ్రకం సమంచైవ ఖల్వమధ్యే వినిక్షిపేత్ । కటుభద్రరసేనైవ లవంగ క్వాథకేనచ । చిత్రమూలరసేనైచ మర్దయేద్వటకాన్ కురు । కాచకుప్యాం వినిక్షిప్యవాలుకా యంత్రయోగతః । మందాగ్నినా ద్వియామంచ పాచయేత్స్వాంగశీతలం । ద్విగుంజం మాక్షికేణైవ ఖాదేద్వాతవినాశనం । స్నాయువాతం పిత్తవాతం సూతికావాతమేవచ ।

పక్షాఘాతార్దితానాహం కంపవాతం చనాశయేత్ । ఊరుంజానుం కటీం సంధీన్ మూత్రపిండౌతథాగతం । అశీతివాతజాన్ రోగా న్నాశయేన్నాత్ర సంశయ. । వాతరాక్షస నామాయం సువర్ణ పదపూర్వకం॥

వ్యా॥ సువర్ణభస్మ, సీసభస్మ, వంగభస్మ, లోహభస్మ, తామ్రభస్మ, కాంత భస్మ, రజతభస్మ, రసభస్మ, శు గంధకం, శు నాభి, శు నేపాళములు, హేమ మాక్షికభస్మ, శు. కపరి, శు మైలతుత్థం, గవ్వభస్మ, శంఖభస్మ, శు టంకణం, శు ఇంగిలీకం, శు తాలకం, శు మణిశిల, కృష్ణాభ్రకభస్మ, ఇవన్నియు సమభాగములు ఖల్వమందుంచి, అల్లము, లవంగములు, చిత్రమూలము, వీటి రసములచే మర్దించి మాత్రలుచేసి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు మందాగ్నిచే రెండుఝాములు వండి సాంగశీతలమునతీసి రెండు గురివిందగింజల ప్రమాణము తేనెతో తినిన స్నాయువాతము, పైత్యవాతము, సూతికావాతము, పక్షవాతము, అర్దితవాతము, ఆనాహవాతము, కంపవాతము, వీటిని తోడలు, మోకాళ్లు, కటీ ప్రదేశము, సంధులు, మూత్రపిండములు, వీటిని పొందిన వాతమును, ఎనుబది వాత రోగములను నిస్సందేహముగ నశింపజేయును.

రత్న వాతరాక్షసం

శ్లో॥ రసకం గంధకం వజ్రం కాంతం లోహంచ తామ్రికం । అభ్రికం దరదం తాలం నాగం వంగంచహాటకం । రౌప్యంచైవ వైక్రాంతం రాజావర్తంచ మౌక్తికం । విద్రుమం విషతార్ప్యంచ సర్వం ఖల్వే వినిక్షిపేత్ । సూర్యావర్త్యాయస్య పయసా కృష్ణోన్మత్తరసేనచ । చిత్రమూలరసేనైవ త్రివారంచ పృథక్పృధక్ । సప్తధావ్యోషనిర్గుండ్యా భావయేద్వాతరాక్షసం । శ్లేష్మాదౌ కేత్రి కటుకైర్వల్ల మాత్రం ప్రయోజయేత్ । త్రయోదశ సన్నిపాతానష్టజ్వర నివారణం । అపస్మారం ధనుర్వాతం విద్రధింరక్త గుల్మజిత్ । ఆనాహం మూత్రకృచ్ఛ్రంచ సర్వవాతగదానపి । వాతరాక్షస నామాయం ప్రసిద్ధం రత్నపూర్వకం॥

వ్యా॥ రసభస్మ, గంధకం, వజ్రభస్మ, కాంతభస్మ, లోహభస్మ, తామ్రభస్మ, అభ్రకభస్మ, శు ఇంగిలీకం, శు తాలకం, సీసభస్మ, వంగభస్మ, బంగారుభస్మ, రజతభస్మ, వైక్రాంతభస్మ, రాజావర్తభస్మ, ముత్యపుభస్మ, పగడభస్మ, శు నాభి,

పచ్చలభస్మ, ఇవన్నియు సమభాగములు ఖల్వమందుంచి జిల్లేడుపాలచేతను, నల్ల ఉమ్మెత్తరసముచేతను, చిత్రమూలరసముచేతను, ప్రత్యేకముగ మూడు సారులును, శొంఠి, పిప్పళ్లు, మిరియాల కషాయముచే, ఏడుసారులును భావనచేయవలెను శ్లేష్మ ప్రదేశమందు త్రికటురసముచే వల్లప్రమాణము యివ్వవలెను త్రయోదశ, సన్నిపాతములను, అష్టజ్వరములను, అపస్మారము, ధనుర్వాతము, విద్రధి, రక్తగుల్మము, కడుపుఉబ్బరము, మూత్రకృచ్ఛ్రము, సర్వవాతవ్యాధులను, జయించును, రత్నవాతరాక్షసమని ప్రసిద్ధమైనది

పాషాణ వాతరాక్షసము

శ్లో॥ రసభస్మం అభ్రకంచలోహంతామ్రంచ హింగులం। సువర్ణం నాగవంగంచ ఉల్లిపాషాణ టంకణం। తుత్థద్వయం శుద్ధ నాభిర్మాక్షి క్విమలతాలకం। నవాసారం మనశ్శిలా హింగు స్ఫటికసంయుతం। సర్వంసమం వినిక్షిప్య వహ్నిమూల రసేనచ। కటుత్రయరసేనైవ అజమోదాలవంగకై। రక్కిసస్య రసేనైవ మర్దయేద్ద్విదినం పృథక్। వటకాన్కారయేచ్ఛుష్కాన్ వజ్రమూషాంతరేక్షిపేత్। ద్వియామ మందవాలుకాయంత్రేపాచయేత్స్వాంగశీతలం। ఆర్ద్రికస్యచ నిర్గుండిల శునస్వరసేనచ। త్రిదినం మర్దితంచైవ అనుపాన విశేషతః। ఖాదయేదతి శీఘ్రంచ వాతాశీతి వినాశనం। వాతరాక్షసనామాయం వాణీనాథ ప్రకల్పితం॥

వ్యా॥ రసభస్మ, అభ్రకభస్మ, లోహభస్మ, తామ్రభస్మ, శు, ఇంగిలీకం సువర్ణం, నాగం, వంగం, వీటిభస్మములు శు, ఉల్లిపాషాణం, శు, వెలిగారం, శు, రైలతుత్థం, శు పాలతుత్థం, శు నాభి మాక్షికభస్మ, విమలభస్మ, శు, తాలకం శు,నవానారం శు మణిశిల, శు ఇంగువ, శు పటిక, అన్నియుసమ భాగములుగ, ఖల్వమందుంచి, చిత్రమూలము, త్రికటుకములు, వాము, లవంగములు, బలురక్కసి, వీట్ల రసములచే ప్రత్యేకముగ రెండేసిరోజులు మర్దించి మాత్రలుచేసి ఎండించి వజ్రమూస యందుంచి వాలుకా యంత్రమందు రెండుఝాములు వండి స్వాంగశీతలమున తీసి అల్లము, వావిలి, వెల్లుల్లి వీటిరసముచే మూడురోజులు మర్దించి అనుపాన విశేషముచే పుచ్చుకనిన ఎనుబదివాతములను అతిశీఘ్రముగా నశింపజేయును ఈవాతరాక్షసము వాణీనాథునిచే కల్పింప బడియె

కఫరికల్పమ్

కఫరీం మర్దయేత్ క్షీరైశ్చ తురశీతి యామకం।

అనంతరం దివారాత్రం మర్దనే నామృతం భవేత్ । మాషమాత్రం సానుపానం జ్వరం హంతిదినార్ధతః॥

వ్యా॥ శు కఫరిని ఖల్వమందుంచి 84 ఝాములు ఎడతెగక రాత్రింపగళ్ళు ఆవుపాలతో మర్దించిన అమృతే తుల్యంబగును పిదపమాష ప్రమాణము అనుపాన విశేషములతో యిచ్చిన అర్ధదినములో జ్వరము హరించును

కఫరీ యోగము (ప్రకారాంతరము)

శ్లో॥ కఫరీం శోధితాం కృత్వా సమగంధక మిశ్రితం । అజా క్షీరేణ సంమర్ద్యం హ్యష్టా శీతిక యామకం । గవాంక్షీరేణ దాతవ్యం జ్వరమాంద్యాది రోగకం । శమయేద్ఘటి కార్ధేన దేవానామమృతం యథా॥

వ్యా॥ శుకఫరి, శుగంధను, ఇవి సమభాగములు ఖల్వమందుంచి మేకపాలచే 88 ఝాములు మర్దించి ఆవుపాలతో యిచ్చిన, జ్వరము, అగ్నిమాంద్యము, మొదలగు వ్యాధులను అర్ధ ఘడియకాలములో శమింపజేయును దేవతలకువలె అమృత తుల్యంబగును

పురాణజ్వరములకు మాలినీవసంతం

శ్లో॥ రసకయుగలభాగం వేల్లజంచైకభాగం ద్వితయమపి ఖల్వే మర్దయేత్ శ్లక్ష్ణకేన । భవతిజ్వరవిముక్తో నింబనీరేణ తావత్ జ్వరహర మథకుర్యాన్మాలినీప్రాగ్వసంతం । జీర్ణజ్వరే ధాతుగతే తిసారేరక్తాన్వితే రక్తగవిట్ స్వరూపే । జ్వరేస్థిగే మాంసగతే పురాణే వల్లద్వయం దుగ్ధమతీవ పథ్యం॥

వ్యా॥ శు కఫరి, 2 భా మిరియాలు, 1 భా ఈ రెండింటిని ఖల్వమందుంచి మెత్తగా వేపచెక్క కషాయముచే మర్దించి జ్వరహర అనుపానములతో జ్వరము, జీర్ణజ్వరము, ధాతుగతజ్వరము, అతిసారము, రక్తాతిసారము, మలాతిసారము, అస్థిగత జ్వరము, మాంసగతజ్వరము, పురాణజ్వరము, వీటియందు రెండువల్లముల ప్రమాణముయివ్వవలయును పాలు మిక్కిలియివ్వవలయును ఇది మాలినీవసంత మనబడును

మహాలక్ష్మీ విలాసరసం

శ్లో॥ సువర్ణం రజతం తామ్రం తీక్ష్ణలోహాభ్రకం యుతం ।

నాగ వంగ ప్రవాలంచ మౌక్తికం కృష్ణకాంతకం । రసవైక్రాంత సంయుక్తం తత్సర్వం శుద్ధభస్మకం । సమభాగా నితత్సర్వం ఖల్వమధ్యేవినిక్షిపేత్ ॥ త్రికటుక్వాథ సంమర్ద్యం లవంగక్వాథకేనచ । భావితం శోషితం చూర్ణం గుంజాద్వయ ప్రమాణకం । త్రికటోశ్చూర్ణ సంమిశ్రం సేవితం రాజయక్ష్మణి । సర్వమేహాన్ ప్రణాన్ ఘోరాన్ శ్వాసకాసక్షయంహరేత్ । దృఢలింగం బలం పుష్టిం ఆయుష్యం కాంతివర్ధనం । రసం లక్ష్మీవిలాసాఖ్యం సర్వరోగాన్ వినాశయేత్॥

వ్యా॥ బంగారము, వెండి, తామ్రము, ఖడ్గలోహము, అభ్రకము, సీసము, వంగము, ప్రవాళము, ముత్యములు, మండూరము, కాంతము, రసము, వైక్రాంతము శుద్ధపైనవీటియొక్క భస్మములను సమభాగములు ఖల్వమందుంచి త్రికటు కషాయము చేతను లవంగకషాయము చేతను మర్దించి భావనచేసి ఎండించి ఆచూర్ణమును రెండు గురిగింజలప్రమాణము త్రికటుచూర్ణముతో కలిపి సేవించిన రాజయక్ష్మ, సమస్త మేహములు, ఘోరమైనవ్రణములు, శ్వాస, కాస, కృశించుట, వీటిని హరించును. లింగదార్ఢ్యము, బలము, శరీరపుష్టి, ఆయువు, కాంతి వీటిని వృద్ధిపొందించును ఈ లక్ష్మీవిలాసరసము సర్వరోగములను నశింపజేయును.

మహాలక్ష్మీవిలాసరసం (పుటయోగం)

శ్లో॥ సువర్ణతారాభ్రక తామ్ర వంగత్రిలోహనాగామృతమౌక్తికాని । ఏతత్సమం యోజ్యరసస్య భస్మఖల్వే కృతంస్యాత్కృత కజ్జలీకం। సుమర్దయే న్మాక్షికసంప్రయుక్తం తచ్ఛోషయే ద్విత్రిదినంచఘర్మే । తత్కల్కమూషోదరమధ్య గామియత్నా త్కృతంతార్క్ష్యపుటేనపక్వం । యామాష్టకం పాపకమర్దితంచ లక్ష్మీవిలాసోరసరాజపమః । క్షయంత్రిదోషప్రభవంచ పాండుంసకామిలా సర్వసమీరణంచ । శోషప్రతిశ్యాయ వినష్టవీర్యం మూలామయం చైవసశూలకుష్ఠం । ప్రమేహానగ్నిమాంద్యం సన్నిపాతం శ్వాసంచకాసంచహరే త్ప్రయుక్తం ॥ తారుణ్య లక్ష్మీప్రతిబోధనాయ శ్రీమద్విలాసో రసరాజపమః॥

వ్యా॥ బంగారభస్మ, వెండిభస్మ, అభ్రకభస్మ, తామ్రభస్మ, వంగభస్మ, ఖడ్గలోహభస్మ, మండూరభస్మ, కాంతభస్మ, సీసభస్మ, శు నాభి, ముత్య భస్మ, ఇవన్నియు సమభాగములు వీటిఅన్నిటితో సమానము, రసభస్మ, ఇవిఖల్వమందుంచు తుని కజ్జలిచేసి తేనెవేసి బాగుగనూరి పిదప 2-3 రోజులు ఎండయందు ఎండించి

మూసయందుంచి తార్ష్యపుటముచే పక్వముచేసుకొని చిత్రమూలరసముచే 8 ఝామలు మర్దించుకొని సేవించిన త్రిదోషములవలన పుట్టినక్షయ, పాండు, కామిర్ల, సమస్తవాతవ్యాధులు, నంజు, జలుబు, ఇంద్రియనష్టము, మూలవ్యాధి, శూల, పుష్టుప్రమేహములు, అగ్నిమాంద్యము, సన్నిపాతము, శ్వాస, కాస, వీటిని హరించును

మహాలక్ష్మీ విలాసరసం

(వంటయోగం)

సీ॥ మరితంబులగు వెండి కనక కాంతము యినుము తగ హేమ మాక్షిక దరదములను । సరిగూర్చినంతటి పాదరసమేసి తద్రసతుల్య గంధకము యొసగి । తిప్పతీగెను యేడు దినములు మర్దించి పోకమన్నులిచ్చిన కుప్పెలోబోసి । వాలుకాయంత్రాన యెనిమిది ఝాములు వండి చల్లారిన యౌషధము దీసి । అల్లపురసముచే కుప్పెలుగావించి అనుపానములచేత అడ్డిగెత్తు సేవజేయంగవలయు లక్ష్మీవిలాస । రసమవిలకఫపిత్తరాజయక్ష్మార్శశ్లేష । పాండుకామిలగుల్మ పవనశీత సంతతతాప జ్వరముల శాంతిపరచు॥

టీక॥ వెండిభస్మ, 1 భా, బంగారభస్మ, 1 భా, కాంతభస్మ, 1 భా, లోహభస్మ, 1 భా, హేమమాక్షికభస్మ, 1 భా, శు ఇంగిలీకము 1 భా, శు రసము 6 భా, శు గంధకము 6 భా, ఇవి తిప్పతీగరసముచే ఏడు దినములు మర్దించి చీలమన్నులిచ్చిన కుప్పెయందుపోసి వాలుకాయంత్రమందు 8 ఝాములు వండి చల్లారినపిదప ఔషధమునుతీసి అల్లపురసముచే మారి కుప్పెలు కట్టుకొని అనుపానభేదములచే అడ్డిగెత్తు సేవించిన ఈ లక్ష్మీవిలాసరసము వాతవ్యాధులు శ్లేష్మవ్యాధులు, పైత్యవ్యాధులు రాజయక్ష్మ, మూలవ్యాధి, నంజు, పాండువు, కామిర్ల, గుల్మము, వాతజ్వరము, శీతజ్వరము, సంతతజ్వరము, తాపజ్వరము, వీటిని శాంతింపజేయును.

క్రమవృద్ధి మహాలక్ష్మీ విలాసరసం

శ్లో॥ హేమభస్మంచ భాగైకం రౌప్యభస్మం ద్విభాగికం శుల్బభస్మం త్రయోభాగం కాంతభస్మం చతుర్థకం । పంచమంతీక్ష్ణభస్మంచ షష్ఠంమాండూర భస్మకం । నిశ్చంద్రభ్రామ కస్యైవ భస్మ

సప్తమ భాగకం । అష్టమం వంగభస్మంచ నవమం నాగభస్మకం । దశమం మౌక్తికంచైవ మేకాదశం ప్రవాలకం । సర్వైస్సమం హింగులోత్థ రససిందూరమిశ్రితం । మర్దయేద్భావ యేద్ద్రివ్యం భావనా జాజిపత్రకం । త్రికటు త్రిఫలాచైవ చాతుర్జాతంచ కుంకుమం । మృగనాభిరసం భావ్యం సప్తాహంచ భిషగ్వరైః । మాషమాత్ర ప్రయోగేణ సితాజ్యమధుసంయుతం । రాజరోగం నిహంత్యాశుక్షయపాండు వినాశనం । ద్వంద్వజం మూర్ఛరోగంచ శ్వాసకాసంచ కామలాం । తాపజ్వరంచ గుల్మంచ సర్వశూలంచ నాశయేత్ । ఉన్మాదంచ మతిభ్రంశమజీర్ణకమరోచకం । ప్రమేహాం వింశతించైవ నపుంసత్వం జ్వరంజయేత్ । మందాగ్నిం కుష్ఠరోగంచ మూలరోగం భగందరం । వాతశూలహరం వృష్యమత్యంత మతిదీపనం । తుష్టిపుష్టికరం బల్యం కఫవాతవినాశనం । అసాధ్య రోగనాశంచ మహాలక్ష్మీ విరాజితం ॥

వ్యా॥ బంగారుభస్మ, 1 భా వెండిభస్మ 2 భా. తామ్రభస్మ, 3 భా, కాంతభస్మ, 4 భా లోహభస్మ, 5 భా మాండూరభస్మ, 6 భా అభ్రకభస్మ, 7 భా వంగభస్మ, 8 భా సీసభస్మ, 9 భా ముత్యభస్మ, 10 భా పగడభస్మ, 11 భా వీటికి అన్నిటికి సమానము ఇంగిలీకములో నుండి తీసిన రసముచే వండిన రససిందూరము వీటినన్నిటిని జాపత్రి, త్రికటుకములు, త్రిఫలములు, దాల్చినచెక్క, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, కుంకుమపువ్వు, వీటిచేతను కస్తూరిచేతను ఏడురోజులు మర్దించిభావనజేసి మాషప్రమాణము, పంచదార, నెయ్యి, తేనె, తోయిచ్చిన రాజయక్ష్మ క్షీణించుట, పాండువు, ద్వంద్వజ మూర్ఛరోగము, శ్వాస, కాస, కామెర్లు, తాపజ్వరము, గుల్మము, సమస్తశూలలు, ఉన్మాదము, మతిభ్రంశము, అజీర్ణము, అరోచకము, వింశతి ప్రమేహములు, నపుంసకత్వము, జ్వరము, అగ్నిమాంద్యము, కుష్ఠరోగము, మూలశంక, భగందరము, వాతశూల, వీటిని హరించును మిక్కిలి వీర్యవృద్ధి అగ్నిదీప్తి, మనస్సంతోషము, శరీరపుష్టి, బలము, వీటినిచేయును కఫవ్యాధులు, వాతవ్యాధులు, సర్వరోగములను నశింపజేయును

వంగాదియోగం

శ్లో॥ మారితంత్రపు సంసీసం హారిణశ్శృంగ మాకులం । కార్పాసనా కులీత్రకం మాహిషంచ ప్రమేహజిత్ ॥

వ్యా॥ వంగభస్మ, సీసభస్మ, గుప్పికొమ్ముభస్మ, ప్రత్తివిత్తులు, తంగేడువిత్తులు, వీటిని సమభాగములు నూరి బర్రె మజ్జిగతో పుచ్చుకొనిన ప్రమేహములను నశింపజేయును.

సుధానిధిరసం

శ్లో॥ గంధకం పారదం చాభ్రమేలాగ్రంధిక కేసరం । సమభాగయుతం ఖల్వేజీరకేణచ మర్దితం । కాచకుప్యాం నివేశ్యాథ ద్వియామంతు తుషాగ్నినా । సాంగశీతల ముద్ధృత్య ద్విగుంజం భక్షయేత్సదా । శర్కరామధు సంయుక్తం సర్వపైత్యవికారనుత్॥

వ్యా॥ శు గంధకము, శురసము, అభ్రకభస్మ, ఏలకులు, గ్రంధితగరము, నాగకేసరములు, ఇవిసమభాగములు ఖల్వంబందుంచి జీలకర్ర రసముచే మర్దించి కాచకుప్పెయందుంచి ఊకుక నిప్పులో రెండు ఝాములు వండుకుని సాంగ శీతలమున తీసి రెండు గురిగింజల ప్రమాణము పంచదార, తేనెవీటితో సేవించిన సమస్త పైత్యవ్యాధులను పోగొట్టును.

మహాతాలేశ్వరరసము

శ్లో॥ తాలంతాప్యం శిలా సూతం శుద్ధం సైంధవ టంకణం । సమాంశం చూర్ణయేత్ ఖల్వేసూతా ద్విగుణ గంధకం । గంధతుల్యం మృతం తామ్రంజం బీజపూరద్రవేన పంచకం । మర్దయేంపత్ష్యిపుటైః పాచ్యం భూధరే సంపుటోదరే । పుటేపుటే ద్రవైర్మర్ద్యం సర్వమేతచ్ఛ షట్పలం । ద్విపలం మారితం తామ్రం లోహభస్మ చతుపలం । జంబీరామ్లేన తత్సర్వం దినం మర్ద్యంపు టేల్లఘు । త్రింశదంశే విషంచాస్య క్షిప్త్వా సర్వం విచూర్ణయేత్ । మాహిషాజ్యేన సంమిశ్రం నిష్కార్ధం భక్షయేత్సదా । మధ్వాజ్యైర్వాకుచీ చూర్ణం కర్షమాత్రం లిహేదను। సర్వకుష్ఠాన్ని హంత్యాశు మహాతాలేశ్వరోరసః॥

వ్యా॥ శు, తాళకము, స్వర్ణమాక్షికభస్మ, శు, మణిశిల, శు, రసము, సైంధవలవణము, పొ, వెలిగారము, ఇవి సమభాగము, శుగంధకము 2 భా, తామ్రభస్మ 2 భా, ఇవి నిమ్మకాయ రసముచె అయిదురోజులు మర్దించి శరావసంపుటమందుంచి భూధర యంత్రమందు పుటమువేసుకొన వలయును తీసి మరల నిమ్మకాయల రసముచే నూరి మరల పుటము వేసుకొన వలయును ఇట్లు ఆరుసార్లు పుటము వేసుకొనవలయును పిదప ఔషధము 2 పలములు గ్రహించి తామ్రభస్మ 2 పలములు, లోహభస్మ 4 పలములు ఇవన్నియు నిమ్మకాయ రసముచే ఒకరోజు మర్దించి లఘుపుటము వేసితీసి ఈమందునకు 30 వ వంతు శునాభి కలుపుకొని నూరుకొని అర్ధనిష్క ప్రమాణము బర్రె వెన్నతో పుచ్చుకొని వాకుచి చూర్ణము కర్ష ప్రమాణము, తేనె, నెయ్యి, వీటితో

వెంటనే ప్రచ్ఛన్నమగు జలయును ఇట్లు చేసిన ఈ మహాతా ళేశ్వరరసము, సమస్త దుష్టు వ్యాధులను వెంటనే నశింపజేయును

ఛర్దులకు పూర్ణచంద్రోదయరసం

శ్లో॥ తుల్యంతుల్యం రసంగంధం ఖల్వామధ్యే వినిక్షిపేత్ । కపిత్థ మూలసారేణ మర్ద్యంతంచదినత్రయం । వటకాన్ ఛాయయాశుష్కాన్ భాండమధ్యే వినిక్షిపేత్ । కాచకుప్యాం వినిక్షిప్య వాలుకాభిః ప్రపూరయేత్ । దీపాగ్నౌచ ద్వియామద్వయం స్వాంగశీతం సముద్ధరేత్ । కపిత్థమూల సారేణ త్రిదినం మర్దయేత్ క్రమాత్ । బల్వామూల కషాయేణ మర్దయేత్త్రిదినంపున. । చాతుర్జాతక కర్పూర లవంగ కుసుమాన్వితం। సర్వం రససమంచైవ మేలయిత్వాథ చూర్ణకం । లాజచూర్ణం సితామిశ్రం మధునాసహ సేవయేత్ । వల్లద్వయమిదం సూతం వమనస్తంభనంతథా । కాసాదిపంచ ఛర్దీనాం వ్యారుచేర్నాశకస్తథా । హృద్రోగంస్వరభంగంచ మందాగ్నించ నివారయేత్ । పూర్ణచంద్రోదయో నామనిర్మితశ్శూల పాణినా॥

వ్యా॥ శు రసము, శు. గంధకము, ఇవి సమభాగములు ఖల్వమందుంచి వెలగ వేళ్ళరసముచే మూడురోజులు మర్దించి మాత్రలుచేసి నీడను ఎండించి కాచకుప్పె యందుంచి కుండయందిడి ఇసుకచేనింప దీపాగ్నియందు 12 ఝామయులువండి స్వాంగశీతలమునతీసి వెలగవేళ్ళ రసముచేతను, మారేడువేళ్ళ రసముచేతను, మూడేసిరోజులు మర్దించి చాతుర్జాతకములు, పచ్చకర్పూరము, లవంగములు, వీటిని రసముతో సమానముకలిపి వల్లప్రమాణము, పేలపిండి, పంచదార, తేనె వీటితోసేవించిన వాంతిని కట్టును అయిదుకాసలు, అయిదుఛర్దులు, అరుచి, హృద్రోగము, స్వరభంగము, అగ్నిమాంద్యము, వీటిని నశింపజేయును ఈ పూర్ణచంద్రోదయము, శూలపాణిచే నిర్మింపబడెను.

విద్యాధరరసమ్

శ్లో॥ గంధకం తాలకం తాప్యం మృతతామ్రం మనశ్శిలాం । శుద్ధసూతం చతుల్యాంశంమర్దయేద్భావయేద్దినం । పిప్పల్యాస్తు కషాయేణ వజ్రక్షీరేణ భావయేత్ । నిష్కార్ధం భక్షయేత్ క్షౌద్రైః గుల్మ ప్లీహాదికం జయేత్ । రసోవిద్యాధరో నామగోమూత్రంచపిబేదను॥

వ్యా॥ శు గంధకము, శు, తాళకము, మాక్షికభస్మ, తామ్రభస్మ, శుమణిశిల, శు రసము, ఇవి సమభాగములు గ్రహించి నూరుకుని, పిప్పళ్ల కషాయముచేతను, జెముడుపాలచేతను, ఒక్కొక్కదినము భావనచేసుకుని అర్ధనిష్క ప్రమాణము తేనెతో సేవించి గోమూత్రమును త్రాగినయెడల, గుల్మము, ప్లీహవ్యాధి మొదలగు వాటిని నశింపజేయును, ఇది విద్యాధరరస, మనబడును,

రసభూపతి

శ్లో॥ రసగంధామృతం తుల్యం తీక్ష్ణమాదుం బరం సమం । హంసపాదిద్రవైః ఖల్వేమర్దితం దివసత్రయం । కాచకుప్యాం నివేశ్యాథ లేపయే ద్మృత్స్నమృత్తికాం । వాలుకాయంత్ర కేటీప్వాశనైః ర్మృద్వగ్నినాపచేత్ । ద్వివడ్యామం సముద్ధృత్యేచూర్ణ యేన్మాషమాత్రకం । ఆర్ద్రికస్యాను పానేన సర్వాశోఫం నిహంతిచ । రసోహ్యగ్నికుమారాఖ్యో యోగోయం రసభూపతి.॥

వ్యా॥ శు రసము, శు గంధకము, శు. నాభి, ఖడ్గలోహభస్మ, తామ్రభస్మ, ఇవి సమభాగములు ఖల్వమందుంచి హంసపాదిరసముచే మూడురోజులు మర్దించి కాచకుప్పెయందుంచి మట్టిగుడ్డలచే పైనచుట్టి వాలుకాయంత్రమందుంచి మెల్లిగా మృద్వగ్నిచే 12 ఝాములు వండితీసి చూర్ణించి అల్లపురసముతో మాష ప్రమాణము సేవించిన అన్నివిధములైన నంజులను హరించును, ఇది అగ్నికుమారాఖ్యమనియు రస భూపతియనియు చెప్పబడును

త్రినేత్రరసం

శ్లో॥ టంకణం హాటణం శృంగం స్వర్ణం శుల్బం మృతం రసం । దినైకమార్ద్రి కద్రావైర్మర్ద్యం రుధ్వాపుటేపచేత్ । త్రినేత్రాఖ్య రస స్యైకం మాషం మధ్వాజ్య కైర్లిహేత్ । సైంధవం జీరకంహింగు మధ్వాజ్యాభ్యాం లిహేదను । వ క్తిశూలహరః ఖ్యాతో మాసమాత్రాన్న సంశయః ॥

వ్యా॥ పొంగలిగారము, జింకకొమ్ముభస్మ, సువర్ణభస్మ, తామ్రభస్మ, రసభస్మ, ఇవి సమభాగములు, అల్లపురసముచే ఒకరోజు మర్దించి మూషల్లో యందుంచి సంధి బంధనముచేసి పుటమువేసికొని ఈ త్రినేత్రాఖ్యరసమును, ఒకమాష ప్రమాణము, తేనె, నెయ్యి, వీటితో పుచ్చుకుని, సైంధవలవణము, జీలకర్ర, ఇంగువ, ఇవి తేనె, నెయ్యి, వీటితో వెంటనే పుచ్చుకొనవలయును, ఇట్లుచేసిన ఒకమాసము రోజులకు పరిణామ శూలను తప్పక నశింపజేయును

స్వచ్ఛన్నం (స్వచ్ఛంద భైరవ రసం)

శ్లో॥ సమభాగంచ సంగ్రాహ్యం పారదామృతగంధకం । జాతీ ఫలంచ భాగార్ధం దత్వాకుర్యాచ్చ కజ్జలీం । సర్వార్ధం మాగధీ చూర్ణం మర్దయిత్వా నిధాపయేత్ । గుంజాద్వయంత్రయం వాపి నాగవల్లీ రసేనచ । ఆర్ద్రికస్యర సేనాపి ద్రోణపుష్పీర సేనవా । శీత జ్వరే సన్నిపాతే విషూచ్యాం విషమజ్వరే । పీనసేచ ప్రతిశ్యాయే జ్వరే జీర్ణేతథైవచ । మందాగ్నౌ వమనేచైవ శిరో రోగేచదారుణే। ప్రయో న్యోభిష జాసమ్య గ్రరస్స్వచ్ఛంద భైరవః ॥

వ్యా॥ శు రసము, 1 భా శు నాభి, 1 భా శు గంధకము, 1 బా. జాజికా యలు ½ భా పిప్పలి చూర్ణము 1¾ భా మొదట రసగంధకములను కజ్జలిచేసి పిదప మిగతా చూర్ణములను కలుపుమని 2 లేక 3 గురువిందగింజల ప్రమాణము తమల పాకులరసముతోగాని అల్లపురసముతోగాని తుమ్మిపువ్వుల రసముతోగాని శీతజ్వ రము, సన్నిపాతము, విషూచి, విషమజ్వరము, పీనసము, జలుబు, జ్వరము, అజీర్ణము, అగ్నిమాంద్యము, వాంతి, శిరోరోగము, వీటి యందు యివ్వవలెను

మహాచంద్ర కలారసం

శ్లో॥ ప్రత్యేకం తోలమానేన సూతకాంతాభ్ర భస్మకం । సమం సమం గంధకంచ కృత్వాకజ్జ లికాంతథా । ముస్తామాలతి దూర్వాభిః కేతకీస్తనవారిణా । సహదేవ్యాః కుమార్యాశ్చ పర్పటస్యన వారిణా । మృణాలస్య శతావర్యాః శతావర్యా రసేనచ । భావయిత్వా ప్రయ త్నేన దివసేదివసే పృథక్ । తిక్తపేద్గుడూచికా సత్వం పర్పటోశీరమా గధీ । శ్రీగంధం శారిబైతేషాం సమాంశం సూక్ష్మచూర్ణితం । ద్రా క్షాదిక కషాయేణ సప్తధా పరిభావయేత్ । ఛాయాయాం పరిశోష్యాథ వట్యః కార్యాశ్చణోపమాః।అయం చంద్రకలానామ రసేంద్రః పరికీర్తితః సర్వపైత్య గదధ్వంసీ వాతపైత్య గదాపహః । అంతర్బాహ్య మహాదా హావిధ్వంసోయం మహారసః । గ్రీష్మకాలే శరత్కాలే విశేషేణ ప్రశస్య తే । కురుతేనాగ్ని మాంద్యంచ మహాతాపజ్వరం హరేత్ । శోషం

మూర్ఛాం హరత్యాశు స్త్రీణాం రక్తమహా స్రవం । ఊర్ధ్వాధో రక్తపిత్తంచ రక్తవాంతిం విశేషతః । మూత్రకృచ్ఛ్రాణి సర్వాణి నాశయేన్నాత్రసంశయః॥

వ్యా॥ శు రసము, కాంతభస్మ, అభ్రకభస్మ, శు గంధకము, ఇవి సమభాగములు గ్రహించి మెత్తగనూరి, తుంగగడ్డలు, మాలతీపుష్పములు, గరికవేళ్లు, నేలగలిచున్నలు, సహదేవి, కలబంద, పర్పాటకము, తామరతూండ్లు, సదాప, పిల్లిపీచర, వీటిరసములచే వక్కొక్కరోజు భావనచేసి, తిప్పసత్తు, పర్పాటకము, వట్టివేళ్ళు, పిప్పళ్లు, చందనము, సుగంధిపాల, వీటియొక్క చూర్ణము వక్కొక్కభాగము కలిపి మెత్తగనూరుకుని ద్రాక్ష మొదలగు వాటి కషాయముచే ఏడుసారులు భావన చేసుకొనినీడను ఆరనిచ్చి సెనగలంత మాత్రలుచేసుకొనవలయును ఇది చంద్రకలా రస, మనబడును ఇది సమస్త పైత్యవ్యాధులను, వాతపైత్యవ్యాధులను, అంతర్దాహము బాహ్యదాహము, మహాతాపజ్వరము, శోష, మూర్ఛ, స్త్రీలయొక్క రక్తస్రావము, ఊర్ధ్వరక్తపిత్తము, అధోరక్తపిత్తము, రక్తవమనము, మూత్రకృచ్ఛ్రము, వీటిని నశింపజేయును, గ్రీష్మకాలమందును, శరత్కాలమందును మిక్కిలి ప్రశస్తము, అగ్నిమాంద్యమును చేయదు

శూలగజకేసరీ రసం

శ్లో॥ శుద్ధ సూతం ద్విధాగంధం యామైకం మర్దయేద్దృఢం । ద్వయోస్తుల్యే శుద్ధతామ్ర సంపుటే తన్నిరోధయేత్ । ఊర్ధ్వాధోగంధకందత్వా మృద్భాండే ధారయేద్భిషక్ । తతోగజపుటే పక్త్వా స్వాంగశీతంసముద్ధరేత్ । సంపుటం చూర్ణయేత్ సూక్ష్మం పర్ణఖండే ద్విగుంజకం । భక్షయేత్సర్వ శూలార్తో హింగు శుంఠీ సజీరకం । వచామరిచ జంచూర్ణం కర్షముష్ణ జలైః పిబేత్ । అసాధ్యం నాశయేత్ శూలం రసోయం గజకేసరీ॥

వ్యా॥ శురసము 1 భా, శు గంధకము. 2 భా ఇవి వకఝాము దృఢముగా మర్దించి ఈరెండిటి సమానము శుద్ధమయిన రాగి సంపుటమందు యుంచి కుండయందుంచి తామ్ర సంపుటమునకు క్రిందనుమీదను ఉప్పునుపోసి మూతిమూసి సంధిబంధనముజేసి గజపుటము నందు పక్వముచేసుకొని చల్లారినపిదప తీసి అసంపుటమును మెత్తగనూరి రెండుగురిగింజల ప్రమాణము తామలపాకులతో సేవించి, ఇంగువ, శొంఠి, జీలకర్ర, వస మిరియాలు, వీనిచూర్ణమును కర్షప్రమాణము వేడినీటితో వెంటనే త్రాగ్చుకొనవలయు శూలగజకేసరి రసము, సమస్త శూలలను అసాధ్యమైనశూలను నశింపజేయును.

లఘుసిందూర భూషణం

శ్లో॥ అభ్రకం గంధకం చైవ టంకణం రససిందురం। ఏతాని సమభాగాని కృష్ణధత్తూర కేనచ। మర్దితం భిమగిత్యేవం లఘుసిందూరభూషణం। అనుపాన విశేషేణ సర్వరోగని కృంతనం। గర్భిణీ రోగనాశంచ శుష్క కాస వినాశనం। వింశతించ ప్రమేహాం నాశయేన్నాత్రసంశయః॥

వ్యా॥ అభ్రకభస్మ, శు గంధకము, శు టంకణము రససిందూరము, ఇవి సమభాగములు నల్లఉమ్మెత్త రసముచే మర్దించి అనుపాన విశేషముచె యిచ్చిన సర్వరోగములను, గర్భిణీరోగములను, పొడిదగ్గును, వింశతి ప్రమేహములను, తప్పక నశింపజేయును

సిందూరభూషణం

శ్లో॥ అభ్రకం గంధకం చైవ టంకణం రససిందురం। నాగవంగౌసమం కాంతం లోహవిద్రుమ భస్మకం। ఏతాన్దిన త్రయం ఖల్వే భావనాంబు భిరన్వహం। మర్దయేద్భిమగిత్యేవం నామసిందూర భూషణం। ఔషధం సర్వరోగఘ్నం నానా మేహావినాశనం। క్షయాదికాస శేషాంశ్చ నాశయేన్నాత్రసంశయః॥

వ్యా॥ అభ్రకభస్మ, శు గంధకము, శు టంకణము, రససిందూరము, నాగభస్మ, వంగభస్మ, కాంతభస్మ, లోహభస్మ, పగడభస్మ, ఇవి సమభాగములు ఉదకముచే భావనచేసి మర్దించి సేవించిన సర్వరోగములను, సమస్త ప్రమేహములను, క్షయ మొదలగు అన్నివ్యాధులను, తప్పక నశింపజేయును

సువర్ణసిందూరభూషణం

శ్లో॥ సువర్ణం మౌక్తికం చైవ విద్రుమం చాభ్రకం తథా। గంధకం టంకణం చైవ రససిందూరకం తథా। కృష్ణధత్తూర తోయేన మర్దితం మాషమాత్రకం। సేవితం చానుపానేన క్షయరోగ వినాశనం। చత్వారింశచ్చైవ పైత్యాని ప్రమేహాన్ విమ స్తరాన్। ప్రయోజ్యం సర్వరోగేషు గర్భిణీనాం విశేషతః। సిందూరభూషణం నామ సువర్ణపద పూజితం॥

వ్యా॥ సువర్ణభస్మ, ముత్యభస్మ, పగడభస్మ, అభ్రకభస్మ, శ గంధకము, శు టంకణము, రససిందూరము, ఇవి సమభాగములు నల్లఉమ్మెత్త ఆకురసముచే మర్దించి మాషప్రమాణము అనుపానముచే సేవించిన, క్షయ, నలుగ పైత్యవ్యాధులు, ప్రమేహములు, సర్వరోగములు, నశించును గర్భిణీ స్త్రీలకు కలుగు సమస్తవ్యాధుల యందు యివ్వతగినది ఇది సువర్ణసిందూర భూషణమనబడును

మహాసువర్ణ సిందూర భూషణం

శ్లో॥ సువర్ణం రజతం వజ్రం మౌక్తికంచాపి విద్రుమం । భుజంగమభ్రకం కాంతం రససిందూర వంగకం । పృథగ్ద్విభాగం పూర్వార్ధే త్వేకభాగం పరార్ధకే । జాతి పుష్పర సైస్సోణముని పుష్పేక్షువాలకై వరా వారాహిలామజ్జా హిమశాల్మలివారిభి । ప్రత్యేకం త్రిదినం పిష్ట్వామాషమాత్రం తు యోజితం । మధునా సేవయే త్ప్రాతః కుష్ఠమష్టాదశ కామలాం । వింశతించ ప్రమేహాణి చత్వారింశచ్చ పైత్యకం। సిందూరభూషణం నామగర్భిణీ రోగనాశనం । వీర్యవృద్ధికరం నిత్యం షండోపి తరుణాయతే॥

వ్యా॥ బంగారభస్మ 2 భా, వెండిభస్మ 2 భా, వజ్రభస్మ 2 భా, ముత్యభస్మ 2 భా, పగడభస్మ 2 భా, సీసభస్మ 1 భా, అభ్రకభస్మ 1 భా, కాంతభస్మ 1 భా, రససిందూరము 1 భా వీటిని జాజిపువ్వులు, ఎర్ర అవిసిపువ్వులు, చెరుకు, కురువేరు, పిల్లిపీచర, నేలతాడి, వట్టివేళ్లు, రక్తచందనము, బూరుగ వీటి రసములచే ప్రత్యేకముగ మూడుదినములు మర్దించి మాషప్రమాణము తేనెతో ఉదయము పుచ్చుకునిన అష్టాదశ కుష్ఠువులు, కామిర్లు, ఇరవై ప్రమేహములు, నలుబది పైత్యములు, వీటిని నశింపజేయును గర్భిణీస్త్రీక సంభవించు అన్నివ్యాధులను పోగొట్టును నిత్యము వీర్యవృద్ధిని చేసి నపుంసకునికూడ యౌవనవంతునిగా చేయును

మహాసువర్ణ సిందూరభూషణమ్ (ప్రకారాంతరం)

శ్లో॥ జాతరూపంచవై క్రాంతం వజ్రవిద్రుమ మౌక్తికం । భుజంగమభ్రకం కాంతం రససిందూరమతః క్రమః । పంచపక్షైకభాగంచ చతుర్భాగం పృథక్కృతః । జాతిపుష్పర సైరక్తమునిపుష్పేక్షువాలకైః। వరావారా హిలామజ్జా హిమశాల్మలివారిభిః । పృథగ్దినైకం మర్దయంచ మాషమాత్రం తు సేవయేత్ । వింశతి శ్లేష్మకాన్ రోగాన్ చతుర్వింశతి

పైత్యకాన్ । అశీతిర్వాతజాన్ రోగాన్ కుష్ఠ మష్టాదశకాముకాం । ప్రమేహాం స్తథాశూలం సన్నిపాతాం స్త్రయోదశ । అతిసారంచ యక్ష్మాణం శ్లేష్మ పాండ్వరాపహం । ప్రదరంగళరోగంచ వీర్యవృద్ధి కరం తథా। నిత్యంచ సేవనా దస్యపుంసో వితరుణాయతే । బాలవృద్ధా దిభి స్సేవ్యంగర్భిణీనాం విశేషతః।సిందూరభూషణం నామ రేవణసుభాషితం॥

వ్యా॥ సువర్ణభస్మ 1 భా. వైక్రాంతభస్మ 1 భా, స్వర్ణభస్మ, 1 భా, పగడ భస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, సీసభస్మ 4 భా, అభ్రకభస్మ 4 భా, కాంతభస్మ 4 భా, రససిందూరము 4 భా, వీటి జాజిపువ్వులు, ఎఱ్ఱ అవిసిపుష్పములు, చెరుకు, మునగేరు, పల్లేరు, నేలతాడి, పట్టనేల్లి, రక్తచందనము, బూరుగ, వీటిరసములచే ప్రత్యేకముగా నొకదినము మర్దించి మాషప్రమాణము సేవించిన ఇరవై శ్లేష్మ వ్యాధులను, ఇరవైనాలుగు పైత్యవ్యాధులను, ఎనబది వాత రోగములను, పదునెనిమిది కుష్ఠములను, కామిల్లను, ప్రమేహములను, శూలను, పదమూడు సన్నిపాతములను, అతిసారమును, రాజయక్ష్మను, శ్లేష్మ పాండువును, జ్వరమును, ప్రదరమును, కంఠ వ్యాధులను, హరించును వీర్యవృద్ధి చేయును, ఎల్లప్పుడు సేవించుటచే నపుంసకుడు కూడా పడుచువాడగును, బాలురు, వృద్ధులు, మొదలగువారిచే సేవించదగినది విశేషముగ గర్భిణీస్త్రీలు సేవించదగును

ఆమకుఠార రసం

శ్లో॥ జాతీఫలం త్రికటుకం టంకణం రసగంధకం । నిర్యాసం వత్స నాభంచ ముస్తాకుటజ చిత్రకం । ఏరాచాతి విషామోచ నిర్యాసః క్షారరామఠం । సర్వం సమ్మర్ద్య విజయా స్వరసేన దినత్రయం । వల్లప్రమాణ వటికాంశుంఠీ ద్రావానుపానతః । ఆమం శూలమతీసారంగ్రహణీంచ. చిరంతనాం । ఏషఆమకుఠారాఖ్యో రసస్త్రైలోక్య పూజితః ॥

వ్యా॥ జాజికాయలు, త్రికటుకములు, పొంగిలిగారము, శు రసము, శు గంధకము, శు నల్లమందు, శు నాభి, తుంగగడ్డలు, కొడిశపాల, చిత్రమూలము, త్రిఫలములు అతివస, బూరుగబంక, యవక్షారము, పొంగువ, ఇవన్నియు సమభాగములు గ్రహించి గంజాయి రసముచే మూడురోజులు మర్దించి, వల్లప్రమాణపు మాత్రను శుంఠీరసముతో పుచ్చుకొనిన ఆమాభివృద్ధి, ఆమశూల, అతిసారము, చిరకాల గతమైన గ్రహణి, వీటిని హరింపజేయును, ఈ ఆమకుఠార రసము, మూడులోకములయందు ప్రసిద్ధమైనది.

ఆనందరసం

శ్లో॥ జాతీఫలం హింగుల సైంధవంచ వరాట శుంఠీ విషహేమ బీజం । సపిప్పలీకం వటికాం ప్రకుర్యాద్ధుత్తూర మూలస్యరసేన మర్ద్యం। గుంజాప్రమాణం జరరామయఘ్నం నిహంతివాతం కఫశూలకంచ । ఆమాతిసారం గ్రహణీ వికారం నిహంతి శోషం సితయాసమేతం॥ రసోయ మానంద ఇతిప్రదిష్టో గ్రహణీగ దానాం యమపాణి దండః ॥

వ్యా॥ జాజికాయలు, శు ఇంగిలీకము, సైంధవలవణము, గవ్వలభస్మ, శుంఠి, శు నాభి, శు ఉమ్మెత్తవిత్తులు, పిప్పళ్లు, వీటిని సమభాగములు ఖల్వమందుంచి ఉమ్మెత్త వేళ్లరసముచె మర్దించి గురిగింజలంత మాత్రలు చేసుకొని సేవించిన జ్వర రోగములు, వాతవ్యాధులు, కఫవ్యాధులు, శూల, వీటిని హరించును పంచదారతో పుచ్చుకొనిన ఆమాతిసారము, గ్రహణీరోగము, కృశించుట, వీటిని హరించును ఈ ఆనందరసము, గ్రహణీవ్యాధులకు యముని దండమువలె భయంకరమైనది

గ్రహణీ వజ్రకవాట రసం

శ్లో॥ మృతసూతా భ్రకంగధం యవక్షారంసటం కణం। అగ్నిమంథం వచాంకుర్యా త్సూతతుల్యాని మాన్సుధీః । తతోజయంతీ జంబీరభృంగ ద్రావైర్విమర్ద యేత్ । త్రివాసరంత తోగోలం కృత్వా సంశోష్య ధారయేత్ । లోహపాత్రేశరావంచ దత్వోపరి విముద్ర యేత్ । అధోవహ్నింశనైః కుర్యాద్యామార్ధం తతఉద్ధరేత్ । రస తుల్యామతి విషాందద్యాన్మోచర సంతథా । కపిత్థవిజయా ద్రావై ర్భావయేత్సప్తధాపృథక్। ధాతకీంద్రయవాముస్తాలో ధ్రప్రతి విషా మృతాః।ఏతద్ర్ద వైర్భావయిత్వాదినై కంచ విశోషయేత్। రసోవజ్రకవా టాఖ్యోమాషైకం మధునాలిహేత్ ।వహ్నింశుంఠీం విడంబిల్వం లవణం చూర్ణయేత్సమం । పిచేదుష్ణాం బునాచాను సర్వాంచగ్రహిణీంహరేత్ ॥

వ్యా॥ రసభస్మ, అభ్రకభస్మ, శుగంధకము, యవక్షారము, శుటంకణము నెల్లి, వస, వీటిని సమభాగములు గ్రహించిచెక్కాలి, నిమ్మకాయలు, గుంటగలగర వీటిరసముచే మూడురోజులు మర్దించి ఉండచెసి లోహపాత్ర యందుంచి పైన మూకుడుమూసి సంధిబంధనముచేసి క్రిందను మెల్లిగ అరఝాము మంటవేసుకొని తీసి ఈమందుకు సమానము, అతివస, బూరుగుబంక కలుపుకొని, వెలగ, గంజాయి,

వీటిరసములచేఏడేసిరోజులు, అశోకపుష్పోల్లాడి వాలవిత్తులు, కుంగగడ్డలు, లొద్దుగ, అతివస, తిప్పతీగ, వీటిరసములచే ఏకాదశరోజులు భావనచేసి, ఎండించుకుని శుద్ధవజ్రకవాట రసమును, మాషప్రమాణము, తేనెతో పుచ్చుకుని, చిత్రమూలము, శొంఠి, వాయువిడంగములు, మాకేడు, సైంధవలవణము, వీటి సమభాగములు చూర్ణము చేసుకుని వేడినీటితో త్రాగినసమస్త గ్రహణులు హరించును

ప్రదరరిపు రసం

శ్లో॥ రసంగంధం సీసంమృతమితి సమంశైస్తు రసకంసమానం సర్వైస్స్యాత్తులితమపిలోధ్రంవృమరసైః । దినం పిష్టంనామ్నా ప్రదరరిపురేషోపహార తిద్వివల్లః క్షౌద్రేణ ప్రదరమపి దుస్సాధ్యామపిచ॥

వ్యా॥ శుద్ధరసము, గంధకము, సీసభస్మ, ఇవి సమభాగములు, వీటితో సమానము శుకఫరి, వీట అన్నిటితో సమానము లొద్దుగ చూర్ణము, ఇవిఅడ్డసర పుఁరసముచే ఒకరోజు నూరిపునిన, ప్రదరరిపురస, మని చెప్పబడును ఇది రెండు వల్లముల ప్రమాణము తేనెతో పుచ్చుకున్న కఠినసాధ్యమైన ప్రదరవ్యాధిని కూడ హరించును

నింబ నిర్యాసయోగం

శ్లో॥ పించుమందస్య నిర్యాసంధాత్రీక్వాథేన పేషితం। శిలాధాతు సమాయుక్తం శుక్లమేహ వినాశనం॥

వ్యా॥ వేపబంకను ఉశిరికరసముచె నూరి శిలాజిత్తుకలుపుకుని సేవించిన శుక్లనష్టము హరించును

నారాచ రసం

శ్లో॥ భృష్టటంకణ తుల్యాంతు మరిచంచ రసంసమం । గంధకం పిప్పలీ శుంఠీ ద్వౌద్వౌ భాగౌవిచూర్ణయేత్ । సర్వతుల్యాంశ్చ పేద్దంతీబీజం సర్వమకల్మషం ॥ ద్విగుంజం రేచనం చైతదుదరాణి వ్యపోహతి॥

వ్యా॥ వెలిగారము 1 భా. మిరియాలు 1 భా శు రసము 1 భా శు గంధకము 2 భా. పిప్పళ్లు 2 భా శుంఠి. 2 భా శు నేపాళముల్లు 9 భా. ఇట్లు వీటిని చూర్ణముచేసి రెండుగురిగింజల ప్రమాణము సేవించిన విరేచనమునుచేసి ఉదరవ్యాధులను పోగొట్టును.

మృత సంజీవనీరసం

శ్లో॥ కర్పూరం రసగంధకం చదరదంతీ క్ష్మోద్భవం భస్మకం ।
కాలేయేంద్రయవాజ మోదహుత భుక్చించాస్థికంధాతకీ । ఏలామాం
సిల వంగశాల్మలిమలం జాతీఫలం టంకణం । నీకాసింధుభవంవిషంప
మమిదం ప్రత్యేక నిష్కాన్వితం । సర్వేషాం సదృశంచ బిల్వఫలకం
కాంతాభ్రసిందూరకం । సిందూరంచ సఫేనకంచ తులితం దుత్తూరబీజం
క్షిపేత్ । భంగాపత్రకకోకిలాక్ష సహితం సర్వంచ చూర్ణీకృతం ।
దుత్తూరస్వరసేన సంతతమిదం గుంజాప్రమాణావటే । సేవ్యాచేన్మధునా
భృశమిమం రక్తాతిసారంపరం । సర్వేషుగ్రహణీ గదేషు సహజేష్వా
మాతిసారేషుచ।తద్వచ్ఛూలయు తాంశ్చదు స్తరతరాన్ నానాతిసారాన్జ

వ్యా॥ కర్పూరము, శు రసము, శు గంధకము, శు ఇంగిలీకము, తీక్ష్ణభస్మ,
కస్తూరిపసపు, కొడిశపాల, వాము, చిత్రమూలము, చింతగింజలు, ఆరెపువ్వు, ఏల
కులు జటామాంసి, లవంగములు, బూరుగబంక, జాజికాయలు, శుటంకణము, సము
ద్రఫలవిత్తులు, శు నాభి, ఇవిఒక్కొక్క నిష్కప్రమాణము వీటిఅన్నిటినితో సమా
నము, మారేడుబేసము కాంతభస్మ, అభ్రకసింధూరము, రససింధూరము, శు నల్ల
మందు, శు ఉమ్మెత్తవిత్తులు, శుగంజాయిఆకు,సిరుగోలిమిడి విత్తులు, వీటి చూర్ణమును
కలిపి ఉమ్మెత్తరసముచేతను నిమ్మకాయల రసముచేతను ఎడతెగక ఒక్కొక్క
ఝాము మర్దించి గురిగింజలవలె మాత్రలుచేసి తేనెతో పుచ్చుకునిన, రక్తాతిసారము,
సమస్త గ్రహణీరోగములు, ఆమాతిసారములు, నొప్పితో కూడినటువంటిని అసా
ధ్యములైనటువంటిని సమస్త అతిసారములను కూడ నశింప జేయును

ఉపదంశమునకు పూగాది లేపం

శ్లో॥ పూగంసు దగ్ధమేకంతు రసగంధక హింగులం । ఖదిరం
తుత్థకంచైవ మర్దయేన్నింబ నీరకైః । సమభాగాని సర్వాణి గుటికాం
కారయేద్బుధః । ఉపదంశే ఘృతైర్లేపః త్రిదినాద్వ్రణ రోపణ. ॥

వ్యా॥ పోకచెక్కలమసి, రసకర్పూరము, గంధకము, ఇంగిలీకము, చంద్ర
చూర్ణము, పైలతుత్థము, ఇవి సమభాగములు నిమ్మకాయ రసముచే నూరుకుని నేతితో
వ్రాసిన, కొరుకు రోగమందలి పుండ్లు మూడు రోజులకు మానిపోవును

స్వర్ణమాలినీవసంతం

శ్లో॥ స్వర్ణం ముక్తాదరద మరిచంభాగ వృద్ధ్యా ప్రదేయం ఖర్ప ర్యష్టౌ ప్రథమ నవనీతేననింబ్వాంబునాచ । యావత్స్నేహో వ్రజతి విలయం మర్దయేద్దియత్నే సౌగుంజా ద్వంద్వం మధుచపలయా సర్వ రోగే వసంత. । జీర్ణజ్వరే ధాతుగతే తిసారే రక్తాన్వితే రక్తభవే వికారే । ప్రదరం నాశయత్యాశుతథా దుర్నామశోణితం । విషమం నేత్రరోగంచ గజేంద్రమివ కేసరీ । వసంతోమాలినీ పూర్వాస్సర్వ రోగహారశ్శిశోః । గర్భిణ్యాస్తత్రదేయోవైజయంత్యాః పుష్పకైస్తథా। సర్వజ్వర హారః శ్రేష్ఠోగర్భ పోషణ ఉత్తమ ॥

వ్యా॥ బంగారభస్మ 1 భా ముత్యభస్మ, 2 భా మిరియాలచూర్ణము, 4 భా శుద్ధకర్పూరి, 8 భా, వీటిని పాలు చిలకగా వచ్చిన వెన్నతోను నిమ్మకాయ రసముతోను అందలి చమురు ఇగురునరకు మర్దించిరెండు గురిగింజల ప్రమాణము తేనెతో యిచ్చిన, జీర్ణజ్వరము, ధాతుగతజ్వరము, అతిసారము, రక్తాతిసారము, రక్తదోషము, ప్రదరము, అర్శస్సునుంచి రక్తముస్రవించుట, విషమజ్వరము, నేత్రవ్యాధులు, వీటిని ఏనుగును సింహము హరించురీతిని హరించును పసిపిల్లలకు కలుగు సర్వవ్యాధులను హరించును గర్భిణీస్త్రీలకు తెక్కలి పుష్ప రసముచే యివ్వవలెను సర్వజ్వరములను హరించును గర్భమును పోషించుటయందు శ్రేష్ఠమైనది.

స్వర్ణమాల్య వసంతం

శ్లో॥ హేమభస్మచ భాగైకం మౌక్తికంచ ద్విభాగికం। దరదంచ త్రిభాగంచ చతుర్థం మరిచంక్షిపేత్ । భాగాష్టకం సూతభస్మజం బీర రసముద్ధితం । నవనీత విమర్ద్యంచ గులికాంకారయేద్భిషక్ । యక్ష్మ రాజం నిహంత్యా శుధాతుకజ్వరనాశనం । ఛర్ద్యతీసారనాశంచ స్వర్ణ మాల్యవసంతకం॥

వ్యా॥ బంగారభస్మ 1 భా. ముత్యభస్మ 2 భా. శు ఇంగిలీకం 4 భా. మిరియాలచూర్ణము 4 భా, రసభస్మ 8 భా ఇవినిమ్మకాయలరసముచేతను వెన్నచేతను మర్దించి వుప్పెలు కట్టుకుని సేవించిన రాజయక్ష్మ, ధాతుగతజ్వరము, వాంతి అతి సారము, వీటిని నశింపజేయును

సువర్ణవసంత మాల్యం

శ్లో॥ సువర్ణం మౌక్తికం తారం వంగం వైక్రాంత మభ్రకం కాంతంకషరితాలంచప్రవాలంతామ్రహింగులం । సర్వభాగైస్సమంసూతం సూతతుల్యంచ గంధకం । సుముహూర్తే ఖల్వమధ్యే ఆదిత్యే గురువాసరే । మర్దయే ద్ద్రాక్షజరసై రక్తకార్పాస జద్రవైః । కుమారీరససంమర్ద్యంకాచ కుప్యాం వినిక్షిపేత్ । సాంగశీతలముద్ధృత్య నవనీతేనమర్దయేత్ । పునర్జంబీరనీరేణ మర్దయేద్యామమాత్రకం । మాషమాత్రంప్రదా తవ్యం మధుశర్కరయాయుతం । క్షయమేకాదశేరి హంతి పాండుకామలనాశనం । వింశతించ ప్రమేహాణి చతుర్వింశతిపైత్యకం । నష్టేంద్రియమజీర్ణంచ కాసశ్వాసజ్వరంహరేత్ । అశ్వినీదేవతైఃప్రోక్తం స్వర్ణమాల్య వసంతకం॥

వ్యా॥ సువర్ణము, ముత్యములు, రజతము, వంగము, వైక్రాంతము అభ్రకము, కాంతము, వీటి భస్మములు శు కషరి, శు తాలకము, పగడభస్మ, తామ్రభస్మ, శు ఇంగిలీకం, ఇవి సమభాగములు వీటితో సమానము శు పాదరసము, పాదరసముతో సమానము, శు గంధకము ఇవి సుముహూర్తమందు ఆదివారమునగాని గురువారమునగాని ఖల్వమందుంచి ద్రాక్షపండ్లరసముచేతను ఎఱ్ఱపత్తిపువ్వులరసముచేతను కలబంద రసముచేతను మర్దించి కాచకుప్పెయందుంచుకుని వండి సాంగశీతలమున తీసుకొని వెన్నచే మర్దించి మరల నిమ్మకాయల రసముచే ఒకఝాము నూరుకుని మాషప్రమాణము తేనె, పంచదార వీటితో యిచ్చిన పదుకొండు క్షయలను, పాండువు, కామిర్ల ఇరవై ప్రమేహములను ఇరవైనాలుగు పైత్యములను ఇంద్రియనష్టమును, అజీర్ణము దగ్గును, ఆయాసమును, జ్వరమును, హరించును ఇది అశ్వినీ దేవతలచే చెప్పబడెను

సువర్ణమాల్యం

వ॥ బంగారుభస్మ 1 భా, వెండిభస్మ 2 భా ఇనపలోహభస్మ 3 భా ఖడ్గలోహభస్మ 4 భా. శంఖభస్మ 5 భా మాండూరభస్మ 6 భా ముత్యపుభస్మ 7 భా పగడభస్మ 8 హేమాక్షికభస్మ 9 భా. రజతభస్మ10 భా కాంతభస్మ 11 భా సీసభస్మ,12 భా. వంగభస్మ 13 భా అభ్రకభస్మ 14 భా కషరి 8½ భా ఇవన్నియుఆవువెన్న వేపచక్కరసము, నిమ్మపండ్లరసముతో నూరుకుని కుప్పెలు కట్టుకుని సేవించిన ఏకాదశక్షయలు, ఇరవైప్రమేహములు ఇంద్రియనష్టము, శ్వేతరక్తప్రదరములు జీర్ణజ్వరము, దౌర్బల్యము, దగ్గు, పాండువు, అజీర్ణము, అతిమాత్రము మధుమేహము

మొదలగు వ్యాధులను నశింపజేయును, మరియు వీర్యమును వృద్ధిపరచి వీర్యస్తంభనము చేయును. సంభోగశక్తిని హెచ్చించును

జలజామృతరసం

శ్లో॥ తవక్షీరం శిలాధాతుర్వంగం కుండలి సత్వకం। మేహారి బీజసంయుక్తం విదారీజీవనీరసైః । భావయేత్త్రి వారంతు సితోపలసమన్వితం। జలజామృత విఖ్యాతో రసోయం మేహకృచ్ఛ్రనుత్॥

వ్యా॥ వెదురుఉప్పు, శిలాజిత్తు, వంగభస్మము, తిప్పసత్తు, నేలతంగేడు విత్తులు, ఇవి సమభాగములు, నేలగుమ్మడి, పాలకూర, వీటిరసములచే మూడేసి సారులు భావనచేసి పటికబెల్లముతో పుచ్చుకొనిన ఈ జలజామృతరసము, మేహములను మూత్రకృచ్ఛ్రమును పోగొట్టును

గ్రహణ్యాదులకు లోకనాథరసం

శ్లో॥ శుద్ధసూతం విషం గంధం టంకణం లోహభస్మకం । జాతీఫలం ధాతకీచ వరాంగం చిత్రమూలకం। జీరకం నాగరం సింధు చూతబీజం సపిప్పలీ। మోచాపిచ్ఛం బిల్వమజ్జాముస్తా చాతివిషా పృథక్ ౧ సప్తభాగమఫేనంచ సర్వతుల్యం, మృతాభ్రకం । దుత్తూరత్వక్కషాయేణ మర్దితం యామమాత్రకం। బదరాస్థిసమంఖాదే ద్వహ్నిదీప్తికరం పరం। అనుపాన విశేషేణ గ్రహణీంచ చిరం తనాం। సర్వాజీర్ణ ప్రశమన మనుపానం చమాక్షికం॥

వ్యా॥ శు రసము, శు నాభి, శు గంధకము, శు టంకణము, లోహభస్మ, జాజికాయలు, ఆరెపువ్వు, దాసెనచెక్క, చిత్రమూలము, జీలకర్ర, శుంఠి, సైంధవలవణము, మామిడిపప్పు, పిప్పళ్లు, బూరుగబంక, మారేడుగుజ్జు, తుంగగడ్డలు, అతివస, ఇవి ఒక్కొక్క భాగం శు నల్లమందు 7 భా వీటి అన్నిటితో సమానము అభ్రకభస్మ, ఇవి ఉమ్మెత్తవేళ్ళపట్ట కషాయముచే జాముజాము మర్దించి రేగుగింజంత తినిన, అగ్నిదీప్తిని చేయును అనుపాన విశేషముచే చిరకాలగతమైన గ్రహణీ రోగమునుకూడ నశింపజేయును. తేనెతో యిచ్చిన సర్వాజీర్ణములను, శమింపజేయును.

హృదయబంధురసం

శ్లో॥ రసగంధా భ్రభస్మాని పార్థవృక్షత్వగంబునా । ఏకవింశతి ధాఘర్మే భావితాని విధానతః । మాషమాత్రమిదం చూర్ణం మధునా సహలేహయేత్ । వాతజం పిత్తజం శ్లేష్మ సంభూతం వా త్రిదోషజం । కృమిజం చాపి హృద్రోగం నిహంత్యేవన సంశయః॥

వ్యా॥ శు రసము, శు గంధకము, అభ్రకభస్మ, ఇవి సమభాగములు మద్ది చెక్క రసముచే ఇరువదియొక పర్యాయము ఎండయందు యథావిధిగా భావనచేసి మాషప్రమాణము చూర్ణమును తేనెతో పుచ్చుకొనిన, వాతము, పైత్యము, శ్లేష్మము, త్రిదోషములు, కృములు, వీటిచే జనించిన హృద్రోగమును నిస్సందేహముగా నశింపజేయును

శూలేభ హరిరసం

శ్లో॥ రసవిష గంధక పర్ణక్షారేణ సింధుపిప్పలి విశ్వైః । అహి వల్ల్యంబు విఘృష్టః శూలేభహారిర్ద్వి గుంజోయం ॥

వ్యా॥ శురసము, శునాభి, శుగంధకము గవ్వభస్మ, పా, వెలిగారము, సైంధవ లవణము, పిప్పళ్లు, శొంఠి, ఇవి సమభాగములు తామలపాకు రసముతో నూరిముఖు రెండుగురిగింజల ప్రమాణము సేవించిన ఏనుగును సింహము హరించునట్లు శూలను హరించును.

సువర్ణభూపతి

శ్లో॥ శుద్ధసూతం సమంగంధం మృతశుల్బంత యోస్సమం । అభ్రలోహక యోర్భస్మ కాంతభస్మ సువర్ణజం । రజతంచవిమంసమ్యా కృథకృత్వా తసమంభవేత్ । హంసపాది రసైర్మర్ద్యం దినమేకం వటీకృతం । కాచకుప్యాం వినిక్షిప్య మృదా సంలేపయే ద్బహిః । శుష్కాం తాంవాలుకాయం త్రేశనైర్మృ ద్వగ్ని నాపచేత్। చతుర్గుం జామితం దేయం పిప్పల్యార్ద్ర ద్రవేణతు । క్షయం త్రిదోషజం హంతి సన్నిపాతాం స్త్రయోదశ । ఆమవాతం ధనుర్వాతం శృంఖలావాత మేవచ । ఆఢ్యవాతం పంగువాతం కఫవాతా గ్నిమాద్యకం । కటి వాతం సర్వశూలం నాశయేన్నాత్ర సంశయః । గుల్మశూల ముదావర్తం

గ్రహణీమతి దుస్తరాం । ప్రమేహము దరంసర్వా మశ్మరీం మూత్ర విడ్గ్రహం । భగందరం సర్వకుష్టం విద్రధిం మహతింతథా । శ్వాసం కాసమజీర్ణంచజ్వరమష్ట విధంతథా । కామలాం పాండురోగం చశిరోరోగం చనాశయేత్ । అనుపాన విశేషేణ సర్వరోగాన్వినాశయేత్ । యథాసూర్యోదయే నశ్యేత్తమ సర్వగతం తథా । సర్వరోగ వినాశాయ సర్వేషాం స్వర్ణభూపతి. ॥

వ్యా॥ శు, రసము, 1 భా, శు, గంధకము, 1, భా, తామ్రభస్మ 2 భా అభ్రకభస్మ 1 భా, కాంతభస్మ, 1 భా, సువర్ణభస్మ, 1 భా, వెండిభస్మ, 1 భా, శు, నాభి, 1 భా వాయుసారి రసముచె ఏకదినము మర్దించి మాత్రలుచెసి కాచ కుప్పెయందుంచి మట్టిగా పైనపూసి ఎండినపిదప వాలుకా యంత్రమందుంచి మృద్వగ్నిచె పల్లగ నుండితీసి, పప్పళ్ళ అల్లపురసముతో యిచ్చిన, త్రిదోషజని తక్షయ, పదమూడు, సన్నిపాతములు, ఆమవాతము, ధనుర్వాతము, శృంఖలావాతము, అధ్యవాతము, పంగవాతము, కఫము, వాతము, అగ్నిమాంద్యము, కటివాతము, సర్వశూలలు, గుల్మశూల ఉదావర్తము, కఠినమైనగ్రహిణి ప్రమేహములు, ఉదరవ్యాధి, అశ్మరి, మూత్రబంధము మలబంధము, భగందరము, సర్వకుష్ఠువులు, విద్రధి, శ్వాస కాస, అజీర్ణము, ఎనిమిది జ్వరములు, కామిర్లు, పాండురోగము, శిరోగములు, వీటిని, అనుపాన విశేషముచె సర్వరోగములను, సూర్యోదయము సర్వవ్యాప్తమైన చీకటిని హరించు రీతిహరించును

గుంజాగర్భరసం

శ్లో॥ నిష్కత్రయం శుద్ధసూతం నిష్కద్వాదశ గంధకం ॥ గుంజాబీజంవిషం నిష్కం నింబబీజంజయాతథా । ప్రత్యేకం నిష్కమాత్రం తుమాషం జేపాల బీజకం । జాతీజంబీర ధత్తూర కాకమాచీద్రవైర్దినం । మర్దయేం సర్వాంవటీం కుర్యాత్ సఘృతైర్గుం జాద్వయంలిహేత్ । గుంజాగర్భరసోహ్యాఖ్యాహింగు సైంధవ సంయుతః । సమండం దాపయేత్పథ్య మూరు స్తంభ ప్రశాంతయే॥

వ్యా॥ శురసము 8 నిష్కములు, శుగంధకము 12 నిష్కములు, గురిగింజలు. 1 నిష్కము, శునాభి 1 నిష్కము, వేపగింజలు, 1 నిష్కము, తెక్కలి 1 నిష్కము శునేపాళములు 1 మాషప్రమాణము, వీటినిజాజికాయలు, నిమ్మకాయలు, ఉమ్మెత్త, కాచికూర, వీటిరసములచే ఏకైకరోజు మర్దించుకొని మప్పెలు కట్టుకుని రెండు గురిగింజల ప్రమాణము నెయ్యితో పుచ్చుకుని, ఇంగువ, సైంధవలవణము లతోకూడిన మండము యిచ్చుచుండిన ఈ గుంజాగర్భరసము, ఊరుస్తంభమును శాంతి పరచును

౧౦ కేశ్వరరసం

శ్లో॥ పలైకం శుద్ధసూతం చకర్షైకం శుద్ధగంధకం। గంధతుల్యాం మృతం తామ్రం సూతాంశం మర్దయేద్విషం । సర్వతుల్యం పునర్గంధం దత్వాకించిద్వి మర్దయేత్ । ఘృతాభ్యక్తే లోహపాత్రే పచేద్యామం సముద్ధరేత్ । రంభాపత్రపుటే చాథపాచయేత్పర్పటీం యథా । మాషైకం చూర్ణితం ఖాదేత్సర్వ కుష్ఠంనియచ్ఛతి । నిష్కైకం వాకుచీచూర్ణం క్షౌద్రైర్లేహ్యోతథానుచ॥

వ్యా॥ శు. రసము 1 పలము, శు గంధకము 1 కర్షము, తామ్రభస్మ 1 కర్షము శు నాభి 1 పలము, వీటిఅన్నిటితో సమానము శు గంధకము మరలవేసి కొద్దిగనూరి నెయ్యిపూసిన ఇనపపాత్రయందు ఏకఝాము వండుకునితీసి పర్పటీరసమువలెనె అరటిఆకులయందు నుంచుకొని చూర్ణముచేసుకుని మాషప్రమాణము సేవించి నిష్కప్రమాణము వాకుచీ చూర్ణమును తేనె కలిపి వెంట నేతినిన సమస్త కుష్ఠువ్యాధులను నశింపజేయును

రక్తమారేశ్వరం

శ్లో॥ సూతం గంధం మృతం స్వర్ణం రససిందూర కాంతకం । అభ్రకం సర్వద్విగుణం తామ్రభస్మ ద్విభాగం । నాగం వంగం తథా రౌప్యం ప్రత్యేకం సూత సామ్యకం । లోహభస్మ త్రిభాగంచముండ సిందూరకం తథా । సర్వం ఖల్వే వినిక్షిప్య మర్దయేదతి యత్నతః । ఖర్జూర యష్టికాద్రాక్షామధు పుష్పశతావరీ । లోధ్రకాశ్మర్య హ్రీబేర పద్మకేసరపద్మకం । మృణాల చందనోశీర నీలోత్పలఘనం సమం । శ్రీగంధం వాలుకం కుష్ఠం బలాశాల్మలి మూలకం । రంబా కందం గోక్షురకం మాధవీ సహదేవికా । పరూషణాం చైతద్రసైర్భావయేచ్ఛత వారకం । వల్లప్రమాణకం చైవ శర్కరా మృతమాక్షికైః । భక్షయే ద్ఘృతమిశ్రంతు రక్తపిత్తహరం పరం । వింశతించ ప్రమేహాణాం మూత్రకృచ్ఛ్రం సుదుస్తరం । మధుమేహం వీర్యనష్టం శ్వేతరక్త ప్రదరం తథా । సర్వపైత్త్యహరోన్యాణాం రక్తమారేశ్వరోరసః॥

వ్యా॥ శు రసము 1 భా. శు గంధకము 1 భా బంగారుభస్మ 1 భా రససిందూరము 1 భా. కాంతభస్మ 1 భా అభ్రకభస్మ 10 భా. తామ్రభస్మ 2 భా

నాగభస్మ 1 భా. వంగభస్మ 1 భా. [illegible] 1 భా. ఖడ్గలోహభస్మ 8 భా, ముండలోహ సింధూరము 8 భా ఇవన్నియు ఖల్వమందుంచి, ఖర్జూరకాయలు, అతిమధురము, ద్రాక్షపండ్లు, ఇప్పపువ్వులు, పిల్లితేగలు, లొద్దుగచెక్క, పెగ్గుమ్మడం, వరువేరు, తామరఅగరులు, పద్మకాష్టము, తామరతూండ్లు, రక్తచందనము, వట్టివేళ్లు నల్లకలువ, తుంగగడ్డలు, చందనము, కూతురుబుడమ, చంగల్వకోష్టు, ముత్తవపులగమ్మ, బూరుగ, మల్లంగి, అరటిదుంప, పల్లేరు, సవ్వులగురివింద, సహదేవి, చిట్టోపీటిరసములచే మూడుసార్లు భావనచేసి వల్లప్రమాణము పంచదార, తేనె, నెయ్యి, వీటితో భక్షించిన రక్తపిత్తము, ఇరవైప్రమేహములు, కఠినమైన మూత్రకృచ్ఛ్రము, మధుమేహము, వీర్యనష్టము, శ్వేతప్రదరము, రక్తప్రదరము, సర్వపైత్యములు వీటిని హరించును

రక్తమారేశ్వరం

(ప్రకారాంతరమ్)

శ్లో॥ సూతం గంధక చూర్ణంచ కాంతం వైక్రాంత మాక్షికం। నాగం వంగంచ తారంచ ప్రత్యేకం వేదభాగికం । లోహభస్మ త్రిభాగంచ తత్సమం కృష్ణలోహకం । తామ్రభస్మ ద్విభాగంచ తత్సమం కాకమాక్షికం । శాల్మలీరస సమ్మిశ్రం మర్దయేదేక రాత్రకం । పాచితం వాలుకాయంత్రే తతఉద్ధృత్య శీతలం। గగనం వింశతిభాగం సిందూరం సూతభాగకం। మిశ్రితం తువినిక్షిప్తం ఖల్వమధ్యేతు యత్నతః।ఖర్జూరయష్టికా ద్రాక్షమధు పుష్పశతావరీ । లోధ్రకాశ్మర్య హ్రీబేర పద్మకేసర పద్మకం । మృణాలచంద నోశీర నీలోత్పల ఘనం సమం । శ్రీగంధం వాలుకం కుష్ఠం బలాశాల్మలిమూలకం। రంభాకందం గోక్షురకం మాధవీ సహదేవికా । పయూషణాం చైత్రద్రసైర్భావ యేచ్ఛతవారకం । వల్లప్రమాణకం చైవశర్క రామృత శర్కరైః । భక్షయేద్ధృతమ్మిశ్రంతు రక్తపిత్తహరం పరం । వింశతించ ప్రమేహాణాం మూత్రకృచ్ఛ్రంసు దుస్తరం । మధుమేహం వీర్యనష్టం శ్వేతరక్త ప్రదరంతథా। సర్వపైత్య వికారోఘ్నాం రక్తమారేశ్వర రోరసః ॥

వ్యాఖ్య॥ శు రసము 4 భా శు గంధకము 4 భా. కాంతభస్మ- 4 భా వైక్రాంతభస్మ- 4 భా. హేమమాక్షిక భస్మ- 4 భా సీసభస్మ- 4 భా. వంగభస్మ-4భా వెండిభస్మ- 4 భా ఖడ్గలోహభస్మ- 8 భా మాండూరభస్మ- 8 భా తామ్రభస్మ- 2 భా. కాకమాక్షిక భస్మ 2 భా వీటిని బూరుగ రసముచే ఒకరోజు మర్దించి

వాలుకా యంత్రమందు నందుమని చల్లారిన పిదప తీసుకుని- అభ్రకభస్మ- 20 భా రససింధూరము 4 భా కలుపుకుని, ఖర్జూరపు కాయలు, యష్టిమధుకము, ద్రాక్షపండ్లు, ఇప్పపువ్వు, పిల్లిపీచర, లొద్దుగ, పెగ్గుమ్మడు, మరువేరు, తామర అగరులు, పద్మకాష్టము, తామరతూండ్లు, రక్తచందనము, వట్టి వేళ్లు, నల్లకలువ, తుంగగడ్డలు, చందనము, కూతురుబుడమ, చంగల్వకోష్టు, ముత్తవపులగము, బూరుగ, ముల్లంగి, అరటిదుంప, పల్లేరు, పువ్వులగురివింద, సహదేవి, చిట్టీత, వీటి రసములచే నూరుసారులు భావనచేసి వల్లప్రమాణము, పంచదార, తిప్పసత్తు, నెయ్యి, వీటితో పుచ్చుకునిన, రక్తపిత్తము, ఇరవైప్రమేహములు, కతిపైవ మూత్రకృచ్ఛ్రము, మధుమేహము, వీర్యనష్టము, శ్వేతప్రదరము, రక్తప్రదరము, సర్వపైత్యములను హరించును

తాలకభస్మయోగమ్

శ్లో॥ అపామార్గస్య భస్మానిఘటేనిక్షిప్యయత్నత. । తన్మధ్యే తాలకం క్షిప్త్వాపచేద్ద్వాదశయామకం । ధవలం జాయతేభస్మ సర్వకుష్ఠ నివారణం । సర్వవాత ప్రశమనం సర్వరోగ నివారణం॥

వ్యా॥ ఉత్తరేణి బూడిదను కుండయందుంచి ఆబూడిద మధ్యయందు, శు తాళకము,వుంచి 12 ఝాములవండిన తెల్లగ భస్మఅవును ఇది సమస్త కుష్ఠువులను, సమస్త వాతములను, సమస్త రోగములను, నివారింపజేయును.

క్షయకుఠారం

శ్లో॥ శుద్ధసూతం విమంగంధం అభ్ర తామ్రవరాటకం । ప్రవాలతార భస్మంచ లోహ మండూరటంకణం । మాక్షికం నాగవంగంచ భస్మితం మౌక్తికాంతకం । ఏతేషాం సమభాగంచ ఖల్వమధ్యే వినిక్షిపేత్ । వర్షాభూమూలసారేణ వజ్రవల్లీరసేనచ । పీలూచిత్రరసైనైవ హంసపాదిరసైస్తథా । గుడూచీ భృంగరాజంచ నాగవల్లీచ కుండలీ । ఏతేషాంచ రసేనాపి పృథగ్యామంవి మర్దయేత్ । శరావసంపుటేనైవ కుక్కుటీ పుటపాచితం । సాంగశీతల ముద్ధృత్య ఖల్వమధ్యే వినిక్షిపేత్ । శిగ్రుమూల రసేనైవదినైకం మర్దయేద్దృఢం । గులికాన్కారయిత్వాధ ఛాయాశుష్కాంచకారయేత్ । తత్తద్రోగాను పానేన దేయంగుంజాచతుష్టయం । తువరీముద్గయూషంచ తండులీయకమేవచ । గోక్షీరం

చక్రవర్తించ అళర్కంచ అజాపయః । గోఘృతంమధుతక్రంచ సైంధవం లవణం భిషక్ । తథాపురాణశాలించ దీయతే యత్ర యత్నతః క్షయం క్షయ కృతాన్ వ్యాధీన్ అశస్థిజ్వరనాశనం । వాతపిత్తహరం చైవపాండుగుల్మకఫాపహం । పద్యః క్షయకుఠారోయం పూజ్యపాదేన నిర్మితం॥

వ్యా॥ శు పాదరసము- శు వాళి- శు గంధకము- అభ్రక భస్మ- తామ్రభస్మ గవ్వలభస్మ- పగడభస్మ- వెండిభస్మ- ఖడ్గలోహభస్మ- మాండూరభస్మ- శు. టంక ణము- హేమమాక్షిక భస్మ- నాగభస్మ- వంగభస్మ- ముత్యభస్మ- కాంతభస్మ- ఇవి సమభాగములు ఖల్వమందుంచి గలిజేరు వేళ్ళు- నల్లేరు- ఎరగోగు- చిత్రమూలము హంసపాది- తిప్పతీగ- గుంటగలగర- తమలపాకులు- ఉప్పి- వీట్లయొక్క రసము లచే ప్రత్యేకముగా ఒక్కొకఝాముమర్దించి శరావ సంపుటమందుంచి కుక్కుటపుటం వేసి సాంగశీతలమునతీసి ఖల్వమందుంచి మునగవేళ్ళరసముచే ఒకరోజు దృఢముగా మర్దించి మాత్రలుచేసుకొని నీడనుఎండించి ఆయా రోగానుసారముగ అనుపాన భేద ములతో యిస్తూ కందికట్టు- పెసరకట్టు- చిరికూర- ఆవుపాలు- చక్రవర్తికూర- అలర్కము- మేకపాలు- ఆవునెయ్యి- తేనె- ఆవుమజ్జిగ- సైంధవలవణము- పాతవరి బియ్యము- ఇవి పథ్యముగా యిచ్చుచుండిన- క్షయ- క్షయవలన వచ్చిన వ్యాధులు- అస్థికజ్వరము- వాతవ్యాధులు- పైత్యవ్యాధులు- పాండువు- గుల్మము- శ్లేష్మవ్యా ధులు- వీటిని వెంటనే హరించును ఈక్షయకుఠారము పూజ్యపాదునిచే నిర్మింప బడినది

మహాక్షయకుఠారం

శ్లో॥ స్వర్ణం తారం తామ్రలోహౌ నాగం వంగంచ మౌక్తికం। మాణిక్యం విద్రుమం నాభిసూతక భస్మ సమాంశకం । గంధకం పంచ భాగాని అభ్రకం త్రీణిభాగకం । అహిఫేనం చతుర్భాగంచతుర్భాగంచ చిత్రకం । లవంగం పిప్పలీమూలం ప్రత్యేకం పంచభాగకం । మరీచం పిప్పలీచైవ ప్రత్యేకం ఏకభాగకం । ప్రత్యేకం త్రిదినం మర్ద్యం ధత్తూర విజయారసైః । చతుర్దినం పచేదగ్నౌ వాలుకాయంత్ర యోగతః । ద్విగుంజం మధుసర్పిభ్యాం లవంగేనచదీయతాం । వాతశ్లేష్మం యుతష్మ శూలం పాండురోగ మజీర్ణజిత్ । మహాక్షయ కుఠారోయం గౌరీనాథ ప్రకల్పితః॥

వ్యా॥ సువర్ణభస్మ 1 భా వెండిభస్మ 1 భా తామ్రభస్మ 1 భా లోహభస్మ 1 భా సీసభస్మ 1 భా. వంగభస్మ 1 భా ముత్యభస్మ 1 భా మాణిక్యభస్మ 1 భా పగడభస్మ 1 భా శు నాభి 1 భా రసభస్మ 1 భా శు గంధకము 5 భా అభ్రకభస్మ 8 భా శు, నల్లమందు 4 భా చిత్రమూలము 4 భా లవంగములు 5 భా వోడి 4 భా. మిరియాలు 1 భా పిప్పళ్ళు 1 భా వీటిని ఖల్వమందుంచి ఉమ్మెత్త, గంజాయి, వీటిరసములచే ప్రత్యేకముగా మూడురోజులు మర్దించి వాలుకా యంత్ర మందు నాలుగురోజులువండి తీసి రెండుగురివింద గింజల ప్రమాణము, తేనె, నెయ్యి, లవంగకషాయము, వీటితో యిచ్చిన వాతవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, రాజయక్ష్మ, శూల, పాండురోగము, అజీర్ణము, వీటిని జయించును ఈమహాక్షయకురారము గౌరీనాథునిచే కల్పింపబడినది

మహాక్షయ కురారం (ప్రకారాంతరం)

శ్లో॥ లోహభస్మ తామ్రభస్మ వైక్రాంతం కాంతమభ్రకం । నాగం వంగంచ మాండూరం శంఖశుక్తీ వరాటకం ।పారదం గంధకం చైవతాళకంచ మనశ్శిలా । సువర్ణం రజతంచైవ ప్రత్యేకంచ సమం సమం । కుమారీరససంమర్ద్యం కాచకుప్యంతరే క్షిపేత్ । పాచయే ద్వాలుకాయంత్రే క్రమాగ్నౌ యామయుగ్మకం । రక్తచిత్రక మూలం చ వ్యాఘ్రీకంద దురాలభా । కన్యా భృంగీ కాకమాచీ నిర్గుండీచ కురంటకా । వాసాముండీ కాకజంఘానీలీ నింబపటోలకం । ఏభిర్యామం వృథక్ మర్ద్యం భావయేచ్చపునఃపునః । మహాక్షయ కురారోయంసర్వ రోగ నిబర్హణం । క్షయం కాసం జ్వరం శ్వాసం శోఫం పాండుంచ పీనసం । మందాగ్నిం తిమిరం వాతం మేహక్షయవినాశనం । కఫజా న్వివిధాన్ రోగాన్ అజీర్ణం గుల్మమేవచ । సర్వరోగహరం శీఘ్రం ఆత్రేయముని భాషితం॥

వ్యా॥ లోహభస్మ, తామ్రభస్మ, వైక్రాంతభస్మ, అభ్రకభస్మ, నాగభస్మ, వంగభస్మ, మాండూరభస్మ, శంఖభస్మ, ముత్యపుచిప్పలభస్మ, గవ్వలభస్మ, శు, రసము, శు గంధకము, శు తాళకము శు మనశ్శిల, సువర్ణభస్మ, రజతభస్మ, ఇవిసమ భాగములు, కలుబందరసముచే మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు క్రమాగ్నులచే రెండుఝాములువండి తీసి ఎర్ర చిత్రమూలము, వాకుడు, అడవికంద, దూలగొండి, కలుబంద, గుంటగలగర, కాచికూర, వావిలి, గోరింట, అడ్డసరము, బోడసరము, వెలుమసంధి, నీలి, వేప, చేదుపొట్ల, వీటిరసములచే ప్రత్యేకముగా

సర్వాన్ఖల్వమధ్యేతు నిక్షిప్య లికుచద్రవైః । ద్రాక్షాఖర్జూర విజయా ఆర్ద్రిగోక్షుర క్షీరకైః । మర్దనం త్రిదినంకృత్వా కాచకుంభే వినిక్షిపేత్ । క్రమాగ్నౌ వాలుకాయంత్రే పాచయేదష్ట యామకం । సాంగశీతలము ద్ధృత్య ఖల్వమధ్యే వినిక్షిపేత్ । కస్తూరికాంచ కాశ్మీరం కర్పూరం జాతి కాఫలం । ప్రత్యేకమేక భాగంచ సమాయుక్తం భిషగ్వరైః । కాం తారం చందనం రంభావిదారీ ముసలీవరీ । శాల్మలీ పుష్పజలజం మాలతి కుసుమంతథా । ఇందీవరంచ మందారం పన్నీరేణచ భావ యేత్ । సర్వైర్రసై ర్విభావ్యంతు త్రిదినంచ పృథక్పృథక్ । వల్లమాత్ర ప్రమాణేన అనుపానవిశేషతః । సేవితంప్రాత రుత్థాయ మేహావింశతి నాశనం । చతుర్వింశతి పైత్యంచపాండు ఛర్దిక్షయాపహం । శ్వాసకాసగ దాన్ హంతి హారిద్రా శుక్లమేహకం । ఇక్షుమేహం మధుమేహం బహు మూత్రంచ తంతుకాం । లాలామేహం వసామేహం మూత్రకృచ్ఛ్రా శ్మరీంతథా । రక్తపిత్త మమ్లపిత్తం నారీణాం ప్రదరంతథా । అంగదా హం లింగదాహం వృద్ధోపితరుణోభవేత్ । నపుంసో పుంస్త్వ మాప్నోతి వంధ్యాపుత్రవతీ భవేత్ । కుసుమాకర నామ్నాయం వసంత పదపూర్వకం । సర్వరోగాన్ నిహంత్యాశు శంభునాపరికల్పితః॥

వ్యా॥ శురసము 1 భా, శు గంధకము 2 భా, సువర్ణభస్మ, రజతభస్మ, పగడ భస్మ, ముత్యభస్మ, హేమమాక్షికభస్మ, కాంతభస్మ, అభ్రకభస్మ, వైక్రాంతభస్మ, ఇవి ప్రత్యేకముగా 3 మూడేసి భాగములు, సీసభస్మ, 5 భా॰ వంగభస్మ 5 భా, వీ టినన్నిటిని ఖల్వమందుంచి, నిమ్మకాయలు, ద్రాక్షపండ్లు, ఖర్జూరపుకాయలు, గం జాయి, అల్లము, పల్లేరు, వీటిరసములచేతను ఆవుపాలచేతను ప్రత్యేకముగా మూడేసి రోజులు మర్దించి కాచకుప్పెయందుంచి వాలుకాయంత్రమందు క్రమాగ్నిచే 8 ఝాములువండుకొని సాంగశీతలమునతీసి ఖల్వమందుంచుకొని, కస్తూరి 1 భా, కుంకుమ పువ్వు 1 భా, పచ్చకర్పూరము 1 భా, జాజికాయలు 1 భా, ఇట్టుల వీటిని కలుపు కొని, చెరుకు, చందనము. అరటి, నేలగుమ్మడి, నేలతాడి, పిల్లిపీచర, బూరుగపుష్ప ములు, కురువేరు, మాలతీపుష్పములు, నల్లకలువ మందార పుష్పములు, వీటిరసముల చేతను, పన్నీరుచేతను ప్రత్యేకముగా మూడేసి రోజులు భావనచేసుకొని వల్లప్రమా ణము అనుపాన విశేషములచే ఉదయమున లేచి సేవించిన, ఇరువదిమేహములు, ఇరువది నాలుగు పైత్యములు, పాండు, వాంతి, క్షయ, శ్వాస, కాస హారిద్రామేహము, శుక్లనష్టము ఇక్షుమేహము, మధుమేహము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, రక్తపిత్తము, అమ్లపిత్తము, స్త్రీలకుకలుగు ప్రదరవ్యాధులు, శరీరతాపము, లింగతాపము, వీటినిహ

రింపజేయును ఈ సేవనచే వృద్ధుడుకూడ యౌవనవంతుడగును నపుంసకుడు పుంస్త్వ
మునుపొందును, గొడ్డురాలు సంతాన వంతురాలు అగును శివునిచె చెప్పబడిన ఈ
సంతాన పూర్ణాకరసు, సర్వరోగములను వెంటనే నశింపజేయును

కజ్జలి, వసంత కుసుమాకరమ్

శ్లో॥ హేమతారప్రవాలంచ వజ్రివైఢూర్య మౌక్తికం । అభ్ర
కం మృతలోహంచ ద్విగుణం సూతభస్మకం। వంగంచాపి వైక్రాంతం
నాగభస్మసమాంశకం । సర్వాణిచసమాదాయఅశ్వగంధా విదారికా ।
రంభాగోక్షురశాల్మలీ ఇక్షువాశాశతావరీ । మృణాలచందనోశీరజా
తీపుష్పంచవాలకైః । ద్రాక్షాఖర్జూరకూష్మాండ కదల్యాస్థికసారకైః।
మర్దయిత్వాపృథక్ త్రీణి దినసాని మనుత్తమః । ఘనసారంమృగనాభిం
ప్రత్యేకమేకభాగకం । మేలయిత్వాప్రయత్నేన లవంగకుంకుమైర్ద
వైః । మాలతీజాతిపుష్పైశ్చ నిశాగరుశతపత్రి । సమస్తపుష్పజాత్యా
చ పన్నీరేణచభావయేత్ । కుసుమాకరవిఖ్యాతో వసంతపదపూర్వకః।
అనుపానవిశేషైశ్చ వల్లమాత్రనిషేవణాత్ । ఇక్షుమేహం మధుమేహం
బహుమూత్రం చతంతుకాం । రక్తమేహంమూత్రకృచ్ఛం అశ్మరీంపిష్ట
మేహకం । లాలామేహం వసామేహం హారిద్రాశుక్లమేహకం । వివిధాం
శ్చప్రమేహాన్ నాశయేన్నాత్రసంశయః । రక్తపిత్తం చామ్లపిత్తం నారీ
ణాంప్రదరంతథా। క్షయశోషారుచిశ్వాసకాసపాండ్వా మయాన్ హరేత్।
ఛర్దిహిక్కామపస్మారం ఉన్మాదంమూర్ఛరోగకం। అంగదాహం లింగ
దాహం వృద్ధోపితరుణాయతే । నపుంసోపుంస్త్వమాప్నోతివంధ్యాపుత్ర
వతీభవేత్ । సర్వరోగాణాహరత్యేషః వృష్యం చైవరసాయనం ।
ఆయుర్మేధాబలకరం నవనాథేనభాషితః ॥

వ్యా॥ సువర్ణము, రజతము, పగడములు, వజ్రము, వైఢూర్యము, ముత్యములు,
అభ్రకము, లోహము, వీటియొక్క భస్మము, ఒక్కొక్కభాగము, రసభస్మ 2భా, వంగము
సీసములు, వైక్రాంతము, సీసము, వీటిభస్మములు, ఒక్కొక్క భాగము, వీటినన్నిటిని
ఖల్వమందుంచి, పెన్నేరు, నేలగుమ్మడి, అరటిదుంప, పల్లేరు, బూరుగ, చెరుకు, అడ్డ
సరము, పిల్లిపీచర, తామరతూండ్లు, మంచిగంధము, వట్టివేరు, జాజిపువ్వులు, కురువేరు
ద్రాక్షపండ్లు, ఖర్జూరకాయలు, బూడిదగుమ్మడికాయ, అరటిస్తంభములోని రసము,

ఆల్లము, పాలుగడ్డ, ఖీటిస [illegible] శ్రేష్ఠముగా [illegible] సి గోజాలు మర్దించి పచ్చ కర్పూరము 1 భా, కస్తూరి 1 భా [illegible], [illegible]వ పువ్వు, మాలతీ పుష్పములు, జాజపువ్వు, [illegible] [illegible]కములైన పుష్పజాతులు, వీటిరసములు [illegible] [illegible], [illegible] మా పరమ చెడి [illegible]గు [illegible] ప్రమూర్చను సేవించిన ఇవి మేహములు, మధుమేహ [illegible], [illegible] హము, [illegible] మేహము, మూత్రకృచ్ఛ్రము, [illegible], [illegible] హము, [illegible] మేహము, హారిద్రా మేహము, శుక్లమేహము, [illegible] ప్రమేహములు, వీ [illegible] నశింప చెయును రక్తపిత్తము, ఆమ్లపిత్తము, శ్వేత ప్రదరములు, క్షయము, [illegible], అరుచి, శ్వాస, కాస, పాండువ్యాధి, [illegible] [illegible], [illegible], ఉన్మాదము, మూత్రరోగము, [illegible] తాపము, [illegible] తాపము, వీటి [illegible] పజేయు [illegible] నచే [illegible] [illegible], [illegible] కలవారు, [illegible], సంతానముకలిగి, అగురు, సర్వ [illegible] [illegible] రసాయనము [illegible], ఆయుర్వృద్ధి, బుద్ధిబలము, [illegible] [illegible] [illegible]

మహావసంతకుసుమాకరం.

(వంటయోగం)

శ్లో॥ సువర్ణ తామ్రముక్తంచ వైక్రాంతం తీక్ష్ణమాయసం । ముక్తాఫలం విద్రుమంచ పారదం గంధకంతథా । ప్రత్యేకంచైవ భాగంచ నాగంవంగంచ కాంతకం। అభ్రకంచశిలాచూర్ణం చంద్రదంవజ్రంచటంకణం । ప్రత్యేకం వేదభాగంచ ఉత్పలద్రవమర్దితం । వాశావిదారీ కూష్మాండ చందనోశీరవాలకైః । మర్దితం త్రిదినంగాఢం కాచకుప్యాంతు నిక్షిపేత్ । పాచితం తు క్రమేణైవ ఏకరాత్ర మతంద్రితః । సాంగశీతిలముద్ధృత్య పునఃఖల్వే వినిక్షిపేత్ । గుడూచీసత్వసింధూరం ప్రత్యేకం వేదభాగకం । ఘనసారం మృగనాభిం ప్రత్యేకం చైకభాగికం । ఖల్వమధ్యే వినిక్షిప్య సర్వంసం మిశ్రితంతథా । శతపత్రరసేనైవ గన్యమర్ద్యేనచాష్టధా । ముసలీక్షురగణనాష్ట ఉశీరంవాలకంతథా । భావయేదష్టరాత్రాణిహారిద్రాద్వయజీరకైః । రంభాకాండ రసేనైవ భావయేదష్ట రాత్రకం । ఇందీవరం చవరీచ చందనద్వయజాతిభిః । సమస్తపుష్పజాత్యాచ భావయేదష్టవారకం । వసంతకుసుమాకర నామ్నాయం మహచ్ఛబ్ద విభాసితం । ద్వివల్లంవాధవల్లంవా అనుపాన నిషేవితం । నానా మేహ

ప్రశమనం మూత్రకృచ్ఛ్రం తథాశ్మరీం । క్షయంపాండుంచ పిత్తంచ అంగదాహంతథైవచ । కరపాదదాహం శూలం నేత్రదాహం శిరోరుజం। అతిమూత్రం మధుమేహం కాసంశ్వాసం తథార్శసం । ప్రదరం యోని శూలంచ వంధ్యాదోషంచ యోషితాం । వృష్యం రసాయనం శ్రేష్ఠం బుద్ధింద్రియబలప్రదం॥

వ్యా॥ సువర్ణము, తామ్రము, మాండూరము, వైక్రాంతము, తీక్ష్ణలోహము, ఇనుము, ముత్యములు, పగడములు, వీటిభస్మలు, వకొక్కభాగము, శు పాదరసము 1 భా, శు గంధకము 1 భా, సీసము, వంగము, కాంతము, అభ్రకము, శిలాజతు, వెండి, వజ్రములు, టంకణము, వీటిభస్మములు, నాలుగేసి భాగములు, వీటిని నల్లకలువ, అడ్డసరము, నేలగుమ్మడి, బూడిదగుమ్మడి, మంచిగంధము, వట్టివేళ్ళు, కురువేరు, వీటిరసములచె ఏడేసిరోజులు ప్రత్యేకముగా మర్దించి కాచనుప్పెయందుంచి వాలుకాయంత్రమందు క్రమాగ్నులచె వకరోజువుడుకును సాంగశీతలమునతీసి ఖల్వమందుంచి, అప్పనత్తు 4 భా, రససిందూరము 4 భా, పచ్చకర్పూరము 1 భా, కస్తూరి 1 భా, కలుపుకుని పద్మములు, దవుపాలు, నేలతాడి, వెదురు, వట్టివేరు, పసుపు, మామిడిపసుపు, జీలకర్ర, అరటిసారము, నల్లకలువ, పచ్చిపెసర, మంచిగంధము, ఎర్రచందనము, జాజిపువ్వులు, అరటికముల పువ్వులు, వీటిరసములచె ప్రత్యేకముగా ఏనిమిదేసి రోజులు భావనచేసుకున్న, 'మహావసంతకుసుమాకరము'నబడును దీని రెండు వల్లముల ప్రమాణము, లేక వల్లప్రమాణము, అనుపానవిశేషములచె సేవించిన, సమస్త ప్రమేహములను, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, క్షయ, పాండు, పైత్యవ్యాధులు, శరీరతాపము, కాళ్ల చేతులు మంటలు, శూల, కళ్లమంటలు, తలనొప్పి, అతిమూత్రము, మధుమేహము, కాస, శ్వాస, మూలవ్యాధి, స్త్రీలకు కలుగు శ్వేతరక్త ప్రదరములు, యోనిశూల, వంధ్యాదోషము, వీటిని నశింపజేయును ముసలితనము రోగములను పోగొట్టును వీర్యవృద్ధి, బుద్ధిబలము, వీటిని కలుగజేయును

వసంత కుసుమాకరం

(వంట యోగం) ప్రకారాంతరం

సీ॥ హాటకరౌప్యకాంతా భ్రకభస్మముల్ రసగంధకంబు లింపె సగసమము । గూర్చిచిలెస్సగా గోక్షీరములనూరి గుళికలు గావించి కుప్పెనుంచి । త్రివిధాగ్నులం దొక్కదినము వాలుకాయంత్రాన నొండి యౌషధమునకు సమము । పగిడము త్రియ సీసతగరభస్మంబులు రస భూతి రససిందురమును మరియు । కస్తూరియును పచ్చకర్పూరమును మంచి కుంకుమపువ్వునుగూర్చి ద్రాక్ష । పళ్ళ ఖర్జూరపండుల నుసిరిక

పండుల నరటిపండుల రసముల । [illegible]యు మల్లెపూల రసంబుల
మర్దించి పూటకు మూషమెత్తు । మధ్వాజ్య[illegible]మున్ మధురోష్ణ
ధారలు మొదలుగా ననుపానములను గొనుచు । మధురాన్నపానమున్
మాంసమద్యంబును బహువిధ[illegible]మున్ పలములమర । [illegible]యింప
దేహసంపుష్టి తుష్టియు దృష్టిగలిగించు సంపూర్ణకామ[illegible]ంబు । కాంతి సుఖ
నంబు సంతానకరణంబు । నాయురారోగ్యవృద్ధి [illegible]నవని నిన్వవసంత
కుసుమాకరమున । జయాంతరంగ [illegible] శ్రీరంగ [illegible]
తురంగా॥

వ్యా॥ [illegible], [illegible], కాంతభస్మ, [illegible], [illegible], గంధ
కము, ఇవి సమభాగములు గ్రహించి [illegible] [illegible] [illegible] పెట్టి
నుంచి వాలుకాయంత్రమున అగ్నిత్రయముచే [illegible] [illegible] భస్మ, ముత్య
భస్మ, సీసభస్మ, [illegible]గభస్మ, [illegible]భస్మ, రససిం[illegible] [illegible], పచ్చకర్పూరము,
కుంకుమపువ్వు, ఇవన్నియుకలసి [illegible] [illegible] [illegible] కల [illegible]
ద్రాక్షపండ్లు, ఖర్జూరపండ్లు, ఉసిరిపండ్లు, [illegible], [illegible], మల్లెపువ్వులు,
ఈటి రసములచే మర్దించి పూటకు మాషప్రమాణ [illegible] [illegible], [illegible],
పంచదార, తియ్యటి ఉగ్గధారలు మొదలగు ననుపానములు [illegible] తియ్యటి
అన్నపానములు, మాంసము, మద్యము, అనేక [illegible] [illegible]ంటకములు, [illegible]
భుజించుచుండిన శరీరపుష్టి, మనస్సంతోషము, దృష్టి[illegible], [illegible]కము, [illegible]
కాంతి, సుఖము, సంతానము, ఆయుర్వృద్ధి, ఆరోగ్య[illegible] [illegible] [illegible]
మాకరము కలుగజేయును

క్షయరాజ మృగాంక రసం

సీ॥ పాలు తామ్రము విభూతిపాల్ రెండుమణుగుల గంధకంబును
తాళకంబును నట్టె । పాళ్ళు రెండును సూతభస్మంబు గలవేసి తద్భాగ
హేమ భస్మంబునొసగి । మేకపాలను యిన్ని యేకంబుగా నూరి గవ్వల
దొలనిండ కలకముంచి । గంటుపై వెలిగారంబు మెత్తగాపాలతో నూరి
లేపనముచేసి । కుండలోపలబోసి మృత్తిక బూసిగజ పుటంబుగ చేసి
కడకుదీసి । గవ్వలోని చూర్ణ యోగము దీసియహివల్లి యార్ద్రిక
స్వరసాల యదియునూరి । కణికలు రాజమృగాంకంబు గావించి యా
మాయిదోడోన హరణమయిన । అనుపానములతోడ నడిగెత్తుగ

ఫూటచొప్పున సేవించి । యుప్పుపులుసు ఆవనూనెయు నెయ్యి నత్యూ ష్ణముల మాని । విసుగకన్నంబు పెసరపప్పు కుడుచుచుండిన రోగకుల మెల్ల శాంతించు బహువిధక్షయములు బాసిపోను । అరుచిమందాగ్ని గుల్మరిక్తార్శ శూలపాండు । శోఫాంతరాధ్మాన వాయుకీల । శ్వాస కాసాతిసారముల్ శాంతినొదగు । రక్తగతమైన జీర్ణజ్వరంబు లుడుగు॥

టీ॥ తామ్రభస్మ 1 భా, శు మణిశిల, 2 భా, శు గంధకము 2 భా, శు తా లకం 2 భా, రసభస్మ 2 భా, సువర్ణభస్మ 2 భా, విటిని మేకపాలచేనూరి గవ్వలయం దుంచి మేకపాలచే నూరుడిన వెలిగారముచె ఆగవ్వల ముఖములుమూసి ఖండలో వుంచి మూకుడు కప్పి సందు బంధనముచేసి గజపుటమువేసి తీసి గవ్వలయందలిచూర్ణము తీసి, తమలపాకులు, అల్లము, చిత్రమూలరసములచే నూరి పప్పెలు కట్టుకనిన రాజమృ గాంకమనుదును ఇది అయూవ్యాధిహారకమైన అనుపానములతో పూటకు అడ్డిగయె త్తు సేవించవలె, ఉప్పు, పులుసు, అవ, నూనె, నెయ్యి, వేడిచేయుపదార్థములు వీటిని మాని, పెసరపప్పు అన్నము, విసుగులేకుండ తినుచుండిన, అన్నివిధములైన రోగము లు, అన్నిక్షయలు, అరుచి, అగ్నిమాంద్యము, గుల్మము, రక్తార్శస్సు, శూల, పాండు, వరజు, కడుపుబ్బు, కడుపుఉబ్బరము, వాతవ్యాధులు, శ్వాస, కాస, అతిసారము, జీర్ణమై రక్తగతమైన జ్వరములు, వీటిని శాంతి పొందించును

మహామృగాంకరసం.

శ్లో॥ నిరుద్ధభస్మ సౌవర్ణం ద్విగుణంభస్మ సూతకం । త్రిగుణం భస్మ ముక్తోత్థం శుకపుచ్ఛం చతుర్గుణం । మృతరౌప్యంచ పంచాంశం తారిభస్మ చతుర్గుణం । సప్తభాగం ప్రవాలంచ రసతుల్యంచ టంకణం । సర్వమేకత్రసంమర్ద్య త్రిదినంలుంగవారిణా । తతశ్చగోలకంకృత్వా శోష యిత్వాఖరాతపే।లవణైఃపాత్ర మాపూర్యతన్మధ్యేగోలకంక్షిపేత్ । తన్ము ఖంతు మృదారుద్ధ్వాపచేద్యామచతుష్టయం' ఆకృష్య చూర్ణితంసర్వం ప్రదేయం పూర్వభాగికం । వజ్రంవాతదభావే వైక్రాంతంతత్సమాంశకం। మహామృగాంకః ఖలుసిద్ధవమ్రీనందినాథ ప్రకటీకృతోయం । వల్లోస్య సేవ్యోమరిచాజ్యయుక్తః సేవ్యోథవా పిప్పలికాసమేతః । తత్రోపచారాః కర్తవ్యాస్సర్వే క్షయగదోదితాః । ముద్గంఘృతంచ భోక్తవ్యం త్యా జ్యం సూతవిరోధియత్ । యక్ష్మాణం బహురూపిణం జ్వరగణం గుల్మం

తథావిద్రధం మహా[illegible] [illegible] కాసమురుచి [illegible] వాంఛించ మూర్ఛా
భ్రమం । అష్టావేపమహా[illegible] [illegible] పాండ్వామయం [illegible] కామ[illegible]।
ప[illegible]సకలగ్రహా[illegible] [illegible] [illegible] ధా[illegible]యేత్ ॥

వ్యా॥ [illegible] 1 [illegible] 2 [illegible] 3 [illegible], శు గం[illegible]
క[illegible] 4 [illegible], [illegible] [illegible], [illegible], పగడభస్మ 7 [illegible],
శు టంకణము 2 [illegible], [illegible] [illegible] [illegible] [illegible] ఉంచ [illegible]
[illegible] పూయ[illegible] [illegible] [illegible] [illegible] [illegible] సకరుండుయుంగ [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] సంధ[illegible] [illegible] నాలు
గురు[illegible]ములు [illegible] [illegible] [illegible] భస్మ 1 [illegible] [illegible]
[illegible] [illegible] సమానము [illegible] కలు[illegible] [illegible]యుడు [illegible] సి [illegible]
మహా[illegible]గాంకమ [illegible] [illegible] [illegible] [illegible] [illegible]ప్రమాణము [illegible]
యాల చూర్ణము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
వ్యాధియందు చెప్పబడిన [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
పుచ్చుకొనవలెను [illegible] [illegible] [illegible] [illegible] [illegible]లయును [illegible]నేక
[illegible]లైన క్షయ, [illegible] [illegible], గుల్మము, [illegible], [illegible], స్వా
[illegible], దగ్గు, [illegible], [illegible], [illegible], భ్రమ, వాతవ్యాధి [illegible] [illegible] ఎ
మిది మహావ్యాధులు, వ్యాధిసముదాయములు, [illegible], [illegible], పైత్యవ్యాధులు,
సమస్తగ్రహములు, ఇతరమైన అనేక వ్యాధులు, [illegible]నశింపజేయును

మహామృగాంక రసమ్

శ్లో॥ శుద్ధసూతం స్వర్ణభస్మజంబీరైర్మర్దయేద్దినం । తయోర్ద్వి
గుణితం తామ్రం త్రిభిస్తుల్యంతుగంధకం । టంకణంగంధకార్ధంచ సర్వం
జంబీరజైర్ద్రవైః । మర్ద్యంచతుర్యామంగోలం వస్త్రేణబధ్వా విపాచయేత్
డోలాయంత్రేచారనాలే యామమాద్ధృత్య శోషయేత్ । తతోమృణ్మ
యభాండాం తర్లవణం చాంగులద్వయం । ఊర్ధ్వాధశ్చాపిసకృత్వాచ
గోలకంవస్త్రవేష్టితం।లవణైఃపూరయేద్భాండేమధ్యేధృత్వాదినంపచేత్।
పాచ్యంక్రమాగ్నినా సిద్ధోరసోమహామృగాంకక. । అనేనైవప్రకారేణ
మృగాంకానాన్పాచయేద్రసాన్। రాజరోగనివృత్త్యర్థం దేయంసితాజ్యసం
యుతం । దశభిర్మరిచైస్సార్ధం పిప్పలీమధునాపివా ॥

వ్యా॥ శు రసము 1 భా, సువర్ణభస్మ, 1 భా, వీటిని నిమ్మకాయలరసముచే ఒకరోజు మర్దించి, తామ్రభస్మ, 4 భా, శు గంధకము 6 భా, శు టంకణము 3 భా, వీటిని నిమ్మకాయలరసముచే నాలుగుఝాములు మర్దించుకొని ఒట్టయందు మూటకట్టుకొని డోలాయంత్రమందు కలియందు ఒకఝాము ఉండునట్లు తీసి ఎండించి ఒక కుండలో రెండుఅంగుళముల ఉప్పునుపోసి చుట్టుప్రక్కల, 8, అంగుళములఉప్పుపోసి ఆమందుమూటను ఆ ఉప్పుమధ్యయందుంచికొని ఆఉప్పుచే కప్పి ఒకరోజు క్రమాగ్నులచే వండుకొనవలయును ఇట్లు సిద్ధమైనది, మహామృగాంకరసమ, నబడును ఈవిధము గనే మృగాంకరసములను వండుకొనవలయును ఇది రాజయక్ష్మపోవుటకై పంచదార నెయ్యి, మిరియాలచూర్ణము, పిప్పలిచూర్ణము, తేనె, వీటితో యివ్వవలయును

మృగాంకరసం

శ్లో॥ రసభస్మ స్వర్ణభస్మ నిష్కం నిష్కం ప్రకల్పయేత్ । శంఖగంధక ముక్తానాం ద్వౌద్వౌ నిష్కౌతు చూర్ణయేత్ । ముక్తాభావేవరాటోవా రసభాగంచ టంకణం । వహ్నిగోక్షుర క్వాథేన మర్దయేత్ప్రహరద్వయం । తద్గోలకం విశోష్యాథ భాండే లవణపూరితే । పచేద్యామ చతుష్కంచ మృగాంకోయం మహారసః । రోగరాజనివృత్యర్థం చతుర్గుంజామితం ఘృతైః । దాతవ్యం మరిచైస్సార్థం పిప్పలీ మధునాపివా॥

వ్యా॥ రసభస్మ, 1 భా, సువర్ణభస్మ, 1 భా, శంఖభస్మ 2 భా, ముత్యాలభస్మ, అభావమందు గవ్వలభస్మ, 2 భా, శుటంకణం 1 భా, వీటిని, చిత్రమూలము, పల్లేరువీటిరసములచే రెండుఝాములు మర్దించి ఉండచేసి ఎండించి ఉప్పుచేనింపబడిన కుండయందుంచి నాలుగుఝాములువండుకొని నాలుగుగుంజల ప్రమాణమునెయ్యి, మిరియాల చూర్ణముతోగాని, పిప్పళ్ళచూర్ణము, తేనెవీటితోగాని యిచ్చిన ఈ మృగాంక రసము, రాజయక్ష్మను నివర్తింపజేయును

లఘు మృగాంకరసం

శ్లో॥ రసభస్మ హేమభస్మ తుల్యంగుంజాద్వయం పృథక్ । పూర్వవదనుపానేన మృగాంకోయం క్షయాపహం । ఛాగ దుగ్ధానుపానేన పథ్యంచైవ యథాక్రమం॥

వ్యా॥ [illegible] కలుపక [illegible] గురిగింజల
ప్రమాణము [illegible] మేకపాలు [illegible]
మైన పథ్యము [illegible]

[illegible] మృగాంక రసం

శ్లో॥ రస [illegible] చ [illegible] హేమ [illegible] । మృత
తామ్రస్య [illegible] గంధక [illegible] గద్యమే
కీకృత్వావి [illegible] యేత్ । [illegible] టంక
ణం । పిష్ట్వా తేనముఖం [illegible] యేత్ । [illegible]
గజపుటే పాచ్యం [illegible] యేత్ [illegible] కోయం
చతుర్గుంజ [illegible] క్షయేత్ ।
[illegible] యేకాసే
జ్వరే పాండు గ్రహణ్యామతిసార కే॥

వ్యా॥ రసభస్మ 3 భా [illegible] భస్మ 1 భా, [illegible] 1 భా, [illegible] 2
భా, శుగంధకము 2 భా, [illegible] 2 భా, [illegible] కల్వాలయం
దుంచి మేకపాలతో టంకణము [illegible]
గుంచి మూసదు కప్పసంధి [illegible]
శీతలమున తీసి, చూర్ణము [illegible]
గురిగింజల ప్రమాణము, 19 మిరియములు, 10 [illegible] తో
క్షయ, దగ్గ, జ్వరము, పాండు, గ్రహణి, [illegible] యిలాపిలను

రత్న రాజ మృగాంక రసం

శ్లో॥ నీలం వజ్రంచ వైడూర్యం [illegible] ప్రవాలకం ।
గోమేదికం మౌక్తికంచ మాణిక్యం [illegible] గకం తామ్రం [illegible]
భ్రకం కృష్ణం కాంతసింధూర స్వర్ణకం । గంధం సూతం విషం తాలం
సమాంశం చిత్రకద్రవై । [illegible] వాలుకాయంత్ర
కేపచేత్ । త్రిదినం లక్షణాద్యు క్తం సాంగశీతల ముద్ధరేత్ । మర్దయే
చ్చూర్ణ మాఖ్యాతం రత్న రాజ మృగాంకకం । [illegible] మాష మాత్రంచ
భక్షయేత్ క్షయరోగ [illegible] త్ ॥

వ్యా॥ వెలము, వజ్రము, వైడూర్యము, పచ్చలు, పగడములు, గోమేదికము, ముత్యములు, కెంపులు, పుష్యరాగములు, తామ్రము, లోహము, అభ్రకము, మాంమారము, కాంతము, సువర్ణము, వీటి భస్మములు శు, గంధకము, శు రసము, శు నాగి శు తాళికము ఇవి సమభాగము. చిత్రమూలము, శుం - ఠీటిరసములచె మర్దించి కొంచము స్పోయందుంచి పది వాలుకాయంత్రమందు మూడుగోజులు యథావిధిగా వండుము తాంగ తెలమునచిసి, నూరుమనవలయును ఈ రత్నరాజమృగాంకము, మాష ప్రమాణము ఇక్షించిన, క్షయను నశింపజేయును

మౌక్తిక రాజ మృగాంక రసం

శ్లో॥ రసెనతుల్యం కినకం తయోస్తునామ్యేన యుంజ్యాన్నవమౌక్తికాని రసప్రమాణాంశబలిం ప్రిభాగ, క్షారశ్చసర్వంతుషవారిణాతు। సంమర్ద్యవస్త్రేణసిధాయగోలం దినంపచేత్తం లవణేనపూర్ణే। భాండేమృగాంకోయమతిప్రగల్భః క్షయామ్నిమాంద్యగ్రహణీగదేషు। సాజ్యోషణాభిర్మధుపిప్పలీభిర్వల్లోస్య దేయోనతతోధికస్తు। పథ్యంహితంశీతలమేవయోజ్యంత్యాజ్యం సదాపిత్తకరం విదాహి॥

వ్యా॥ శు రసము 1 భా, సువర్ణభస్మ 1 భా, ముత్యభస్మ 2 భా, శు గంధకము 1 భా, శు టంకణము 3 భా, ఇవన్నియు తాండ్రకషాయముచే నూరుకుని మాత్రలు చేసుకుని మట్టిపూసిన వస్త్రమందుంచికుని దానిని ఉప్పుచే నిండించబడిన భాండమందుంచి ఏకరోజు వండవలెను గాఢమైన ఈ మృగాంకరసము, నెయ్యి, మిరియాల చూర్ణముతోను, తేనె పిప్పళ్ళచూర్ణముతోను, వల్లప్రమాణము, క్షయ, అగ్నిమాంద్యము, గ్రహణిరోగము, వీటియందు యివ్వవలయును. వల్లప్రమాణము కంటె ఎక్కువ యివ్వకూడదు హితకరము, శీతవీర్యముకల పదార్థములనె యివ్వవలెను పైత్యజనకములు, తాపజనకములు అగు పదార్థములను ఎంతమాత్రము సేవించరాదు.

నవరత్న రాజమృగాంకరసం

శ్లో॥ సూతంగంధక హేమతారరసకం వైక్రాంతకాంతాయసం। వంగంనాగ పవిప్రవాలవిమలా మాణిక్యగారుత్మతం। రౌప్యం మౌక్తిక పుష్యరాగజలజం వైడూర్యకం శుల్బకం। శుక్తిస్తాలక మభ్రహింగుల శిలాగోమేదనీలంసమం। గోక్షూరైః ఫణివల్లి సింహవదనా ముండీకణా

చి[illegible]త్రమూలం [illegible] [illegible]వై [illegible]
పత్రికా [illegible] [illegible] త్వచ [illegible]
[illegible] [illegible] ప్పృథక్ [illegible]
[illegible] [illegible] [illegible]దినం । [illegible]
య [illegible] [illegible] వత్సర్వాత్తుల్య
విభాగ[illegible] [illegible] రసాయనం [illegible]
శ్రీశంకరేణా[illegible] [illegible] పాండ్వామ
యే । వాతవ్యాధి [illegible] విం[illegible]తిం । [illegible]యో
జ్యంచ [illegible] [illegible] [illegible]యే । [illegible] ది
[illegible] [illegible] [illegible]
[illegible]నాపస్మారవా[illegible] [illegible] [illegible] సర్వ
జ్వరాన్నా[illegible] [illegible] [illegible] [illegible]
వసం । ప్రౌ[illegible] [illegible] [illegible] । [illegible]
రాజమృగాంక[illegible] [illegible]

వ్యా॥ శు రసము, శు గంధకము, [illegible] జత [illegible] శు, కసరి, [illegible] తభస్మ, కాంతభస్మ, లోహభస్మ, వంగభస్మ, సీస భస్మ, వజ్రభస్మ, పగడభస్మ, [illegible]లభస్మ, మాణిక్యభస్మ, మరకతభస్మ, హేమమాక్షికభస్మ, ముత్యభస్మ, [illegible]గ భస్మ, శంఖభస్మ, వైక్రాంతభస్మ, తామ్రభస్మ, ముత్యపుచిప్పలభస్మ, శు [illegible]కము, అభ్రకభస్మ, శు ఇంగిలీకము, శు మణిశిల, [illegible] భస్మ, [illegible]లములభస్మ, ఇవన్నియు సమభాగములు గ్రహించి, పల్లేరు, తమలపాకులు, అడ్డసరము, [illegible]డసరము, పిప్పళ్లు, చిత్రమూలము, చెరుకు, తిప్పతీగ, మారేడు, గంజాయి, ద్రాక్షపండ్లు, పిల్లిపీచర, గలిజేరు, శతపత్రిక, బూరుగ, అరెప్పువ్వు, జాజికాయలు, [illegible]లాచెకుష్టయము, దాల్చిన చెక్క, లవంగములు, కంకోలములు, నాగకేసరములు, వీటిరసములచె ప్రత్యేకముగా ఏడేసిసారులు భావనచెసుకుని మాత్రలుచెసుకుని, మట్టిచె పూయబడినవస్త్ర [illegible] [illegible] ఉప్పుచే నింపబడినకుండయందు మృగాంకరసమువలెనే క్రమాగ్నులయందు ఒక రోజు వండుకుని తీసి పూర్వమందుచెప్పబడిన రసములచేతిరిగి పూర్వమువలెనే భావన చెసుకుని పచ్చకర్పూరము, కస్తూరి సమభాగములు కలుపుకుని మిర్యాలుకట్టుతోవసల యును ఇదిమిక్కిలి గోపనీయము రసాయనంబు, శంకరునిచె చెప్పబడినది గురిగింజ ప్రమాణము, సైంధవలవణము, పిప్పలిచూర్ణము, తేనె, వీటితో సేవించిన, సంజ, పాండువ్యాధి, ఉపద్రవములతోకూడిన వాతవ్యాధులు, ఇరువదిమేహములు, వీటిని నశింపజేయును కరక్కాయచూర్ణము, బెల్లము, వీటితోయిచ్చిన కఠినమైన, అంత

ర్మాత్రయమైన వాతరక్తమును నివారింపజేయును. అప్పుడు, పప్పళ్ళమిశ్రమము, తేనె, వీటి తో సేవించిన, కడుపుఉబ్బరము, [illegible], [illegible], అగ్నిమాంద్యము, [illegible], అపస్మారము, వాతోదరము, శ్వాస, సంగ్రహణి, [illegible], సమస్తజ్వరములు, క్షయ, వీటి నివారింపజేయును. ధాతువృద్ధి [illegible] యౌవనవంతులైన [illegible] ఈ 'రాజమృగాంకరసమును' ఆయా అనుపానములతో సమయోచితముగ వాడింపజేయును.

నవరత్న మహారాజమృగాంక రసం

శ్లో॥ రసభస్మ త్రిభాగంచ షడ్భాగం హేమ భస్మకం। మృతతామ్రం చైకభాగం ద్విభాగం రౌప్యభస్మకం తత్తుల్యభాగ వంగాచ వజ్రమేకం చతుర్గుణం। గోమేదకంచ ద్విగుణం కాశ్మీరం సప్తమౌక్తికం। పద్మరాగేంద్ర నీలంచ రాజావర్తం తథైవచ। గరుడోద్గారవైక్రాంతం ప్రవాలం హేమమాక్షికం। లోహంకాంతం వ్యోమగంధం పంచభాగం పృథక్పృథక్। కదళీకంద నారేణమాలతీ పుష్పజద్రవైః। ఉశీరద్వయ నారేణ గస్తీరేణ విమర్దయేత్। ఏలాలవంగ సారేణ ఘనసారస్తతావరీ। ముసలీమూల నారేణమర్దయేచ్చ పృథక్పృథక్। త్రియామం వాలుకాయంత్రే పాచయేత్క్రమలాగ్నినా। స్వాంగశీతల ముద్ధృత్య పూర్వద్రావైర్విమర్దయేత్। మహారాజమృగాంకోయం రాజయక్ష్మరుజాపహం। కాసశ్వాసకాసంచ పాండుకామల హృద్రుజాన్। మహోదరార్శో గ్రహణీ వాతపిత్త హలీమకం। దీపనం వృష్యమాయుష్యం కాంతిశ్రీబల వర్ధనం। తుష్టిపుష్టికరం మేధ్యం సర్వరోగేషు యోజయేత్। వల్లక్రమమిదం సేవ్యందధ్యాజ్య మధుసంయుతం। పలితవిధ్వంసికామదం శుభదంతథా। మేహఘ్నం ప్రీతిదంసేవ్యం పరదృగ్జ్ఞానసాధనం। పాండ్వాదిగ్రహణీశూలమూత్రాఘాతాశ్మరీహరం। జ్వరఘ్నమతివృష్యంచ అతీవరతికారకం। మహారాజమృగాంకోయం సర్వరోగ హరంపరం॥

వ్యా॥ రసభస్మ, 3 భా, సువర్ణభస్మ 6 భా' తామ్రభస్మ 1 భా, రజతభస్మ 2 భా, సీసభస్మ, 2 భా, వంగభస్మ 2 భా, వజ్రభస్మ 1 భా, గోమేదకభస్మ, 4 భా, కుంకుమపువ్వు 2 భా, ముత్యభస్మ 7 భా, కెంపుభస్మ 7 భా, నీలభస్మ 7 భా,

వ్యా॥ సువర్ణభస్మ, రజతభస్మ, తామ్రభస్మ, వంగభస్మ, జ, నాగ, లోహభస్మ, అభ్రక భస్మ, మాక్షికభస్మ, యశదభస్మ, మణిభస్మ, ముత్యాలు, శంఖ, ఇవన్నియు సమభాగములు గ్రహించి నకస్తూరి యిటుకరసముతో, గుంటగలగర, చేప, నేరేడు, వీటి రసములచే ప్రత్యేకముగా మర్దించి చిన్నమాత్రలు ప్రవేహమునకు తగినపైన మాత్రలు, వారము, కరక, వీటివలన పుట్టిన మధుమేహము, వీటిని నశింపజేయును మధుమేహాంతకము ప్రమేహసముదాయమును నశింపజేయును

రక్తగుల్మాంతకరసం

శ్లో॥ తామ్రం దశగుణం స్యాత్ స్వర్ణపాదంకటుత్రికం। త్రికటు త్రిఫలాతుల్యా త్రిఫలార్ధమయోరజః। అయసార్ధం విషంచైవ సర్వాంసం మర్దయేన్నిత.। రక్తగుల్మాంతకోనామ సాధితం గుల్మనాశనం।

వ్యా॥ తామ్రభస్మ 10 భా, స్వర్ణభస్మ 1 భా, త్రికటుకములు ¾ భా, త్రిఫలములు ½ భా, లోహభస్మ 1/8 భా, విషము 1/16 భా, వీటినన్నిటిని కలిపి మర్దించి గోళకములుగా చేయవలెను. ఇది స్త్రీలకు సంభవించు రక్తగుల్మమును నశింపజేయును.

మహామేహాంతక రసం

శ్లో॥ సువర్ణం తామ్ర తీక్ష్ణంచ అయసం నాగవిద్రుమం। ముక్తా ఫలం కంబుకంచ పారదం గంధకం తథా। ఏతాని అర్ధభాగంస్యా త్పంచ భాగంచ రౌప్యకం। తత్సామ్యం కాంతలోహంచ సతుల్యం అభ్రకం తథా। తత్తుల్యం త్రపుసంచైవ శాల్మలీరసమర్దితం। కాచ కుప్యాం వినిక్షిప్య వాలుకాయంత్రె పాచితం। స్వాంగశీతలముద్ధృత్య ఖల్వ మధ్యే వినిక్షిపెత్। సర్వతుల్యం శిలామూర్ణం తత్పాదాంశంరసేంద్రకం। మృగాండజం అర్ధభాగంస్యా త్త్రిఫలారసమర్దితం। అమృతాచందనో శీరవటాశ్వత్థశతావరీ। ముసలీక్షురకేనాపి కన్యారసవిమర్దితం। వల్ల ద్వయ ప్రమాణంతు అనుపాన విశేషకైః। సేవితో మధుమేహంచ నానామేహ నివారణం। శుక్లమేహం మూత్రసారం మూత్రకృచ్ఛ్రం తథాశ్మరీం। వసామేహం సురామేహం మజ్జామేహంచ తాపకం। లింగ దాహం మూత్రదాహం శ్వేతరక్త ప్రదరం తథా। క్షయంపాండుం శ్వాసకాసం నిద్రానాశం శిరోవ్యథాం। మేహాంతకరసోనామ సర్వ మేహకులాంతకః॥

వ్యా॥ సువర్ణము, తామ్రము, తీక్ష్ణలోహము, ఇనుము, సీసము, పగడము, ముత్యములు శంఖములు, వీటిభస్మలు ప్రత్యేకముగా $\frac{1}{2}$ భా, శు రసము, $\frac{1}{2}$ భా, శు గంధకము $\frac{1}{2}$ భా, రజతభస్మ, 5 భా, కాంతిభస్మ, 5 భా, అభ్రకభస్మ 5 భా, వంగభస్మ, 5 భా, మారుగరసముచె మర్దించి కాచకుప్పె యందుంచి వాలుకాయంత్రమందు వండుకుని సాంగశీతలమునతీసి ఖల్వమందుంచి,* అమందుకు సమానభాగము శిలాజతుభస్మ, నాలగవభాగము, రససింధూరము, సగముభాగము కోడిగ్రుడ్ల పెంకలు, వీటినన్నిటిని, త్రిఫలములు, తిప్పతీగ మంచిగంధము, వట్టివేళ్ళు, మర్రి, పిల్లిపీచర, నేలతాడి, చెరకసముదాయము, కలుబంద, వీటిరసములచె మర్దించి అనుపాన విశేషములచె రెండువల్లముల ప్రమాణము, సేవించిన మధుమేహము, సమస్తమేహములు శుక్లమేహము, అతిమూత్రము, మూత్రకృఛ్రము, శర్కరి, వసామేహము, సురామేహము మజ్జామేహము, శరీరతాపము, మేఢ్రమందుమంట, మూత్రమునకు పోవునప్పుడు మంట, శ్వేత ప్రదరము, రక్తప్రదరము, క్షయ, పాండు, శ్వాస, కాస, నిద్రలేకపోవుట, తలనొప్పి, వీటిని ఈ మేహాంతకరసము, సర్వమేహములను నివారించును

మహామేహాంతకరసం

శ్లో॥ మాండూర స్వర్ణతారాభ్రకరవిరసశిలాజిత్ వైక్రాంతముక్తం । గంధంనాగం ప్రవాలాయసత్రపు భసితం కాంతభస్మాపి తుల్యం । లామజ్జావాలుకాశ్రీమలయజపయసా సప్తవారం ప్రపిష్ట్వా । సేవ్యోముద్గప్రమాణో యదిసకలరుజన్ హంతిమేహాంతకోయం । రక్తమేహం మూత్రకృఛ్రం ఉదకం శుక్లమేహకం । క్షయం పాండుంజ్వరం శోషం శ్వాసంకాసం తథారుచిం । అనుపాన విశేషేణ సర్వమేహ వినాశనం॥

వ్యా॥ మాండూరము, సువర్ణము, రజతము, అభ్రకము, తామ్రము, రసము, శిలాజతు, వైక్రాంతము, ముత్యములు, వీటి భస్మములు, శు, గంధకము, సీసము, పగడము, తీక్ష్ణలోహము, వంగము, కాంతము వీటి భస్మములు, ఇవి సమభాగములు గ్రహించి, వట్టివేళ్ళు, కురువేరు, మంచిగంధము, వీటి రసములచేతను, ఆవుపాలచేతను, ప్రత్యేకముగా ఏడేసిరోజులు నూరుకుని పెసరగింజలంత సేవించిన ఈ మేహాంతకము, సకల వ్యాధులను, రక్తమేహము, మూత్రకృఛ్రము, ఉదకమేహము, శుక్లమేహము, క్షయ, పాండు, జ్వరము, కృశించట, శ్వాస, కాస, అరుచి, వీటిని జయించును అనుపానవిశేషములచె సమస్తమేహములను హరించును

మహా మేహాంతకరసం

శ్లో॥ ద్వౌ భా[illegible] కనక భస్మతుల్యాం సూతంచ గంధకం । లోహ భస్మత్రయోభాగాశ్చత్వారో[illegible]రసభస్మకం । వంగభస్మ త్రిభాగం స్యాత్ త్రి భాగం నాగభస్మకం । ప్రవాలంమా[illegible]క [illegible]వ గరుడానాం సమ[illegible]మం। ఖల్వమధ్యే వినిక్షిప్య మాతులుంగరసేనచ । ఇక్షుఖం[illegible]డరసే [illegible] [illegible]వ ర్యారసేనచ । దినమేకం విమర్ద్యంతు ద్రాక్షాఖర్జూరసంయుతే । వటా శ్వత్థ కషాయైశ్చ త్రిదినంచవిమర్దయేత్ । ద్విగుంజేన ప్రమా[illegible]న [illegible]వ నీతేన సేవయేత్ । వాతమేహం శుక్లమేహం ఇక్షుమేహం చ కృ[illegible]కం। రక్తమేహం మూత్రఘాతం క్షయకాసజ్వరాపహం । మేహాం[illegible]కర సోనామ పూజ్యపాదేన భాషితం।

వ్యా॥ సువర్ణభస్మ 2 భా, [illegible], గంధకం 2 భా, లోహభస్మ 3 భా, [illegible]భస్మ 4 భా, వంగభస్మ, సీసభస్మ, పగడభస్మ, ముత్యభస్మ, పచ్చలభస్మ, [illegible] మూడేసి, భాగములు, ఖల్వమందుంచి, మాదీఫలములు, [illegible] [illegible], [illegible], ద్రాక్షపండ్లు, ఖర్జూరపండ్లు, వీటి రసములచె [illegible], [illegible], [illegible] వీటి కషాయములచె మూడేసి రోజులు, మర్దించిన[illegible], [illegible] [illegible], వెన్నతో సేవించిన, వాతమేహము, శుక్లమేహము, [illegible], మూత్ర[illegible], రక్తమేహము, మూత్రాఘాతము, క్షయ, కాస, జ్వరము, వీటిని నశింపజేయును ఈ మేహాంతకరసము, పూజ్యపాదునిచె చెప్పబడినది

మహామేహాంతక రసం

వ॥ సువర్ణభస్మ 1 భా, తామ్రభస్మ 1 భా, లోహభస్మ 1 భా, సీసభస్మ 1 భా, పగడభస్మ 1 భా, ముత్యభస్మ 1 భా, వజ్రభస్మ1భా, వైక్రాంతభస్మ 1 భా, శు రసము 1 భా [illegible] గంధకము 1 భా, రజత భస్మ 5 భా, కాంతభస్మ 5 భా, అభ్రకభస్మ 5 భా, వంగభస్మ [illegible], వీటిని కలుబంద, నల్లకలువ, త్రికటుకములు వీటిరసములచె మర్దించుకొని వాలుకాయంత్ర మందు వకరోజువండుకుని చల్లారనిదపతీసి, శిలాజిత్తు భస్మ, తిప్పసత్తు, పచ్చకర్పూరము, లవంగములు, జాజికాయలు, ఇవి ప్రత్యేకముగా మందులో నాలుగవవంతు, కస్తూరి ½ భా, ఇటులవీనిని

కలుపుకుని, తుంగగడ్డలు, వట్టివేళ్లు, మంచిగంధము, కురువేరు, వీటి రసములచే మర్దించుకుని మూడుగురిగింజల ప్రమాణము, పంచదార, వెన్న, తేనె, మొదలగు అనుపానములతో సేవించిన, ఇక్షుమేహము, అతిమూత్రము, మధుమేహము, సురామేహము, వసామేహము, హ రిద్రామేహము, శుక్లమేహము, పాండు, క్షయ, కృశించుట, దగ్గు, దౌర్బ ల్యము, ఉత్థాపన శక్తి లేకపోవుట కాళ్ళుచేతులుమంటలు, తలనాదు, నడుమునొప్పులు, మూత్రమునకు పోవునప్పుడుమంట, జీర్ణజ్వరము, అపీర్ణము, రక్తార్శస్సు, గ్రహణి, ప్రదరములు, మొదలగు వ్యాధులను పోగొట్టును. శరీరకాంతి, బుద్ధి కుశలత, ఇంద్రియబలమును గలుగ జేయుటయేగాక అనేకమంది స్త్రీలతో రమించు శక్తిని కలుగజేయును. ఈ మేహాంతకరసము, వీర్యవృద్ధిని జేయును ముసలితనమును వ్యాధు లను పోగొట్టును

మహామేహాంతకరసం

(స్వానుభవయోగం)

శ్లో॥ చతుర్భాగం హాటకంచ రసభస్మచ రౌప్యకం । తీక్ష్ణభస్మ వంగభస్మ నాగం వైక్రాంతమభ్రకం । శిలాచగంధకం చైవ ప్రత్యేకం త్రిశిభాగకం । సుమహారాత్రే క్షిపేత్ ఖల్వే త్రిఫలాద్రవమర్దితం ।మోద కాన్ ఛాయయాశుష్కాన్ ప్రపుటేత్సాంగశీతలం । ఉశీరచందన రసై శ్చత్వారో భావనాస్తథా । చతుర్గుంజా ప్రమాణేన శర్కరామధుసం యుతం । మధుమేహం ఇక్షుమేహం అంగతాపంచనాశయేత్ । ఉదకం శుక్లమేహంచ లాలాతంతు వినాశనం । క్షయమేకాదశంహంతి కాస శ్వాసంనిహంతిచ। లింగదాహం శిరోదాహంనానారోగాన్ని వారయేత్ । బలపుష్టికరం వృష్యం భక్షణాద మృతంభవేత్ । మేహాంతకరసోనామ్నా మూత్రరోగనివారణః॥

వ్యా॥ బంగారుభస్మ 4 భా, రసభస్మ, రజతభస్మ, తీక్ష్ణలోహభస్మ, వంగభస్మ, సీసభస్మ, వైక్రాంతభస్మ, అభ్రకభస్మ, శిలాజతుభస్మ, శు, గంధకము, ఇవిమూడేసి

భాగము లు, సమహా[illegible] [illegible] ల్వము [illegible] వస్త్రించవలెను మూత్ర
లుచెసునది ఎంతంచవలెను మూత్రముంగు [illegible] టయునే [illegible] సాంగశీతలమున
తీసి, పట్టివేస్తి పంచిగ [illegible] రసముల [illegible] నాలుగురెట్ల
అల్లప్రమాణము, [illegible], కాటేగా [illegible], [illegible] నాము. ఇది మేహ
ము, [illegible] రతాపము, [illegible], [illegible] హము, [illegible] మేహము, [illegible] మేహము,
ఏకాదశక్షయులు, కాస, శ్వాస, [illegible], [illegible], [illegible] రోగము
లను నివారించను [illegible] కీరపుష్ప, [illegible] [illegible]
[illegible] మేహాంతకరసము, సమస్త మూత్రసంబంధమైనవ్యాధులను నివారించును

క్రమవృద్ధిమహామేహాంతకరసం

సీ॥ ముందుగానొకపాలు ముత్యభస్మంబును పగడభస్మము [illegible]
డుపాళ్లబెట్టి । తామ్రభస్మము మూడునమును గ్రహించియు నాగభస్మము
నాల్గువరసగాను । అమర్చి [illegible] హము అయిదు భాగంబులు కాంతమాక్షి
[illegible] ఘనతగను । ఆరు లోకవాగముల్ [illegible] వంగి [illegible]
[illegible] నముగను । ఖల్వంబు [illegible] రసమున వృష్టి
బూరుగ చెరుకు పు[illegible]సమున । నాల్గుదినంబులు నమరంగమర్దించి పూ
టకొక్కరెత్త పుచ్చుకొన్న । వాతపైత్యశ్లేష్మ వ[illegible]రోగ పాండురోగంబు
మేహముల్ వా[illegible]వు । మూత్రరోగంబు క్షయలును మూర్ఛలణచు ।
సకలవ్యాధులను మాన్పను చాలియుండు । మేహాంతకరసంబను పే[illegible]
మేలు క్షేయు

వ్యా॥ ముత్యభస్మ 1 భా, పగడభస్మ 2 భా, తామ్రభస్మ 3 భా, నాగభస్మ
4 భా, లోహభస్మ 5 భా, కాంతభస్మ 6 భా, అభ్రకసింధూరము 7 భా, వంగభస్మ
8 భా, ఇటులంచి ఖల్వమందుంచి, కచూరాలు, [illegible], [illegible], చెరుకు, [illegible]
వీటిరసములతో నాలుగురోజులు మర్దించి పూటకు ఒకగురిజ పుచ్చుకొనిన, వాతవ్యాధులు,
పైత్యవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, [illegible]రోగములు, పాండురోగములు, మేహము
లు, మూత్రవ్యాధి, క్షయలు, మూర్ఛలు, సమస్తవ్యాధులను మాన్పును, ఈమేహాంతక
రసము, మిక్కిలిమేలుచేయును

మహామేహాంతకరసమ్ (వంటయోగం)

శ్లో॥ చతుర్భాగం హాటకంచ తామ్రకం రసభస్మకం । లోహం

తామ్రంగంధకంచ మాండూరం తాలమభ్రకం । విద్రుమంమౌక్తికం వజ్రం వైక్రాంతం నాగవంగకం । సర్వాణిచసమాయుక్తం ప్రత్యేకం త్రీణిభాగకం । సర్వమేకత్ర సంచూర్ణ్యఖల్వమధ్యేవినిక్షిపేత్ । న్యగ్రోధ త్రిఫలానీరై ర్మర్దితందినత్రయం। కాచకుప్యాం వినిక్షిప్యపాచితం సాంగ శీతలం । విశుద్ధకమఘనంచ పాదభాగం వినిక్షిపేత్ । మృగనాభిం వినిక్షిప్య చందనోశీరకైరసైః । చాతుర్జాతరసైర్భావం యామేయామేచ భావనాత్ । క్షిపేచ్చంద్రం భావనాంతే గుంజామాత్రప్రమాణతః అనుపానవిశేషేణ సర్వమేహాన్ వ్యపోహతి । నిశ్చితంతేన నశ్యంతి మధుమేహామతిధ్రువం ।బహుమూత్రం మహారోగాన్ కాసంశ్వాసంక్షయంతథా। జ్వరాతిసారమర్శసం కుక్షిగుల్మభగందరం । వివిధాన్ ప్రదరాన్హంతి రక్తపిత్తంచదారుణం । తత్తద్రోగానుపానేన సర్వరోగహరంపరం। వంధ్యాచలభతే గర్భం వృద్ధోపితరుణాయతే ।తుష్టిపుష్టికరం చైవవృష్యం చైవ రసాయం । మేహాంతకరసోనామ బ్రహ్మణానిర్మితంపురా॥

వ్యా॥ బంగారభస్మ 4 భా, రజతభస్మ, రసభస్మ, లోహభస్మ, తామ్రభస్మ, శు గంధకము, మాండూరభస్మ, శు తాళకము, అభ్రకభస్మ, పగడభస్మ, ముత్యభస్మ, వజ్రభస్మ, వైక్రాంతభస్మ, సీసభస్మ, వంగభస్మ, ఇవిప్రత్యేకముగా మూడేసి భాగములు, వీటిని ఖల్వమందుంచిమర్రి, త్రిఫలములు, వీటిరసములచే మూడురోజులు మర్దించుచుని కొచకుప్పెయందుంచుకుని వాలుకాయంత్రమందు ఉడికించి సాంగశీతలమునతీసి, శుద్ధిచేసిన శిలజిత్తు, పైమందులు నాలగవభాగము కలుపుకొని, పచ్చిగంధము, వట్టివేళ్లు, చాతుర్జాతకములు, వీటిరసములచే ఒక్కొక్కఝామము భావనచేసుకుని, పిదప పచ్చకర్పూరము, కలుపుకుని అనుపానవిశేషములచే గుంజాప్రమాణము సేవించిన, సర్వమేహములు, మధుమేహము, తప్పకనశించును మరియు ఇక్షుమేహము, శుక్లమేహము, అశ్మరి, తంతుమేహము, అతిమూత్రము, కఠినవ్యాధులు, కాస, శ్వాస, క్షయ, జ్వరము, అతిసారము, మూలశంక, ఉదరవ్యాధులు, గుల్మము, భగందరము, సమస్తశ్వేతరక్తప్రదరములు, కఠినమైన రక్తపిత్తము, వీటిని హరించును ఆయారోగానుపానములచే సమస్తరోగములను హరించును వంధ్యాస్త్రీ గర్భమును ధరించును వృద్ధుడుకూడపడుచువాడగును మనస్సంతోషము,శరీరపుష్టి, వీర్యవృద్ధి, వీటినిచేయును రసాయనము, ఈ మేహాంతకరసము పూర్వమందు బ్రహ్మచే చెప్పబడెను

తామ్రరసాయనం

శ్లో॥ తామ్రభస్మ త్వజాక్షీరే పాచ్యం తుల్యేఘృతేపచేత్ ।

తత్తామ్రం [illegible] చ గంధకం చ సమాంశకం [illegible] ద్రవైః త్రి
దినం [illegible] లమాహరేత్ । యా [illegible] వాలుకాయంత్రే పాచ
యోజ్యం ద్విగుం [illegible] । బీజపూరస [illegible] జల చానుపాయ
యేత్ । తామ్రరసాయనం నామ [illegible] అశ్మరీం [illegible]
ధాం [illegible] వ్యాధీన [illegible] అజీర్ణ [illegible] గుల్మరోగ [illegible] ।

వ్యా॥ తామ్ర [illegible] పాలు [illegible] , సమానమైన నేతియు
పచించబడిన తామ్ర [illegible] , శు రసము, శు గంధకము, [illegible] భాగములు, వాని [illegible]
ముచె ఏకరోజుమర్దించి [illegible] ఉండలు [illegible] వాలుకాయ [illegible]
డుగురిగింజల ప్రమాణము [illegible] , మాదీఫలపు [illegible] జలముతో [illegible]
తామ్ర రసాయనము, [illegible] , [illegible] , [illegible] , [illegible] , [illegible]
కఫవ్యాధులు, అజీర్ణము, [illegible] , గుల్మరోగము, [illegible]

త్రిపురభైరవ రసం

శ్లో॥ భా [illegible] రసస్యభాగశ్చ హేమ్నః [illegible] చ। [illegible]
భాగాని తామ్రపత్రాణి లేపయేత్ । ఊర్ధ్వాధః గంధకం దత్వా [illegible]
త్రింశమంతతః । [illegible] రస్యమృగశృంగస్య [illegible] యోజ్యం పమంతతః ।
సించేన్మత్స్యాక్షినీరేణ [illegible] చతుష్టయం । పచేద్వ్యాలహారః
సూతో భవేత్త్రిపురభైరవ, [illegible] సంయుక్తో [illegible]
స్యపరిణామజే । అన్యేష్వి [illegible] యుతో హితః ।

వ్యా॥ శు, రసము, 2 భా, [illegible] 1 [illegible] , 12 భా
తామ్రమును పలచటి [illegible] పూసి [illegible]
క్రిందను మీదను అంతటను ఏకపలము శు గంధకము [illegible] ఉంచి [illegible]
లేడికొమ్ము చూర్ణమును అంతటను చల్లి [illegible] రసమును చల్లికొని సంధి
బంధనము చేసి [illegible] నాలుగుఝాములు వండుపరచిన [illegible] భైరవరసమగును ఇది [illegible]
ప్రమాణము తేనె, నేతితో యిచ్చిన [illegible] పరిణామశూలలను వారించును. [illegible]
లైన గుల్మము, ఉదరము, మొదలగు వ్యాధులయందు [illegible] అనుపాన
ముతో కలిపి యివ్వవలయును

పాషాణవజ్రకరసం

శ్లో॥ శుద్ధసూతం త్రిధా గంధం ద్రవైః శ్వేతపునర్నవైః । మర్దయిత్వా దినం ఖల్వే రుద్ధ్వా భూధరే పచేత్ । పాషాణభేద చూర్ణంతు సమయుక్తం ద్విమాషకం భక్షయేదశ్మరీం హంతి రస పాషాణ వజ్రకః ॥

వ్యా॥ శు. రసము, 1 భా, శు. గంధకము 3 భా ఇవి తెల్లగలిజేరు రసముచే ఖల్వమందు ఒక రోజు మర్దించి మూసలో పెట్టి సంధిబంధనము చేసి భూధరయంత్రమందు పక్వముచేసి దానికి సమానము పాషాణభేది చూర్ణమును కలుపుకొని రెండుమాషముల పరిమాణము సేవించిన ఈ పాషాణవజ్రరసము అశ్మరిని హరించును.

మేహాంతకరసం

క॥ కాంతంబు నొక్కటి గగనభస్మము మూడు వంగభస్మము రెండుపాళ్ళు । శుద్ధిసల్పు శిలాజతు షడ్భాగములువేప చక్కనీటను నూరి । చెలువుగాంచు మేహాంతకము పాలమీగడచే గ్రోల వహ్ని రోగంబుల వడిహరించు । జీలకర్రరసమున నారగించిన మేహవాతముల్ పిత్తముల్ దగ్ధమౌను । ద్రాక్షాకషాయమున గొన దాహమడచు గస గసాలరసమున కాకలణచు । త్రిఫలకల్కముచే శుష్క తెవులడంచునవని మేహాంతకంబును నాఖ్యదనరి ॥

వ్యా॥ కాంతభస్మ 1 భా అభ్రకభస్మ, 4 భా, వంగభస్మ 2 భా, శిలాజతు 6 భా ఇవి వేపచక్క కషాయముచే నూరిన, మేహాంతకంబగు, ఇది పాలమీద మీగడతో పుచ్చుకొనిన, అగ్నిమాంద్యములను, జీలకర్రరసముతో పుచ్చుకొనిన, మేహవాతములు పైత్యవ్యాధులను, ద్రాక్షపండ్లరసముచే తాపములను, గసగసాలరసమున కాకలను, త్రిఫలకల్కముచే కృశించుటను, మేహాంతకంబని పేరున హరించును,

మేహాంతకరసం

వా॥ కాంతభస్మ 1 భా, వంగభస్మ 2 భా, లోహభస్మ